19-7Pg1exHMNWJQE.qxdo/p:19-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:51 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

19-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 168 పేజీలు: 16 వెల: 6.50




పృథ్వీ 2, అగ్ని-1 క్షిపణుల పరీక్ష విజయవంతం 2లో



శుక్రవారం కురిసిన భారీ వర్షానికి విజయవాడలోని పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

## రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

విశాఖ, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో మోస్తరు వానలు

లోతట్టు ప్రాంతాలు జలమయం

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

24దాకా అధిక వర్షపాతానికి అవకాశం

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్లు భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ ముందస్తు సూచనలకు తగినట్లు వర్షాలు కురుస్తున్నాయి.ఈ వర్షాలు ఖరీఫ్ పంటలకు అదునుగా ఉన్నాయని రైతులు అంటున్నా, ఆరంభంలోనే ఎడతెగని వర్షాల దెబ్బకు విత్తనాలు మొలక దశలోనే కుళ్ళుతున్నాయి.ఇక దాంతో మళ్ళలో వాన నీరు తీయడం వీలుగాని పరిస్థితి.ఆ తరువాత యూరియా వంటి ఎరువుల తప్పని సరిగ్గా వేయాల్సిన పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో మరో మూడురోజులు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ ఫోర్‌కాస్ట్ చేసింది. అందుకు తగినట్లుగానే అనేక ప్రాంతాల్లో వేకువ జాముల్లోను,సాయం సమయంలో ఒక రకంగా జోరు వర్షాలు కురుస్తున్నాయి.శుక్రవారం రోజున పలు జిల్లాలలో భారీ వర్షాలు >>2

## ఉప్పాడ తీరం కోతకు శాశ్వత పరిష్కారం



రూ.323 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు

ఎపి, కేంద్రం నుండి పూర్తి సహకారం: డి.సిఎం పవన్

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల >>2



శుక్రవారం గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఎపి

రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

పరిశోధనలు చేయండి, పెట్టుబడులు పెట్టండి

సదస్సులో సిఎం చంద్రబాబు

రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సిఎం సమక్షంలో రూ.51వేల కోట్ల ఒప్పందాలు

**మంగళగిరి, జులై 18, ప్రభాతవార్త :** గ్లోబల్ వార్మింగ్ కారణంగా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాముఖ్యత పెరిగిందనీ, విద్యుత్ తయారీ సంస్థలు హరిత ఇంధనం తయారీ, నిల్వలపై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. నీరుకొండలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్-2025 జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబునాయుడు సదస్సును ప్రారంభించి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేస్తోన్న నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. వాతావరణాన్ని కలుషితం చేస్తున్న శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయం గ్రీన్ హైడ్రోజన్ గా పేర్కొంటూ తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం తయారీ విరివిగా జరగాలని సూచించారు. ప్రధాన మంత్రి మోడీ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాజిల్ ఫ్యుయల్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలనీ, లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో విద్యుత్ తయారీ సంస్థలు, పరిశోధకులు, పెట్టుబడిదారులు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాల్సి ఉందన్నారు. సోలార్, విండ్ పవర్లను కూడా పెంచాలని సూచిస్తూ గ్రీన్ హైడ్రోజన్ సదస్సును ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ స్వాగతోపన్యాసం చేస్తూ గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలతో పాటు ఉత్పత్తికి ముందుకు వచ్చే పరిశ్రమలకు సాంకేతిక సహకారం అందించేందుకు ఎస్ఆర్ఎం వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నీతి ఆయోగ్ మెంబర్ డాక్టర్ వీకే సారస్వత్ మాట్లాడుతూ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కేంద్రం లక్ష్యాలను నిర్దేశించి నిధుల కేటాయింపు జరిపిందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ, నిల్వలకు దోహదపడే సంస్థలకు కేంద్రం వివిధ రూపాల్లో సహకారం అందిస్తుందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, హరిత ఇంధనం తయారీ విషయంలో మన దేశం అగ్రదేశాలతో పోటీపడాల్సి ఉందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలని కోరారు. ఎస్ఆర్ఎంయూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారం యూనివర్శిటీలో ఇన్నోవేషన్ సెంటర్ను ప్రారంభించనున్నామనీ, >>2



## టిడిపికి అశోక్ గజపతి రాజీనామా

ఎంతో బాధగా ఉందంటూ భావోద్వేగం

**విజయనగరం, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం సంస్థానాధీశుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రాథమిక, శాశ్వత సభ్యత్వానికి, పార్టీ పొలిట్‌బ్యూరో పదవికి ఆయన శుక్రవారం రాజీనామా చేశారు. సింహాచలం అప్పన్న సన్నిధిలో రాజీనామా పత్రంపై సంతకం చేసిన ఆయన దానిని టీడీపీజాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు >>2

## పి-4తో పేదల భవిష్యత్తు బంగారం



శుక్రవారం పి-4 మార్గదర్శకులతో విందులో పాల్గొన్న సిఎం చంద్రబాబు

ఉన్నత స్థానాల్లోని వారు సమాజానికి కొంత తిరిగివ్వాలి

పి-4 మార్గదర్శులకు విందులో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా జీరోపావర్టీ పీ4 కార్యక్రమం తన మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా పేదలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులకు శుక్రవారంరాత్రి తన క్యాంప్ కార్యాలయంలో సీఎం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో చంద్రబాబు మనసు విప్పి మాట్లాడారు. పీ4 కార్యక్రమంపై తన ఆలోచనలను.. తాను పెట్టుకున్న లక్ష్యాలను పంచుకున్నారు. పీ4పై మార్గదర్శుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సంపన్నులు చేస్తే.. పేదరికం తగ్గుతుంది.ఈఏడాది ఆగస్ట్ 15కల్లా 15 లక్షల మంది బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలనేది తన సంకల్పమని, ఇందుకు సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు,పారిశ్రా >>2



## హరిత రాజధానిగా అమరావతి

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో భాగంగా 'గ్రీన్ కేపిటల్' నిర్మాణం

**విజయవాడ,జులై 18,ప్రభాతవార్త :**'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాల సాధనలో భాగంగా, 2040 నాటికి గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను శూన్యం చేసే లక్ష్యాన్ని సాధించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా రాజధాని అమరావతిని హరిత రాజధానిగా నిర్మించేందుకు సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజిబిసి) సంయుక్త సౌజన్యంతో ఏపీ సిఆర్డిఏ ఆధ్వర్యంలో విజయవాడలోని ఫార్ట్యూన్ మురళి పార్కులో కెపాసిటీ బిల్డింగ్‌పై వర్క్‌షాప్ జరిగింది. వర్క్‌షాప్‌లో సిఆర్డిఏ ఇంజినీర్‌ఇన్‌చీఫ్, చీఫ్ ఇంజినీర్ (హౌసింగ్ బిల్డింగ్), డైరెక్టర్ (ప్లానింగ్), డైరెక్టర్ (పర్యావరణం) సహా 50 మందికి పైగా సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఐజిబిసి గ్రీన్ బిల్డింగ్ రేటింగ్ విధానాలపై ప్రామాణిక శిక్షణ అందించడంతో పాటు, భవిష్యత్ ప్రాజెక్టుల్లో పర్యావరణహిత అభివృద్ధి సిద్ధాంతాలను అనుసరించేలా అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. సిఆర్‌డిఏ కమిషనర్ కమిషనర్ కె.కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి >>2

## పేర్ని నానికి బెయిలు తిరస్కృతి

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని)కి ఒక కేసులో ముందస్తు బెయిల్ అంశంలో ఊరట లభించలేదు.పామర్రుపోలీసులు నమోదు చేసిన కేసులో నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 22కి వాయిదా వేసింది. వైసిపి కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలపట్ల వైసిపి నేత,మాజీమంత్రి పేర్ని నాని >>2

## సత్యదేవునికే శఠగోపం!

**కాకినాడ, జూలై 18 ప్రభాతవార్త:** అన్నవరం దేవస్థానం పాలన గాడి తప్పుతోంది. 'వడ్డించే వాడు మనవాడైయితే కడ బంతిలో కూర్చున్నా ఆహార పదార్థాలు వాటంతట అవే వస్తాయి' అన్నచందంగా ఉన్నతాధికారులు కాంట్రాక్టర్‌కు కొమ్ము కాయడంతో లక్షల్లో దోపిడీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ విషయాన్ని దేవస్థానం దృష్టికి తీసుకొచ్చిన కార్మికులు ఉన్నతాధికారి రోజుకో పుణ్యక్షేత్రంలో గడుపుచున్నారు. పాలన కంటే ప్రొటోకాల్ కే అధిక ప్రాదాన్యత ఇస్తున్నారు. ఇది ఆసరా చేసుకుని క్రింద స్థాయి ఉద్యోగులు రాజ్యమేలుచున్నారు. తప్పుడు బిల్లులతో కూడిన ఫైల్స్ పంపినా ఇట కళ్ళు మూసుకొని సంతకం పెట్టేస్తారులే అన్న ధీమా ఉద్యోగులది అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థానం ఉద్యోగులు తప్పుడు ఫైల్స్ పెట్టినప్పటికీ, పసిగట్టాల్సిన ఆడిట్ అధికారులు సైతం పట్టించుకోక పోవడం వెనుక మతలబులేమిటో అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అన్నవరం దేవస్థానం లో శానిటరీ కాంట్రాక్టర్ భాగోతం ప్రకంపనలు రేపుతోంది. 349 మంది పారిశుధ్య కార్మికుల ఈపిఎఫ్ కాంట్రాక్టర్ మింగేసాడు. ప్రతీ నెలా కార్మికులకు చెల్లిస్తున్నట్లు నకిలీ చలానాలు సృష్టించాడు.గుడ్డివాని ఎదుట దీపం పెట్టిన చందాన అధికారులు అవి అసలివా, నకిలీవా అని పరిశీలించకుండా కాంట్రాక్టర్‌కు పేమెంట్ మంజూరు చేసేసారు. కార్మికులు ఈ విషయం బయట పెట్టేవరకూ రాష్ట్రం లోనే పేరెన్నిక గన్న పెద్ద దేవస్థానం ఉన్నత అధికారులు గమనించక పోవడం శోచనీయం. అన్నవరం దేవస్థానంలో పారిశుధ్య నిర్వహణకు సంబందించి రెండు సంవత్సరాల క్రితం వరకూ హైదరాబాద్ కు చెందిన కెఎల్ టీఎస్ సంస్థ చూసేది. వాళ్ళ గడువు పూర్తయ్యాక, ఈ ఏడాది మార్చి 1 తేదీ నుండి గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్ వారికి నామినేటెడ్‌గా శానిటరీ నిర్వహణ బాద్యతలు అప్పగించారు.దేవస్థానంకు చెందిన అన్ని పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు నిర్వహణకుగాను >>2



దేవస్థానంలో కిలాడీలు

కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్న ఉద్యోగులు

నిద్రావస్థలో ఆడిట్

## ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంకేసులో (ఏ4) నిందితుడు, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్టు చేయకుండా ఛార్జిషీట్ ఎలా దాఖలుచేశారని జస్టిస్ మహాదేవన్, జస్టిస్ పార్థివాలాల ధర్మాసనం సిట్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. >>2

19-7pg2exHMNWJQE.qxd:19-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1






శుక్రవారం గ్రీన్‌హైడ్రోజన్ సదస్సులో నీతిఆయోగ్ సభ్యుడు సారస్వత్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఎపి

>> భవిష్యత్లో హైడ్రోజన్ పవర్ ట్రైన్, కార్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.అనంతరం ఎమ్ను, జేకే ఎస్‌హెచ్, హిమ్ను కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకున్న రెండు ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు, రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఎండీ కమలాకర్ బాబులు పత్రాలను అందుకోగా ఆయా కంపెనీల ప్రతినిధి గాల్ బాగిన్ ఎంవోయూ పత్రాలను స్వీకరించారు. మచిలీపట్నం కృష్ణపట్నంల మధ్య ఏర్పాటు చేయనున్న ఈ రెండు ప్రాజెక్టుల వల్ల 10 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. సదస్సుకు ఆరగంట ముందు సీఎం చంద్రబాబునాయుడు వివిధ పరిశ్రమల డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, అనుకూల పరిస్థితులు, అవసరమైన సహకారంపై చర్చించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. సీఎం చంద్ర బాబు నీతి అయోగ్ మెంబర్ డాక్టర్ సారస్వతు. కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసానీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, సినర్జన్ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రణవ్ తంతి, సీఎస్ ఐఆర్ డైరెక్టర్ ఆశిష్ లేలే, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి  ృ, జేసీ భార్గవ్ తేజ, సబ్ కలెక్టర్ సంజన పాల్గొన్నారు.

# ఉప్పాడ తీరం కోతకు శాశ్వత పరిష్కారం

>> మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్‌కల్యాణ్ తన ట్వీట్‌లో ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు.ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో ఈ గ్రామ ప్రజల ఇళ్లు సముద్రంలో కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్స్యకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజ్ఞప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిదుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనసేన పార్టీ తన ఖిఎక్స్ ఖి హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# పి-4తో పేదల భవిష్యత్తు బంగారం

>> మిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలి. అంబేద్కర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతోమందిని ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసేందుకు వారి జీవితంలో ఎవరో ఒకరు సాయం చేశారు. సమాజంలో విజయం సాధించిన అందరూ సామాజిక బాధ్యతగా సమాజం కోసం తిరిగి ఖర్చు పెట్టాలి. గేట్స్ ఫౌండేషన్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నాను. రాష్ట్రంలో ఇప్పటివరకు 5 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరికి సాయం చేసేందుకు 47 వేల మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారు, అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నాడు జన్మభూమి... నేడు పీ4:** 47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండో విడత సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఐటీకి పెద్దపీట వేశాను. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాను. ఇవన్నీ మంచి ఫలితాలను ఇచ్చాయి. తెలుగు ప్రజలు అన్నింటా అభివృద్ధి చెందారు. సంపద సృష్టించ గలిగాం. దీంతో సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగాం. అలాగే, జన్మభూమి వంటి కార్యక్రమం ద్వారా అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేశాం. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావాలన్నదే నా సంకల్పం. పేదల భవిష్యత్ బంగారుమయం చేసేందుకు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం, అని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు మార్గదర్శులు ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు.. ఆశయాలకు తాము అండగా ఉంటామని చెప్పారు. పేదల కోసం ఇంతగా ఆలోచన చేసిన నాయకుడ్ని గతంలో తామెప్పుడూ చూడలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్వర్ణాంధ్రపీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీని రాజు, రవి సన్నారెడ్డిశ్రీ సిటి, అనిల్ చలమలశెట్టిగ్రీన్కో, డాంగ్ లీకియా మోటార్స్, పీవీ కృష్ణారెడ్డిమెగా ఇంజనీరింగ్, ఏవీ రంగరాజుఎన్ సి సి, వీవీఎన్ రావుజీఎమ్మార్, సజ్జన్ కుమార్ గోయెంకా జయరాజ్ ఇస్పాత్ లిమిటెడ్, దొరైస్వామిబ్రాండిక్స్, సతీష్ రెడ్డిరెడ్డి ల్యాబ్స్, సుచిత్రా ఎల్లాభారత్ బయోటెక్, జయకృష్ణఅమర్ రాజా, శ్రీనివాసరావుబీఎస్సార్, పూజా యాదవ్‌హీరో మోటార్స్ కార్పొరేషన్, విక్రమ్ నారాయణరావు లాయడ్ హెల్త్ కేర్, ఇంద్రకుమార్అవంతి ఫీడ్స్, శివప్రసాద్ హెచ్సీఎల్, గురుసెల్ కాన్ మొబైల్స్, మాధవ్‌రిలయన్స్, పీవీ వెంకటరమణ రాజురామ్ కో, ఎం. శ్రీనివాసరావుజెమిని ఎడిబుల్స్ సంస్థల నుంచి విందు సమావేశానికి హాజరయ్యారు.

## వికసిత్ భారత్‌పైనే ఇపుడు ప్రపంచమంతా చర్చ: ప్రధాని మోడీ

**కోల్‌కత్తా,జూలై 18:** అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న భారత్ సంకల్పం గురించి ఇప్పుడు ప్రపంచమంతా చర్చ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. దేశంలో కనిపిస్తున్న మార్పులే అందుకు కారణమని, వాటిపైనే అభివృద్ధి చెందిన భారత్ అనే భవనం నిర్మితమవుతుందని చెప్పారు. బెంగాల్‌లో ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాలకు సంబంధించి ఐదువేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం దుర్గాపుర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోడీ, మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్జీ కార్ ఆస్పత్రిలో జరిగిన హత్యాచార ఘటనలో టీఎంసీ ప్రభుత్వం నిందితులను కాపాడే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలు గౌరవించబడుతున్నట్లు చెప్పారు. తమకు బెంగాల్ అస్థిత్వమే ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు. దుర్గాపుర్, రఘునాథ్‌పుర్‌లోని ఉక్కు, విద్యుత్ ప్లాంట్లలో కొత్త సాంకేతికత నెలకొల్పాం. అందుకోసం రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టాం. ఆ ఫ్యాక్టరీలు ప్రపంచంతో పోటీపడేలా మరింత సమర్థంగా మారాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయినందుకు బెంగాల్ ప్రజలను అభినందిస్తున్నాను. పరిశ్రమలు లేదా వ్యవసాయం సహా అన్ని రంగాలు 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే సంకల్పంతో పనిచేస్తున్నాయి. అభివృద్ధి నుంచి స్వావలంబన, ఉపాధి నుంచి ఆత్మనిర్భర్‌తా, సున్నితత్వం నుంచి సుపరిపాలన అనే విలువలతో ముందుకు సాగుతూ బంగాల్‌ను దేశాభివృద్ధి యాత్రలో గొప్ప చోదకశక్తిగా మార్చి తీరుతామని ప్రధానిమోడీ అన్నారు.

# పేర్ని నానికి బెయిలు తిరస్కృతి

>> అనుచిత వ్యాఖ్యలతో ప్రసంగించారంటూ మచిలీపట్నం టిడిపి పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి పామర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీనిపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోసం నాని హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో ఆయనకు హైకోర్టులో ప్రతికూలత ఎదురైంది. పోలీసులు అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలన్న ఆయన తరఫు న్యాయవాది అభ్యర్థనకు అనుగణంగా ఉత్తర్వుల జారీకి కోర్టు నిరాకరించింది. కేసు వివరాలు సమర్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్‌తోపాటు పోలీసులు కఠిన చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ పేర్ని నాని వేసిన తన పిటిషన్‌లో కోరారు.పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఆయన అభ్యర్దనను తిరస్కరించింది.

# హరిత రాజధానిగా అమరావతి

>> ఉందని, ప్రజారాజధాని అమరావతిని దేశంలోనే అత్యంత ఆదర్శమైన హరిత రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంతో సిఆర్‌డిఏ పని చేస్తోందన్నారు. రాజధానిలోని ప్రతి ప్రాజెక్టులోనూ సుస్థిరాభివృద్ధి పద్ధతులను అనుసరిస్తున్నామని, నెట్ జీరో విధానాలతో అమరావతిలో నిర్మించిన ఏపీ సిఆర్ డి ప్రాజెక్ట్ కార్యాలయం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. అమరావతి నిర్మాణంలో ఐ జి బి సి యొక్క భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌కు 2018లోనే ఐజిబిసి గ్రీన్ సిటీ ఖిప్లాటినం రేటింగ్ఖి లభించిందని, దేశంలోనే మొట్టమొదటిసారిగా డిజైన్ దశలోనే ఈ రేటింగ్ సాధించిన నగరంగా మన అమరావతి నిలిచిందని ఆయన గుర్తు చేశారు. అమరావతి చాప్టర్ ఛైర్మన్ మేకా విజయ్ సాయి మాట్లాడుతూ ఏపీ సిఆర్ డి నిర్మిస్తోన్న ప్రాజెక్టులలో ఐజిబిసి గ్రీన్ రేటింగ్‌ను అనుసరించడం ద్వారా రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ముందడుగు వేసిందన్నారు. ఈ భాగస్వామ్యం ప్రభుత్వ సంస్థలు, గ్రీన్ బిల్డింగ్ కౌన్సిళ్లు కలసి పని చేస్తే సాధ్యమయ్యే సానుకూల మార్పునకు ఉదాహరణ గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం ద్వారా అమరావతిని సుస్థిరమైన, పర్యావరణహితమైన, ప్రపంచస్థాయి హరిత రాజధానిగా అభివృద్ధి చేయాలన్న లక్ష్య సాధనలో ఏపీ సిఆర్ డి మరో ముందడుగు వేసింది.

# రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

>> కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.ఈ క్రమంలో వర్షాలు పడుతున్నాయి.. అలాగే కొన్ని చోట్ల మోస్తారు వర్షం కురుస్తుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు జూలై 24 వరకూ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉమ్మడి గోదావరి,కృష్ణా, ఉత్తరాంధ్ర,సీమలోని పలు జిల్లాలో వానలకు అస్సలే గతుకులుగా కీలక రహదారులు మరింతగా దెబ్బతింటున్నాయి.విజయవాడ,విశాఖ,కాకినాడ,విజయనగరం,గుంటూరు, ఏలూరు నగరాలపై రాత్రుళ్ళు వర్ష ప్రభావం తీవ్రంగానే ఉంటుంది.దీంతో చెట్లు,విద్యుత్తు స్థంభాలు ఒరగటం,తీగలు తెగిపడటంతో కరెంటు సరఫరా ఇబ్బంది కలుగుతుంది. పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ, ఉక్కపోతతో ఉన్నప్పటికీ.. సాయంత్రం ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. రహదారులపై వర్షం నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరికొన్ని చోట్ల బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి రాష్ట్రంలో మరో మూడు రోజులు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి.ఈ నెల 19నుంచి శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా, వైఎస్సార్ కడప జిల్లా, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జూలై 24 వరకు ఏపీలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. భారీ వర్షాల సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వీలైనంత మేరకు సురక్షిత ప్రదేశంలో ఉండాలని సూచిస్తున్నారు. భారీ వర్షం పడుతున్నప్పుడు వీలైతే ఇంట్లోనే ఉండాలని చెప్తున్నారు. లోతట్టు ప్రాంతాలు, నీటితో నిండే ప్రదేశాలకు దూరంగా ఉండాలంటున్నారు. మరో పక్క రాష్ట్రంలో గోదావరి,కృష్ణానదికి ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు చేరుతుంది.కొన్ని ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి.ఇక మరో పక్కరాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాకినాడ, తుని, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, బాపట్ల, గన్నవరం, జంగమేశ్వరపురం, ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 6డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు వాతావరణ శాఖ వివరించింది. అయితే సాయంత్రమయే సరికి ఒక్క చాలా ఆకాశంలో మొఘాలు కమ్ముకున్నాయి.చల్లటి గాలు వీచాయి. ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు, గుంటూరు, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాత్రి 8 గంటల వరకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లా ఉటుకూరులో 70.25 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.ఇదే సందర్భంలో దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు పలుచోట్ల చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్లకురిసే అవకాశమున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

>> ముందస్తుబెయిల్ పొందడానికి ఎలాంటి కారణాలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ధర్మాసనం అడిగింది. విచారణ అనంతరం ముందస్తు బెయిల్ కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. లొంగిపోవడానికి సమయమిచ్చేందుకు కూడా సుప్రీంకోర్టు విముఖత చూపింది. మద్యం కేసులో ముందస్తు బెయిలు కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డిపై సిట్ అధికారులు ఇప్పటికే లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో విదేశాలకు పారిపోకుండా అడ్డుకునేందుకు ఈ ఎల్వోసీ ఇచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసే అవకాశముందని ముందే గ్రహించిన మిథున్‌రెడ్డి అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయన ఎక్కడ దాక్కున్నారో తెలుసుకునేందుకు సిట్ బృందాలను ఏర్పాటు చేసింది. మద్యం కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత మిథున్‌రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోవటం ఇది రెండోసారి. ఈ కుంభకోణంలో తన ప్రమేయం సిట్ దర్యాప్తులో బయటపడిందని తెలియగానే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం మార్చిలో హైకోర్టుకు వెళ్లారు. అప్పటికి ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చేర్చకపోవడంతో కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. తనను అరెస్టు చేస్తారేమోననే భయంతో మిథున్‌రెడ్డి అప్పట్లో అజ్ఞాతంలో ఉంటూనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగినంత కాలం అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలివ్వటంతో బయటకొచ్చారు. ఇప్పుడు మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మిథున్‌రెడ్డి ఆచూకీ తెలిస్తే ఆయన్ను సిట్ అధికారులు వెంటనే అరెస్టు చేసే అవకాశముంది.

# బలహీన వర్గాలపేరిట ఆర్జేడి, కాంగ్రెస్ రాజకీయాలు!

## బీహార్ ఎన్నికల ప్రచారంలో మోడీ ఘాటు వ్యాఖ్యలు

**పాట్నా,జూలై 18:** ప్రధాని మోడీ మరోసారి కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు పేదలు, బలహీన వర్గాల పేరిట రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. పేదల నుంచి భూములు తీసుకున్నా ఇప్పటికీ వారికీ ఉద్యోగాలు ఇవ్వాలనే విషయాన్ని పట్టించుకోవట్లేదని ఆరోపించారు. త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో మోడీ ఎన్నికల ప్రచారాన్ని షురూచేసారు. యూపీఏ పాలనలో బీహార్‌పై ప్రతీకార రాజకీయాలు చేశారని విమర్శించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఆయన, మోతీహారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల నేపథ్యంలో బనాయేంగే నయా బీహార్, ఫిర్ ఏక్ బార్ ఎన్డీఏ సర్కార్ అనే కొత్త నినాదాన్ని ఇచ్చి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కేంద్రంలో కాంగ్రెస్, ఆర్‌జేడీతో కూడిన యూపీఏ ప్రభుత్వం ఉన్న 10ఏళ్ల కాలంలో బీహార్‌కు కేవలం రూ.2లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడి నీతీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకున్నారు. అదే 2014లో నాకు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు. కానీ నేను అధికారంలోకి వచ్చాకా ఈ ప్రతీకార రాజకీయాలకు ముగింపు పలికాను. గత 10ఏళ్ల ఎన్డీఏ పాలనలో బీహార్ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించాను. అంతకుముందు ఎన్నడూ లేని విధంగా బీహార్ అభివృద్ధి చెందింది. బీహార్ అభివృద్ధి చెందింతే దేశం కూడా ప్రగతి పథంలో నడుస్తుంది. అయితే, ఇక్కడి యువతకు ఉపాధి కల్పించినప్పుడే బీహార్ అభివృద్ధి చెందుతుందని ప్రధానిమోడీ అన్నారు. ఇప్పటి తరానికి రెండు దశాబ్దాల పాటు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో బీహార్ ఎంత వెనుకబడిందనే విషయాలు తెలియాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. పేదలకు సంబంధించిన ధనం వారికి చేరడం అసాధ్యంగా మారిందని గుర్తు చేశారు. ఆనాటి పాలనలో పేదల నుంచి నిధులను ఎలా దోచుకోవాలనే ఆలోచన ఉండేదని ఆరోపించారు. 21 శతాబ్దంలో ప్రపంచ వాయువేగంతో ముందుకు దూసుకెళ్తుంది. ఒకప్పుడు పశ్చిమ దేశాల చేతుల్లోనే అధికారం ఉండేది. కానీ ఇప్పుడు తూర్పు దేశాలు సైతం తమ బలాన్ని చూపిస్తున్నాయి. తూర్పున ఉన్న దేశాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయి. అలాగే మనం దేశంలో ఉన్న తూర్పు రాష్ట్రాలు కూడా ప్రగతి పథంలో నడవాలి. తూర్పు భారతం అభివృద్ధి చెందాలంటే తప్పకుండా బీహార్‌లో మార్పు రావాలి. అందుకు కావాల్సిన పనులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి ముమ్మరంగా చేస్తున్నాయని మోడీ అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు పేదలు, దళితులు, అణగారిన వర్గాలు, ఆదివాసీల పేరుతో రాజకీయాలు చేశాయి. సమాన అవకాశాలే కాకుండా తమ కుటుంబం తప్ప ఇతరులను గౌరవించలేదు. వారి అహంకారాన్ని మొత్తం బిహార్ చూస్తోంది. వారి నుంచి బీహార్‌ను కాపాడాల్సి ఉంది. నితీశ్ బృందం, బిజెపి బృందంసహా మొత్తంగా ఎన్డీయే ఎన్నోఏళ్లుగా శ్రమిస్తున్నాయి. చంద్రమోహన్ రాయ్ వంటి వారు మార్గదర్శనం చేశారు. మనమంతా కలిసి బిహార్ అభివృద్ధిని వేగవంతం చేయాలి. మనమంతా కలిసి బీహార్ బంగారు భవిత కోసం ముందుకు సాగాలి. నవ బీహార్ చేద్దాం మరోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని సంకల్పం తీసుకుందామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# టిడిపికి అశోక్ గజపతి రాజీనామా



>> పల్లా శ్రీనివాసరావుకి పంపించారు.

**అప్పన్నను దర్శించుకున్న అశోక్ గజపతి:** ముందుగా ఆయన తన సతీమణి సునీలా గజపతిరాజు,కుమార్తె, విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతి రాజుతో కలిసి సింహాచలం అప్పన్నను దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అశోక్ గజపతి కుటుంబానికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అప్పన్న దర్శనానంతరం ఆయన కుటుంబానికి వేద పండితులు మంగళ హారతులతో వేదాశ్వీరచనం చేశారు. అప్పన్న దర్శనం అనంతరం అశోక్ గజపతి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. టీడీపీకి రాజీనామా చేయడం బాధాకరంగా ఉందని ఆయన కన్నీటి పర్యంతమవుతూ చెప్పారు. ఏ పనైనా అప్పన్న దర్శనానంతరం చేయడం తనకు సెంటిమెంట్ అని ఆయన పేర్కొన్నారు. అదే క్రమంలో తాను టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికీ, పొలిట్‌బ్యూరో పదవికి అప్పన్న సన్నిధిలోనే రాజీనామా చేశానని ఆయనన్నారు. పార్టీకి రాజీనామా చేయడం బాధగా ఉన్నప్పటికీ అనివార్యమైన పరిస్థితుల నేపథ్యంలో తప్పలేదన్నారు. ఇకపై తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని చెబుతూ రాజ్యాంగబద్ధంగా చేపట్టబోయే గవర్నర్ పదవీ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయుడి వలనే తనకు గవర్నర్ పదవి వచ్చిందన్న ప్రగాఢ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం, ఉత్తరాంధ్రా ప్రాంతం, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా గవర్నర్ బాధ్యతలను నెరవేరుస్తానని ఆయన పేర్కొన్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మ కర్తగా తాను అవుతానని ఊహించలేదని, తన తండ్రి పీవీజీ రాజు, సోదరుడు ఆనంద గజపతి స్వర్గస్తు లైన నేపథ్యంలో ఆ బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చిందన్నారు. పూర్వ రాష్ట్రపతులు శంకర్ దయాళ్ శర్మ, జ్ఞానీ జైల్‌సింగ్ అప్పన్న దర్శనానికి వచ్చినప్పుడు వారికి ఎంతటి ఘన స్వాగతం లభించిందో ఇప్పుడు తనకు కూడా అదే తరహాలో అపూర్వ ఆదరణ లభించడం తనకెంతో ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు.

# సత్యదేవునికే శఠగోపం!

>> 349 మంది పారిశుధ్య సిబ్బంది తో పనులు చేయించుటకు గాను శానిటరీ సంస్థకు నెలకు 52 లక్షల రూపాయలు దేవస్థానం చెల్లించుటకు ఒప్పందం. అందులో కార్మిక చట్టం ప్రకారం గుత్తేదారు 16.25 శాతం ఈపిఎఫ్ గా సిబ్బంది పేరున జమ చేయాలి. ముందుగా ఈపిఎఫ్ కట్టాకే దేవస్థానం బిల్లు మంజూరు చెయ్యాలనేది నిబంధన. ఇక్కడే అసలు కిటుకు దాగిఉంది. మార్చి నుండి మే నెలవరకూ కార్మికులకు ఈపిఎఫ్ చెల్లించినట్లు నకిలీవి సృష్టించి,కాంటాక్టర్ దేవస్థానం నుండి కోటి 60 లక్షల రూపాయలు బిల్లును పొందాడు. ఈ విషయంపై కొందరు పారిశుధ్య కార్మికులు ఇఓ కు ఫిర్యాదు చేసారు. కాంటాక్టర్ సమర్పించిన ఈపిఎఫ్ చలానాలు పరిశీలించి అధికారులు విస్తు పోయారు అవి నకిలీవని తేలింది. కాంటాక్టర్ ను పిలిపించి, దేవస్థానం ఇఓ దీనిపై ప్రశ్నించగా, కాంటాక్టర్ తప్పు సరిదిద్దుకొనే ప్రయత్నంలో భాగంగా మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి ఈ నెల 9 వ తేదీన 10 లక్షల 9 వేలు, 14 వ తేదీన 9లక్షల 90 వేలు, 15 వ తేదీన 9లక్షల 75 వేల రూపాయలు పారిశుధ్య కార్మికులకు ఈపిఎఫ్ గా చెల్లించిన చలానాలు అందజేసి చేతులు దులుపుకున్నారు. అంతకు ముందు సమర్పించిన చలానాలు నకిలీవన్న విషయం కాంట్రాక్టర్ ఒప్పుకున్నట్లేనన్నది స్పష్టమైంది. ఇటువంటి మోసాలు పసిగట్టాల్సిన ఆడిట్ అధికారుల తీరు అనుమానస్పదమేనని విమర్శలు వస్తున్నాయి. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి శానిటరీ కాంట్రాక్టర్ పైన,అందుకు సహకరించిన ఉద్యోగులపైనా క్రమ శిక్షణా చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఏ ఉద్యోగి ఇటువంటి మోసపూ దోపిడీకి సహకరించకుండా ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని సత్యదేవుని భక్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.ఈ విషయమై దేవాదాయ శాఖ మంత్రి అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# జూరాలకు భారీ వరద

## 18గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి గత నాలుగు రోజులుగా వరద తగ్గడంతో జూరాల గేట్లు మూసివేశారు. అయితే శుక్రవారం జలాశయానికి 1,15,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.264 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 30,498 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 71,604 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,06,213 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## గడువుకు ముందే భారత్ అమ్ములపొదిలోకి కొత్త అస్సాల్ట్ రైఫిల్స్

**న్యూఢిల్లీ, జులై 18:** భారత సైన్యం అమ్ముల పొదిలోకి అత్యాధునిక ఏకే203 అస్సాల్ట్ రైఫిల్స్ వస్తున్నాయి. ఇవి సైనికుల పోరాట సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. భారత్, రష్యా సంయుక్తంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఇండో రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్ పీఎల్) కంపెనీలో ఈ రైఫిల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. భారతదేశం, రష్యా మధ్య సుమారు రూ.5,200 కోట్ల ఒప్పందంలో భాగంగా 6 లక్షలకు పైగా ఏకే203 రైఫిల్స్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1,18,000 రైఫిల్స్ భారత సైన్యానికి అందాయి. డిసెంబర్ 2025 నాటికి ఈ రైఫిల్స్ ఉత్పత్తిలో 100 శాతం స్వదేశీకరణ సాధించాలని భారత్ యోచిస్తోంది. వాస్తవానికి ఒప్పందం ప్రకారం 2032 నాటికి 6 లక్షల రైఫిళ్లను సైన్యానికి అందించాల్సి ఉంది. అయితే, అనుకున్న సమయానికి 22 నెలల ముందే రైఫిళ్లను సైన్యానికి అందించేందుకు ఐఆర్ఆర్ పీఎల్ కృషి చేస్తోంది. ఈ రైఫిల్స్ నిమిషానికి 700 రౌండ్ల వేగంతో కాల్పులు జరపగలవు. ఇవి 7.62, 39ఎంఎం క్యాలిబర్ కలిగి ఉంటాయి. వీటి బరువు కేవలం 3.8 కిలోగ్రాములు, ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఇన్సాస్ రైఫిల్స్ 4.15 కిలోగ్రాములు కంటే తేలికైనవి. ప్రభావవంతమైన ఫైరింగ్ రేంజ్ 800 మీటర్ల వరకు ఉంటుంది.

## పృథ్వీ2, అగ్ని-1 క్షిపణులు పరీక్ష విజయవంతం

**చాందిపూర్,జూలై 18:** పృథ్వీ 2, అగ్ని 1 బాలిస్టిక్ క్షిపణుల పరీక్ష విజయవంతం అయింది. గురువారం ఒడిశా, చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వీటిని పరీక్షించారు. ది స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో వీటి పరీక్ష జరిగింది. గురువారం ఒడిశా, చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వీటిని పరీక్షి ంచారు. ది స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో వీటి పరీక్ష జరిగింది. పృథ్వీ 2, అగ్ని 1లు ఆపరేషనల్, టెక్నికల్ పారామీటర్స్‌ను అందుకున్నాయి. దీంతో పరీక్ష విజయవంతం అయింది. పృథ్వీ 2 మిస్సైల్ స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. దీనిని భారతదేశ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డీఓ) అభివృద్ధి చేసింది. ఇది ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే క్షిపణి. ది స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ దీనిని వాడుతుంది.

## వారం - వర్జ్యం

19-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
నవమి మ.2.41
భరణి రా.12.36
వర్జ్యం : ఉ.11.44-1.13
దు.తె.5.45-7.25
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వాహణలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** చాకచక్యంగా పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**సింహం:** ముఖ్యవిషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి.

**కుంభం:** చర్చగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**మీనం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు: కె.విజయానంద్

**విజయవాడ,జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో.. పి4 పౌండేషన్, స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర, ఎంఎస్ఎంఇ పార్కులు, ర్యాంప్, పిఎం ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు దశల వారీగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే అక్టోబరు నాటికి 17 మున్సిపల్ కార్పొరేషన్లను ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్లుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక సారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల, వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్న హానిని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో పేదరిక నిర్మూలనకు, ఆర్థిక అసమానతలను తొలగించాలనే పవిత్ర లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర పి4 పౌండేషన్‌ను ప్రారంభించిందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ఇప్పటికే 19.17 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించగా, 5.20 లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. పిఎం ఆదర్శ గ్రామ యోజన పథకం కింద 1,027 గ్రామాలను ఎంపిక చేయగా ఇప్పటికే 765 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించామన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని

# రెవెన్యూ రాబడి పెరిగేలా చర్యలు

### - మంత్రి పయ్యావుల కేశవ్




వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌ల వర్క్‌షాపుల్లో ప్రసంగిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖఅధికారుల పనితీరు దేశానికే ఆదర్శమని వారు పనితీరులో ఎవ్వరికీ తీసిపోరని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర వాణిజ్య పన్నుల సంస్థ కార్యాలయంలో జేసీ, డీసీ (జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు) లతో ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్క్ షాపు కార్యక్రమానికి ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ అనుభవాన్ని ఉపయోగించి సంస్థ మరింత పురోభివృద్ధి చెంది ఆదాయాన్ని ఆర్జించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత మనందరి పై ఉందని మంత్రి అన్నారు. అధికారులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వ్యాపారాలు చేసుకొనే ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా జీఎస్టీ పన్నుల రెవెన్యూను పెంచాలన్నారు. ఇందులో ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ పరంగా అధికారులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వానికి రాష్ట్రంలో పెట్టుబడులు ఎంతముఖ్యమో అదే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కూడా అంతే ముఖ్యమన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈఏడాది పన్నుల వసూళ్లలో వృద్ధి సాధించామని ఇందుకు టీమ్ గా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయ్యిందని ఇంకా మరింత బాధ్యతాయుతంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నెలలోపు శాఖ ప్రగతిలో మార్పులు తప్పనిసరిగా కనిపించాలన్నారు. మన డాటాని ఆధారం చేసుకుని వ్యవస్థలో లోపాలతో పన్నులను ఎగ్గొట్టేవారికి మనం అంటే చూపించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తీసుకుని నేను కూడా ఎంతో ఇష్టంగా పనిచేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు కూడా సమర్థవంతంగా తమ సేవలను రాష్ట్రాభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్లుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా వచ్చే ఆయిల్ తదితర దిగుమతులు చేసుకునే వాళ్ల పన్ను వసూళ్ల నుంచి తప్పించుకోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వాటిని సమర్థవంతంగా అరికట్టాలన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్స్ ను సమర్థవంతంగా అరికట్టే విధంగా ఇతర శాఖలతో కలసి జాయింట్ కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసుకుని సంయుక్తంగా తనిఖీలతో వాటిని సరిచేయాలన్నారు. ఫీల్డ్ లో సమర్థవంతంగా పనిచేసినప్పుడే మనం ఆశించిన రిజల్ట్స్ వస్తాయన్నారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ఆర్థిక ఇబ్బందులు మన ప్రభుత్వానికి అందించిందని, వాటిని సరిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వ్యాట్ పన్నులు పెంచేందుకు పనిచేసిన వారికి అవార్డులు అందిస్తామని మంత్రి తెలిపారు. యానాం నుంచి మన రాష్ట్రానికి డీజిల్ దిగుమతి అవుతుందనే సమాచారం ఉందని అలాంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

## పోలవరం ఎత్తు కుదింపు పాపం జగన్‌దే

### - ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికీ మాజీ సిఎం జగన్‌దేనని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. భారతీయ జనతాపార్టీకి అమ్ముడుపోయి మోడీ కోసం పోలవరం ప్రయోజనాలు తాకట్టు పెట్టి...ఇప్పుడు ప్రాజెక్ట్ ఎత్తు పెంచాలని జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని" ఎక్స్ " వేదికగా ఆమె విమర్శించారు. వైఎస్సార్ కుమారుడై ఉండి ఐదేళ్ళ వైకాపా పాలనలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? వైఎస్ ఆశయ సాధకుడివైతే పోలవరం ప్రాజెక్టను ఎందుకు నిర్లక్ష్యం చేశారు?2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్లకు కుదించిన పాపం మీ ప్రభుత్వానిది కాదా?అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా?' అని షర్మిల ప్రశ్నించారు. 'కూటమి ప్రభుత్వం బనకచర్ల ప్రయత్నాలు ఆపి...ముందు పోలవరం ప్రాజెక్టు సంగతి తేల్చాలి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్వహించాలి'అని షర్మిల డిమాండ్ చేశారు.

## తెలుగు భాషా విధానంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు

### - ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్



**విజయవాడ,జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు-2026 సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్వర్యంలో తెలుగు భాషా వికాసంపై 'అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు నిర్వహించనున్నట్లు ఆ పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష చారిత్రక వైభవం, ఆంధ్ర సారస్వత దీప్తి, తెలుగు భాషా వికాసం, తెలుగు వెలుగులు, తెలుగు భాషా రక్షణ ప్రాచుర్యం అంశాలుగా పోటీలు ఉంటాయని, చిత్ర ప్రదర్శన వేడుకకు భారతీయ విద్యా భవన్ ప్రాంగణం, గుంటూరు, అమరావతి వేదికగా 14 సెప్టెంబు 202=5 వరకు నిర్వహిస్తామన్నారు. లఘు చలనచిత్ర పోటీలలో పంపే ఎంట్రీలు నిడివి-5 నిముషాలు మాత్రమే ఉండాలని, 4 నిముషాలకు తక్కువగా ఉండరాదన్నారు. ఏ వయసు వారైనా పాల్గొనవచ్చని, రాజకీయ పార్టీల అంశాలు, విద్వేషాలు కల్గించే అంశాలు ఉండరాదని, జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లే అంశాలు ఉండరాదని తెలిపారు. ఒకసారి పంపిన ఎంట్రీ వెనక్కు తీసుకోవడానికి వీలు కాదని లఘు చిత్రం యొక్క క్వాలిటీ 720/1040 మెగా ఫిక్సెల్ ఉండాలని, ఎంట్రీలు ఆగస్టు 14వ తారీఖుకు రావాలని తెలిపారు. ఎంట్రీలు ఎఎస్‌పిషార్ట్‌ఫిల్మ్‌కాంటెస్ట్ అట్ ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాంకు వుయి ట్రాన్స్ ఫర్ ద్వారా పంపవల్సి ఉంటుంది. ఈ పోటీలకు ముఖ్య సమన్వయ కర్తగా ప్రముఖ నటుడు, నిర్మాత లోహిత్‌కుమార్, సాకేత్ ఉదయగిరి, 9182612419 సహ సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్‌ఓసి తప్పక ముఖ్య సాంకేతిక సభ్యుల నుండి ఇవ్వాలని, ఒక సంస్థ రెండు ఎంట్రీలు వరకు ఇవ్వవచ్చని తెలిపారు. డాక్యుమెంటరీ, కథాపరమైన చిత్రాలు ఇందులో అనుమతించబడతాయని, చిత్రాలు రాబోయే తరాల వారికి, తెలుగు జాతికి స్ఫూర్తి కల్గించే విధంగా ఉండాలి. తెలుగు భాష రక్షణకు స్ఫూర్తి కల్గించాలని కోరారు. మొదటి బహుమతి - లక్ష రూపాయలు, రెండవ బహుమతి -75వేల రూపాయలు, మూడవ బహుమతి-50వేల రూపాయలు, మూడు ప్రశంసా బహుమతులు, ఒక్కొక్కరికి 10.116బహుతులు, ఉత్తమ నటుడు, నటి, ఉత్తమ రచన, ఉత్తమ ఛాయాగ్రాహకులకు వ్యక్తిగత బహుమతులుంటాయని తెలిపారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందచేయబడతాయని తెలిపారు. బహుమతి ప్రదానం 3వ ప్రపంచ మహాసభలు, గుంటూరు వేదికపైన 2026 జనవరి 3వ తారీఖున జరుగుతుందని విజేతలయిన చిత్రాలు, ప్రదర్శనలకు అర్హమైన చిత్రాలను ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రదర్శిస్తామని రెడ్డప్ప దవేజి, పి.రామచంద్రరావు తెలిపారు. ఫేస్‌బుక్, యూ ట్యూబ్‌లలో ఇతర సామాజిక మాధ్యమాలలో అప్‌లోడ్ చేసుకోవాలని ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సర్వ హక్కులు ఉంటాయని, పోటీలో పాల్గొనే వారు నిర్వాహకులు ఇచ్చిన ఆన్‌లైన్ లింక్‌లో చిత్రాలను అప్‌లోడ్ చేయాలని, ఈ పోటీల కోసమే లఘు చలనచిత్రాలు నిర్మించబడి ఉండాలని కోరారు.

### స్వచ్ఛాంధ్రకార్యక్రమంకోసం

## నేడు తిరుపతికి సిఎం చంద్రబాబు

### - పర్యటనలో కంచికామకోటి మహామండపం సందర్శన

**తిరుపతి,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లా తిరుపతిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంతో బాటు పలు ముందుగా నిర్ణయించిన ప్రాంతాల్లో అభి వృద్ధి పనులను పరిశీలించనున్నారు. స్వచ్ఛాం ధ్రలో పాల్గొనేందుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంటున్న సిఎం రేణిగుంట తూకివాకం వద్ద నగరపాలకసంస్థ నిర్వహిస్తున్న ఘనవ్యర్థపదార్థాల కేంద్రం, తిరుపతి కపిలతీర్థంలో కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ఇక్కడే స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో సమావేశ మవుతారు. మధ్యాహ్నం అక్కడ నుండి ఎంఆర్‌పల్లిలోని ఏఆర్ పోలీసు మైదానంకు చేరుకుని ప్రజావేదిక నిర్వహిస్తారు. అనంతరం అలిపిరిలోని కంచికామకోటి పీఠం నిర్వహిస్తున్న మహామండపాన్ని సందర్శిస్తారు. ఇక్కడ మఠం వేదపండితుల నుండి ఆశీర్వచనం అందుకుంటారు. ఈ కార్యక్రమాలు అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని సాయ ంత్రం అమరావతికి తిరుగుప్రయాణ మవుతారు. ఇప్పటికే సిఎం కార్యక్రమాల కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్ తిరుపతిలో ముఖ్యమంత్రి పర్యటనతో జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్ష వర్దన్‌రాజు, నగరపాలక కమిషనర్ మౌర్య, టిటిడి జెఇఒ వీరబ్రహ్మంతో కలసి రెవెన్యూ, పోలీసు అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరుకానున్నారు. కాగా నగరంలో డ్రైనేజీవ్యవస్థపై, రోడ్లనిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## కపిలతీర్థం ఆలయం వద్ద హై సెక్యూరిటీ

### - సిఎం రాకతో టిటిడి పటిష్ట భద్రత



**తిరుమల,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం ఉదయం తిరుపతికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వరుని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా కపిల తీర్థం పుష్కరిణి, జలపాతం, ఆక్కడ భక్తుల లగేజీలను భద్రపరిచే కౌంటర్లు, పరిసరాలు, పార్కింగ్ విషయాలపై శుక్రవారం సాయంత్రం టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీంబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎస్ఇలు మనోహర్, వెంకటేశ్వర్లు, విఎస్ఒ సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆరోగ్యశాఖ డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణతో కలసి తనిఖీ చేశారు. సిఎం పర్యటన వేళ భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, భక్తుల నియంత్రణ, స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటీ కానుండటంతో పూర్తిగా సిఎం పర్యటన విజయవంతంచేయాలని ఇఒ కోరారు.

## అలిపిరి సమీపంలో జింకను చంపిన చిరుత

### - భయంతో వణుకుతున్న భద్రతా సిబ్బంది, భక్తులు

**తిరుమల,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం యాత్రికుల వాహనాల రాకపోకలతో, భక్తులతో సందడిసందడిగా ఉండే తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రానికి సమీపంలో చిరుతపులి జింకను చంపి తిన్న ఘటన శుక్రవారం ఉదయం వెలుగుచూసింది. తనిఖీ కేంద్రం సిబ్బంది అటుగా అటవీప్రాంతంమార్గంలో వెళ్ళడంతో దీన్ని గమనించి భయంతో పరుగులుతీశారు. మొన్నటివరకు తిరుమలలో ,కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్డులో సంచరించిన చిరుతపులి ఏకంగా తనిఖీ కేంద్రానికి పక్కనే జింకను చంపితిన్నట్లు కళేబరం గుర్తించడం భయం గొల్పుతోంది. తనిఖీ కేంద్రం వద్ద అన్ని వాహనాలు ఆపి తనిఖీ చేస్తారు. భక్తులు కూడా తనిఖీలు చేసుకొంటారు. అలిపిరి తనిఖీ కేంద్రం సమీపంలోనే చిరుతపులి జింకను చంపి తిని ఆ తరువాత పొట్టభాగం తినేసింది. భద్రత సిబ్బంది గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన అటవీశాఖ సిబ్బంది ఘటనాస్థలిని పరిశీలించారు. వెటర్నరీ కళాశాల ఆస్పత్రికి తరలించారు. జింకకు పోస్టుమార్టమ్ నిర్వహించినవైద్యులు చిరుతపులి, రేసు కుక్క దాడిచేసిందా అనేది తెలియాల్సి ఉంది. జింకపైదాడిచేసి చిరుతపులి చంపి తినేసిన ఘటన మాత్రం అందరినీ తిరుపతివాసులను భయపెడుతోంది.

## అందరికీ శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,జూలై 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, దేవుని దర్శనంతో ఆనందం కలిగిందని పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం సెపథ్వా వాసన్ గ్రూప్ భెర్వాద్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ మహాకింగ్‌థియాన్, జాతీయ బిసి కమిషన్ ఛైర్‌పర్సన్ హన్సరాజ్ గంగారాం, నటి ప్రజ్ఞానయన్ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని వీరంతా విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఇఒ పేరుతో నకిలీ అకౌంట్

### భక్తులు స్పందించరాదని టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల ముసుగులో సైబర్ నేరస్థులు రోజురోజుకూ మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా టిటిడి కార్యనిర్వహణాధికారి(ఇఒ)పేరుతో ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించారు. భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టిటిడి దృష్టికి శుక్రవారం రావడంతో ఇది పూర్తిగా మోసగాళ్ళపనిగా నకిలీ చర్యగా గుర్తించారు. దేశ, విదేశాల్లో ఉన్న భక్తులు ఇటువంటి నకిలీ ఖాతాలకు దూరంగా ఉండాలని, ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టిటిడి విజిలెన్స్ విభాగానికి సంబంధించిన సెల్‌ఫోన్‌నంబర్ 9866898630, టిటిడి టోల్‌ఫ్రీనంబర్ 18004254141కు ఫోన్‌చేసి సమాచారం తెలియజేయాలని టిటిడి కోరింది. భక్తులు టిటిడి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు, తిరుమల.ఒఆర్‌జి లేదా సోషల్‌మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేసింది.

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక వసతుల కల్పన : హోంమంత్రి అనిత



పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి వంగలపూడి అనిత,మంత్రి రవీంద్ర

**విజయవాడ,జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర హోం మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఇతర ప్రజా ప్రతినిధులు, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తదితరులతో కలిసి మచిలీపట్నం మండలం, కరగ్రహారం గ్రా మంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శంకు స్థాపన శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు, కళా సంస్కృతులకు నిలయమైన కృష్ణా జిల్లాలో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతంలో ఉన్న పూర్వ శిక్షణ కేంద్రం స్థలాన్ని మారిటైం బోర్డు తీసుకోవడం, దానికి ప్రతిఫలంగా వారు కరగ్రహారంలో కేటాయించిన 30 ఎకరాలకు ప్రభుత్వ సహకారంతో మిగిలిన భూమిని సేకరించి దాదాపు 46 ఎకరాలలో ఏర్పాటవుతున్న ఈ విధమైన పోలీస్ శిక్షణా కేంద్రం రాష్ట్రంలో ఎక్కడా లేదని పేర్కొంటూ ఈ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇప్పటివరకు రాష్ట్రంలో సరియైన పోలీసు శిక్షణ కేంద్రాలు లేవని, అందుకు 2014-19 టిడిపి ప్రభుత్వ హయంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అయితే తర్వాతి ప్రభుత్వ నిర్లక్ష్యంతో అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు, నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి చర్యలతో నేరాలు ఘోరాలు జరగకుండా నిరంతర చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు అధికమైపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు ఈ కేంద్రంలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అదేవిధంగా మంత్రి కొల్లు రవీంద్ర అభ్యర్థన మేరకు ఈ ప్రాంతంలోని మెరైన్ పోలీసు స్టేషన్ను పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.32 కోట్ల వ్యయంతో 46 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మచిలీపట్నం నగరానికి మణిహారమని పేర్కొన్నారు. శిక్షణ పొందేందుకు పురుషులు, మహిళలకు వేరువేరుగా ప్రత్యేక వసతులతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంటుందన్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతంలో ఎక్సైజ్ శాఖకు కూడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## వెనుకబడిన తరగతుల అభ్యున్నతే లక్ష్యంగా అధికారులు పని చేయాలి

### కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్

**విజయవాడ, జూలై 18,ప్రభాత వార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతుల అభ్యున్నతే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జాతీయ వెనుబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ అన్నారు. ఒబిసి రిజర్వేషన్లు, రోస్టర్, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ వంటి అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలకు చట్ట ప్రకారం కల్పించిన రిజర్వేషన్లను అమలు అలసత్వం తగదన్నారు. సీపెట్ సంస్థ కార్యకలాపాలు, ప్లాస్టిక్ కోర్సుల్లో ఇస్తున్న శిక్షణ, తదితర అంశాలను సీపెట్ డైరెక్టర్ శేఖర్ కమిషన్ చైర్మన్‌కు వివరించారు. యూనియన్ బ్యాంక్‌లో అమలవుతున్న ఒబిసి రిజర్వేషన్లు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ తదితర విషయాలను బ్యాంక్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. మంగళగిరిలోని ఎయిమ్స్ అందిస్తున్న సేవలు, పోస్టుల భర్తీ, అమలు చేస్తున్న రోస్టర్ విధానం తదితర వివరాలను సిఇఒ శాంతా సింగ్ చైర్మన్‌కు తెలియజేశారు. రాష్ట్రంలో 18 వైద్య కళాశాలలు ఉన్నాయని, వైద్య విద్యా సీట్ల కేటాయింపులో ఒబిసి రిజర్వేషన్ల వివరాలను, రోస్టర్ విధానం తదితర అంశాలను చైర్మన్‌కు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అంతకు ముందు చైర్మన్‌కు స్వాగతం పలికారు. అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో వెనుకబడిన తరగతుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేయాల్సి ఉంది.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: శ్రీ కిషోర్ కాగిత-9966111777

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ credauction.com యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నదీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNVIZ0HL-06230032842 బ్రాంచి : వైజాగ్ రుణగ్రహీత: సిరిపూరు లావణ్య, సహ-రుణగ్రహీత(లు): సిరిపూరు శ్రీధర్ కుమార్ | 16/01/2025 రూ.17,62,320/- (రూపాయలు పదిహేడు లక్షల అరవై రెండు వేల మూడు వందల ఇరవై మాత్రమే) 10-జనవరి-2025 నాటికి తిరిగి చెల్లింపు వరకు అపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.14,70,000/- రూ.1,47,000/- రూ.10,000/- | 22/08/2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

**ఆస్తి కలిగి ఉన్నది:** గోపాలపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం విస్తీర్ణం 420 చ.గ.లలో అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా అయిన 28 చ.గ. లేదా 23.411 చ.మీ.ల విస్తీర్ణం వేపగుంట గ్రామం యొక్క సర్వే నం.194చే కవర్, పట్టా నం.32లో ప్లాట్ నం.13 కలిగి ప్రహ్లాదపురం ఏరియాలో ఉన్న అనంతలక్ష్మీ రెసిడెన్సీ యొక్క విద్యుత్ సర్వీస్ నెం.1163272153002496, అసెస్‌మెంట్ నం.1086414662, ఇ.నం.16-105 కలిగిన (కామన్ ఏరియాలు & బాల్కనీలు కలిపి) ప్లింత్ ఏరియా 850 చ.అ.తో గ్రౌండ్ ఫ్లోర్‌లో యూనిట్ ఫ్లాట్ నం.డి కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. మరియు మొత్తం ఆస్తి సరిహద్దులచే: తూర్పు: ఫ్లాట్ నం.14, కెవిఎస్ఆర్ ఆచార్యులు ఇల్లు, పడమర: ఫ్లాట్ నం.12, సీతారాం నివాస్ అపార్ట్‌మెంట్, ఉత్తరం: శర్మ, శివాజీ మరియు ఇతరుల స్థలం, అరుణాచల రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, దక్షిణం: 25 అ. వెడల్పు రోడ్, కొలతలు: తూర్పువింగ్: 85 అ. లేదా 25.90 మీ. దక్షిణంవింగ్: 45 అ.లేదా 13.71 మీ. పడమరవింగ్: 83 అ. లేదా 25.29 మీ. దక్షిణంవింగ్: 45 అ. లేదా 13.71 మీ. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.డి కలిగిన నివాసిత యూనిట్ సరిహద్దులు: తూర్పు: శ్రీ తోట పరమేశ్వర సూర్యచంద్రరావు శ్రీమతి తోట లీలావతి యొక్క మిగిలిన పోర్షన్ (ఒక గది మరియు వంట ఇల్లు).

**ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :**
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాబోయే బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
**Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెలి. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కిషోర్ కాగిత- 9966111777 ద్వారా.**
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ సం/ అధీకృత అధికారి
తేదీ : 19.07.2025 నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

19-7Pg6exHMNWJQE.qxd:19-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1



# కేంద్ర ప్రభుత్వ సారధ్యంతో తెలుగు రాష్ట్రాల జలవివాదాలు జటిలమయ్యే అవకాశం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,.జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం -బనకచర్లపై ప్రాజెక్ట్‌పై ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వ శల్యసారధ్యంతో జలవివాదాలను మరింత జటిలం చేసే విధంగా వుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ కేంద్ర జలవనరులశాఖ మంత్రి సిఆర్ పాటిల్ సమక్షంలో జరిగిన సమావేశం బనకచర్ల ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించకపోగా, గోదావరి, కృష్ణా నదీ జలాల వివాదాల తేనెతుట్టేను కదల్చే విధంగా వుందని రాష్ట్ర కమిటీ అభిప్రాయపడిందని ఆయన తెలిపారు. "రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నదానికి భిన్నంగా ఏమి జరిగినా అది రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం చేస్తుంది. ఈ కమిటీ ఆ నిర్ణయానికి లోబడి వ్యవహరించాల్ని అని ఆయన కోరారు. తక్షణం అ ఖిలపక్ష సమావేశం వేసి ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ వివరాలను, నిపుణుల కమిటీ విధివిధానాలను ప్రజలకు స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.82 వేల కోట్ల ప్రతిపాదనలతో బనకచర్ల ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం గత కొన్ని నెలలుగా పెద్దఎత్తున హడావుడి చేస్తున్న అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వ జోక్యం ద్వారా పరిష్కరించుకోనున్నట్లు మీడియాలోనూ వార్తలు వచ్చాయని, ఈ సమావేశంలో అదికూడా చర్చకు రాలేదని తెలిపారు. కృష్ణా జలాల విషయంపై తెలంగాణ ప్రభుత్వం చాలా కాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, ఈ నీటిలో తనకు సగభాగం కావాలని డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి పేరుతో కనిష్ట నీటిమట్టానికంటే దిగువనున్న నీటిని కూడా తెలంగాణ ప్రభుత్వం తోడేస్తుందని మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కూడా విమర్శించిందని తెలిపారు. గోదావరి వరద జలాలను మళ్లించి రాయలసీమలో సాగునీటి వనరులను పెంచడంతో పాటు,

కృష్ణా ఆయకట్టు స్థిరీకరణకు పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వచ్చిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

బనకచర్ల భారమని దానికంటే ముందు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా బనకచర్ల ప్రాజెక్టు అసాధ్యమని తేల్చిందని వివరించారు.



# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయండి

## - రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపండి

## - టిడిపి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీలకు సూచించారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేష్, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సి అని సీఎం చంద్రబాబు అన్నారు. మన ఎంపీల పనితీరు బాగుంది..పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాల్సి అని సీఎం సూచించారు. ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి, రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను. రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు, పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు.

# యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి నారాయణ

**విజయవాడ,జులై 18,ప్రభాతవార్త ప్రతినిధి:ఢిల్లీ** పర్యటనలో ఉన్న ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించారు. ద్వారకా సెక్టార్ 25లో ఉన్న ఆసియాలోనే అతి పెద్ద కన్వెన్షన్‌ను మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్‌తో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. భారీ మీటింగ్ హాల్స్‌తో కూడిన కన్వెన్షన్ సెంటర్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. అత్యాధునిక టెక్నాలజీ,సీటింగ్,అబ్బురపర్చే డిజైన్‌ల గురించి మంత్రికి కన్వెన్షన్ సెంటర్ ప్రతినిధులు వివరించారు. అమరావతిలో నాలుగు చోట్ట కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది.యశోభూమి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణాన్ని అనుసరించి అమరావతిలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్లలో ఉపయోగించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

# మోసపూరిత 'కూటమి' తీరును ఎండగడదాం

## వైఎస్సార్‌సిపి విస్తృతస్థాయి సమావేశంలో వక్తల విమర్శలు

**తాడిపత్రి, జులై 18, ప్రభాతవార్త:** మోసపూరిత హామీలతో అధికారాన్ని చేజిక్కించుకొని ప్రజలకు మొండిచేయి చూపుతున్న మోసపూరిత కూటమి ప్రభుత్వ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడదామని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు ఆ పార్టీ కార్యకర్తలకు, గ్రామస్థాయి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు పిలుపు నిచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం తాడిపత్రిలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు అగ్ర నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఆ పార్టీ అనంతపురం పార్లమెంటరీ పరిశీలకులు మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త శైలజానాథ్, వైస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సమావేశానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారని కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు. అయితే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తిమ్మంపల్లిలోని ఆయన స్వగృహంలోనే పోలీసులు నిర్బంధించడంతో ఆయన స్థానంలో ఆయన పెద్దకోడలు అర్చితారెడ్డి హాజరై కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పోస్టర్లను, క్యూఆర్ కోడ్‌ను నాయకులు ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ 'సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేసేశామని, వీటి గురించి ఎవరైనా ప్రశ్నిస్తే వారి నాలుక మందమేనని అనుకోవాలని చంద్రబాబు నాయుడు చెప్పడం చూస్తే వారి చర్మమే మందమని జనం అనుకుంటున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన కోసం, మన పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం ఆలోచించి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. మనసా,వాచా,కర్మణ మేము మేనిఫెస్టోలో చెప్పిన పథకాలన్నీ అమలు చేస్తామని, దీనికి మేమే భరోసా అని చెప్పి సంతకాలు చేసిన కూటమి నాయకులు ఇప్పుడు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మాట మారుస్తూ..వాటినే త్రికరణ శుద్ధి అనుకోమని ప్రజలను మోసం చేస్తున్నారని శైలజానాథ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి 13 నెలలు పూర్తయినా విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా అమ్మఒడి అనే పలుకుతున్నారంటే ఆ పథకం ఎవరు

ప్రవేశపెట్టారో ప్రజలందరి మనసులోకి చొచ్చుకొని పోయినట్లే కదా అని, అలాంటి పేరు మార్చిన తల్లికి వందనం పథకం తన కొడుకు లోకేష్ ఆలోచనల నుంచి పుట్టిందని చంద్రబాబుచెబుతున్నాడంటే అంతకంటే మోసం ఇంకొకటి ఉంటుందా అని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మనం ఓడిపోయినా 40 శాతం మంది ప్రజలు మన వెనుక ఉన్నారని, వారి కోసమైనా పోరాడాలన్నారు.

# భాగ్యనగర్ అమ్మవార్లకు బెజవాడ దుర్గమ్మవారి ఆషాఢం సారె



కింజరపు రామ్మోహన్ నాయుడు, కేశినేని చిన్ని లకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 18, ప్రభాతవార్త** తెలంగాణలో జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా శ్రీ భాగ్యనగర్ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల్లో కొలువైన అమ్మవార్లకు బెజవాడ దుర్గమ్మవారి ఆషాడం సారెను శుక్రవాం అందించారు. ఉప్పుగూడలోని శ్రీ మహంకాళీ దేవాలయం, లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళీ దేవాలయం, గౌలిపురాలోని శ్రీ మహంకాళీ దేవాలయం, సుల్తాన్ షాహీలోని శ్రీ జగదాంబ దేవాలయం, హరిబౌలి లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం, మీర్‌ఆల్‌మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయం అమ్మవార్లకు బెజవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ ఆధ్వర్యంలో ఆషాడం సారెను తీసుకెళ్ళగా అక్కడ మేళతాళాలు మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతం పలికి ఆషాడం సారెను శ్రీ అమ్మవార్ల ముందుంచి పూజాదికాలు నిర్వర్తించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్, ఆలయ ప్రధానార్చకులు ఎల్ దుర్గాప్రసాద్, ఆర్ శ్రీనివాస శాస్త్రి, వేదపండితులు, ఎఇఓ డా కొచ్చెర్ల గంగాధర్, సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్, ఈఓ సిసి జయప్రకాష్, కార్యాలయ సిబ్బంది పునీత్‌కుమార్ కె లీలాకృష్ణ బృందంకు మెమెంటో, శేషవస్త్రం, ప్రసాదాలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# తోరణగల్లు-రంజిత్ పురా మధ్య మంజూరు అయిన డబ్లింగ్ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, జూలై 18,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలో అత్యంత కీలకమైన తోరణగల్లు-రంజిత్ పురా స్టేషన్‌ల మధ్య రూ.458.83కోట్ల అంచనా వ్యయంతో డబ్లింగ్ రైలు మార్గాన్ని చేపట్టేందుకు రైల్వే శాఖ మంజూరు చేసింది. గతంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని ఇనుప ఖనిజం గనులున్న దోనమలై ఎన్ఎండిసి సెక్టార్‌లో కేంద్రప్రభుత్వ సంస్థ అయిన జాతీయ ఖనిజ ఉత్పత్తి అభివృద్ధి సంస్థ(ఎన్ఎండిసి) ఇనుప ఖనిజాన్ని వెలికి తీసి యాసిన్ కిరా, హోస్పేటల మీదుగా వివిధ ప్రాంతాలలోని ఓడరేవుల ద్వారా 1960దశకంలో రవాణా వ్యవస్థను ప్రారంభించింది. కాలక్రమేనా దేశ విదేశాల్లో మన ఇనుప ఖనిజానికి భారీగా డిమాండ్ పెరగడంతో 1970వ దశకంలో గుంతకల్లు-హాస్పేట్, తోరణగల్లు-రంజిత్ పురా మధ్య బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేసి మద్రాసు హార్బర్‌కు బాక్స్-ఎన్ వ్యాగన్‌ల గూడ్స్ ద్వారా ఇనుప ఖనిజాన్ని రవాణా చేయడం ప్రారంభించారు. తద్వారా రైల్వే ఆదాయం భారీగా పెరిగింది. యూనిగేజ్ ప్రాజెక్టులో భాగంగా- హాస్పేట్-హుబ్లీ-వాస్కోడిగామా మధ్య బ్రాడ్ గేజ్ రైలు మార్గం పూర్తి చేసి హుబ్లీ డివిజన్ మీదుగా మళ్లించారు. దాదాపుగా మూడున్నర దశాబ్దాల పాటు రాయలసీమ జిల్లాల మీదుగా మద్రాసు ఓడరేవు ద్వారా విదేశాలకు ఎన్ఎండిసి ఇనుప ఖనిజాన్ని రవాణా చేసింది. అయితే ప్రస్తుతం ఉన్న తోరణగల్లు-రంజిత్ పురా సింగిల్ లైన్ రైలు మార్గానికి అదనంగా 23కి.మీల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు చేపట్టేందుకు రైల్వే శాఖ తాజాగా రూ.458.83కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏడాదికి అదనంగా 5.64మిలియన్ టన్నుల సరుకు రవాణా పెరుగుతుంది.

# అంతరాయంలేని విద్యుత్‌సరఫరాయేలక్ష్యం

## -ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నిరంతర అంతరాయంలేని విద్యుత్‌సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు కోరారు. అధికారులు, సిబ్బంది ఆయా ప్రాంతాల్లోని హెడ్‌క్వార్టర్స్ లోనే నివాసముంటూ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. సంస్థ పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ వరకు ఫీడర్ ట్రిప్పింగ్స్ గరిష్టంగా అనంతపురం సర్కిల్‌లోనూ, కనిష్టంగా కర్నూలు సర్కిల్‌లోనూ నమోదైందన్నారు. ఫీడర్ ట్రిప్పింగ్స్‌పై సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ వాటిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ అధికారులతో సమావేశంలోపలు సూచనలు,అంశాలుపై వివరించారు. సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా చేకూర్చే ప్రయోజనాలను వినియోగదారులకు సక్రమంగా వివరించి సౌరవిద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు ,సమస్యలపై టోల్‌ఫ్రీనంబర్ 1912,18004251553333కు కాల్‌చేసి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు, సిజిఎంలు, ఎస్ఇలు గురవయ్య, అయూబ్‌ఖాన్, రమణాదేవి, వరకుమార్ ,కెఆర్ ధర్మజ్ఞాని, జానకిరామ్, ఆదిశేషయ్య, రామ్మోహన్‌రావు, మురళి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సురేంద్రరావు, చక్రపాణి, శ్రీకాంత్, నరేంద్రనాథ్, విజయన్, రమణ, ఉమాపతి,సంపత్ పాల్గొన్నారు .

# ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశం



ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశం.

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది. కమిటీ తీసుకునే నిర్ణయాలు న్యాయస్థానాల ఆదేశాలకు అనుగుణంగా రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ఎస్సి,ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే రీతిలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత పోషకాహారం అందించండి : ఆహార కమిషన్ చైర్మన్‌చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత పోషకాహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్‌చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు.ఈ విషయంలో ఎటువంటి ఫిర్యాదులు తలెత్తినా సహించమన్నారు. రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన సంబందిత శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ప్రజా పంపిణి వ్యవస్థ, మహిళా,శిశు అభివృద్ధి సంస్థ (అంగన్వాడి), మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్ధుల వసతులు మరియు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాల అమలు తీరును.ఇతర లోటు పాట్ల గురించి ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్‌చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందేల చూడాలని, అంగన్వాడి సెంటర్లలో గర్భిణి స్త్రీలు/బాలింతలు/పిల్లలకు ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనం, గుడ్లు, బాలామృతం, బాల సంజీవని వంటి పోషకాహారాలను సక్రమంగా పంపిణి చేయాలని సూచించినారు. అలాగే పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్ళలో ఉండే విద్యార్దులకు ప్రభుత్వం నిర్ణయించిన "మెనూ" ప్రకారం భోజనం, గుడ్లు, చిక్కిలు అందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం క్రింద గర్భిణి స్త్రీలకు మొదటి కాన్పుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 5,000/ లతో పాటు అదనం గా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,000/ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు రూ. 600 / మరియు రెండవ కాన్పుకు ఆడ శిశువు అయితే 6,000 ఒకేసారి ఇస్తారని వాటిని అదించాలన్నారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం డిప్లొమా కోర్సు సప్లిమెంటరీ పరీక్షలు

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** పాత్రికేయులు, సాధారణ అభ్యర్థుల కోసం సి.ఆర్.మీడియా అకాడమి 2023- 24 సంవత్సరంలో నిర్వహించిన "జర్నలిజం డిప్లొమా కోర్సు" సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తమ అభ్యర్ధన మేరకు అంగీకరించిందని చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోర్సులో నమోదై, పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించలేని అభ్యర్ధులకు మాత్రమే ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన నాలుగు పేపర్లకు పత్రికలకు రాయడం, ఎలక్ట్రానిక్ మీడియా నైపుణ్యాలు, కొత్త మీడియా, మీడియా చట్టాలు నైతికాంశాలు పేపర్లుకు సంబంధించి ఆగస్టు 11 నుంచి 14 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.

సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్ సైట్‌లో ఈ నెల 20 వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 310725 కాగా, రూ.100 అపరాధ రుసుముతో 02.08.25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం యూనివర్సిటీ కల్పించిందని తెలిపారు. పరీక్ష రుసుము రూ. 1000 (వెయ్యి రూపాయలు) అభ్యర్థులు యూనివర్సిటీకి చెల్లించాల్సి వుంటుందన్నారు.

# ఉపయోగంలోనికి పాత విశ్రాంతి భవనాలు !

## -తిరుమలలో అన్నపూర్ణక్యాంటీన్ భవనానికి త్వరలో మోక్షం



**తిరుమల,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పలు కారణాలతో వినియోగంలోలేని విశ్రాంతి భవనాలు,హోటళ్ళ,క్యాంటీన్ల భవనాలను పూర్తిస్థాయిలో ఉపయోగంలోనికి తీసుకువచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దృష్టి పెట్టారు. ఈ భవనాలను మరమ్మతులు చేసి భక్తులకు అందుబాటులో ఉండేలా చూడటమేగాక పునర్నిర్మాణం చేసేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో నిత్యం భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన కల్యాణకట్ట మార్గంలోని దశాబ్ధకాలంగా ఉపయోగంలోలేని అన్నపూర్ణక్యాంటీన్ భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించే ఆలోచన చేస్తున్నారు. శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, ఎఇఒ అశోక్‌కుమార్, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పంచాయతి రెవెన్యూ డిప్యూటీ ఇఒ వెంకటేశ్వర్లుతో కలసి అన్నపూర్ణక్యాంటీన్ భవనాన్ని, అన్నమయ్యభవనం సమీపంలోని హెచ్‌విడిసి, బాలాజీనిలయం, తిరుమల మందిరం(ఆంధ్రోవిశ్రాంతి భవనం) విశ్రాంతి భవనాలను పరిశీలించారు. ఈ భవనాలను మరమ్మతులు చేయడానికి వీలుందా?లేక పునర్నిర్మాణం చేయాలనే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ భవనాల పరిస్థితిని స్వయంగా ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పరిశీలించారు. నాలుగు దశాబ్ధాల క్రిందట తిరుమలకు వచ్చిన యాత్రికులకు, భక్తులకు పాత అన్నపూర్ణక్యాంటీన్ సరసమైన ధరలకు,నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించింది. అప్పట్లో ఈ భవనాన్ని మందలపుమోహన్‌రావు నడుపుకున్నారు. ఆ తరువాత టిటిడి పెంచిన అద్దెలు, డిపాజిట్లతో హోటల్‌ను నడుపుకోలేక అలానే వదలిపెట్టారు. గత దశాబ్ధకాలంగా ఈ భవనం ఇలానే నిరుపయోగంగా మారింది. ఇంకా భక్తులకు పూర్తిస్థాయిలో వసతి కల్పించేందుకు వీలుగా అనేక విశ్రాంతి భవనాలను ప్రస్తుత నిబంధనలు, డిజైన్ల మేరకు పునర్నించడం వల్ల అదనంగా యాత్రికులకు వసతి కల్పించే వీలుంటుందని భావించారు. ఈ నేపధ్యంలో తిరుమలలో రానున్న రోజుల్లో పాత విశ్రాంతి భవనాలన్నీ ఆధునీకరించి కొత్త విశ్రాంతి భవనాలు నిర్మాణం కానున్నాయనేది తెలుస్తోంది.ఇప్పటికే తిరుమలలో సిఆర్ఒకు సమీపంలోనే ఉన్న సుదర్శన్,గోవర్ధన్, కల్యాణి సత్రాలు,సి టైప్‌క్వార్టర్స్, పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో మ్యూజియం మార్గంలో కొన్ని విశ్రాంతి గృహాలు పూర్తిగా పాతవి కావడం, గోడలు, గదులు పెచ్చులూడే దుస్థితికి చేరాయి.

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా చట్టానికి పదును

## - శాసనసభ పిటిషన్ల కమిటీ చైర్మన్., శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణ రాజు



శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణ రాజు

**విజయవాడ, జులై 18,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు ఆయన తెలిపారు.

# దేశ భవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమిస్తాం

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**తిరుపతి,జూలై 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశభవిష్యత్‌కు ఆశాకిరణం ఎర్రజెండానే అని సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ స్పష్టం చేశారు. రానున్న కాలంలో వామపక్ష,ప్రజాతంత్ర శక్తులంతా ఏకమై బిజెపిని నిలువరిస్తాయని అన్నారు. దేశంకోసం, దేశప్రజల భవిష్యత్తుకోసం ,దేశ ఔన్నత్యం కోసం పీడిత ప్రజల ఆకాంక్షల కోసం వందేళ్ళుగా అలుపెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్ట్ పార్టీయే అన్నారు. శుక్రవారం తిరుపతిలో సిపిఐ నగర 14వ మహాసభలు ఘనంగా జరిగాయి. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ ఆవిష్కరించారు. లౌకికవాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాదపు చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. బిజెపి అధికారం చేపట్టక 11ఏళ్ళ ముందు వ్యవసాయానికి సాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాట్లాడి అధికారం చేపట్టి 11ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతులకు మేలుచేసే కార్యక్రమాలు చేయలేదని మండిపడ్డారు.

# భక్త జనకోటికి సకల సదుపాయాలు - సుదర్శనం కల్పించాలి! అధికారులకు ఎమ్మెల్యే సూచన

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయమైన విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయాధికారులకు దిశదేశ నిర్దేశం చేసారు. వచ్చిన భక్తులు ఎవ్వరూ అసంతృప్తి చెందకుండా దర్శనం చేసుకోవాలని సూచించారు.ఈ నేపధ్యంలో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డిలతో పూజా విధానాలపై అర్చకుల అభిప్రాయాలతో ఏర్పాట్లు చేపట్టారు.

# రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలలో 92శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, జూలై 18,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్ స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ ముగిసే సమయానికి 92శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రారంభంలో మందకొడిగా సాగినా 11గంటల నుంచి వేగం పుంజుకుంది. ఇన్‌స్టిట్యూట్‌లో మొత్తం 944మంది ఓటర్ల(సభ్యులు)కు గాను పోలింగ్ ముగిసే సమయానికి 866మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# మళ్లీ సుప్రీం మెట్లెక్కిన వర్మ

## ఆయనను పదవి నుంచి తొలగించే చర్యలు ఆరంభించిన కేంద్రం

## విచారణ కమిషన్ నివేదిక చెల్లదంటూ పిటిషన్

**న్యూఢిల్లీ, జులై 18:** కాలిపోయిన కరెన్సీ కట్టలు ఇంట్లో భారీగా బయటపడడంతో తీవ్ర వివాదంలో చిక్కుకున్న జస్టిస్ యశ్వంత్ వర్మ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయనను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తనపై సుప్రీంకోర్టు కమిటీ ఇచ్చిన దర్యాప్తు నివేదికను సవాల్ చేస్తూ ఈ పిటిషన్‌ను వేశారు. ఈకేసులో న్యాయ సూత్రాలను పాటించలేదని జస్టిస్ యశ్వంత్ వర్మ ఆరోపించారు. తనను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా విచారించకుండానే సుప్రీంకోర్టు మాజీ సిజెఐ సంజీవ్‌ఖన్నా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని విచారణ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఇక విచారణ కమిటీ కూడా సమగ్ర దర్యాప్తు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను చెల్లనదిగా పరిగణించాలని జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ నెల 21న నుంచి పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోసం తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా ఎంపిల సంతకాల సేకరణ ప్రక్రియను ఇటీవల చేపట్టారు. లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతామని ఇప్పటికే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీంను ఆశ్రయించారు. ఈ యేడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలిజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేశారు. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ దీనిపై విచారణ జరిపినివేదిక సమర్పించింది. అందులో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధారించింది. ఆ సొమ్ములున్న స్టోర్ రూం నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉందని పేర్కొంది.

ఇందుకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అసలు ఆ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యులు స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.



## మాజీ సిఎం కుమారుడిని అరెస్టు చేసిన ఇడి

**న్యూరాయ్‌పూర్,జులై 18:** ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్‌ను శుక్రవారం అరెస్టు చేసింది. భిలాయ్‌లోని బఘేల్ నివాసంపై ఈడీ నిర్వహించిన తాజా సోదాల తర్వాత ఈ అరెస్టు జరిగింది. ఈ కేసు మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించినది. ఇది 2019 నుంచి 2022 వరకు భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగినట్లు ఈడీ ఆరోపిస్తోంది. శుక్రవారం ఉదయం భిలాయ్‌లోని బఘేల్ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది, ఈ సమయంలో భూపేష్ బఘేల్ కూడా అక్కడే ఉన్నారు. ఈ దాడులు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎమ్‌ఎల్‌ఏ) కింద నిర్వహించగా, ఇందులో తాజా ఆధారాల ఆధారంగా చైతన్యను అరెస్టు చేశారు. తన కుమారుడ్ని అరెస్ట్ చేయడంపై భూపేష్ భఘేల్ ఘాటుగా స్పందించారు. మోదీ,అమిత్‌షా ఇచ్చే ఇటువంటికానుకలు ప్రజాస్వామ్య ప్రపంచంలో మరెవ్వరూఇవ్వలేరంటూ వ్యంగ్యం ప్రదర్శించారు.

## ముందు క్షమాబిక్ష ఆపైనే బ్లడ్‌మనీ కార్యాచరణ

### సుప్రీంకోర్టుకు కేంద్రం వివరణ

**న్యూఢిల్లీ,జులై 18:** యెమెన్‌లో హత్య కేసులో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్షను వాయిదా పడినట్లు సుప్రీంకోర్టుకు కేంద్రం శుక్రవారం తెలిపింది. ఆమెను రక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం తరపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. నిమిష ప్రియ సురక్షితంగా తిరిగి రావాలని కేంద్రం కోరుకుంటుందని వెల్లడించారు. అయితే ప్రభుత్వం స్పందనపై సుప్రీంకోర్టు సంతృప్తి వ్యక్తంచేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. తొలుత ఆమెకు క్షమాభిక్ష దక్కితే తర్వాత బ్లడ్ మనీ అంశం చర్చకు వస్తుందని న్యాయస్థానానికి వివరించారు. అనంతరం కేసు తదుపరి విచారణను ధర్మాసనం ఆగస్టు 14కి వాయిదా వేసింది. ఉరిశిక్ష ఎదుర్కొంటున్న 38 ఏళ్ల



ప్రియను కాపాడటానికి దౌత్య మార్గాలను ఉపయోగించాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపడుతోంది. అదే సమయంలో విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీంతో ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని న్యాయస్థానం పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అయితే యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16వ తేదీన మరణశిక్ష అమలు చేయాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వ వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం అప్పటికే చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. కానీ బాధిత కుటుంబం మాత్రం తాము బ్లడ్ మనీకి ఎన్నటికీ అంగీకరించబోమని తేల్చిచెబుతోంది. దీంతో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

## పదేళ్లుగా మా బావను వేధిస్తున్నారు

### ఎఐసిసి నేత, ఎంపి రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జులై 18:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. గత 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను వెంటాడుతోందని విమర్శించారు. రాజకీయ కక్షతో పెట్టిన కేసును ఎదుర్కొంటున్న రాబర్ట్ వాద్రా, ప్రియాంక దంపతుల కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం చేతిలో మా బావ వేధింపులకు గురవుతున్నారు. తాజా ఛార్జిషీట్ కూడా రాజకీయ కక్షతో చేసే దాడికి కొనసాగింపుగా ఉంది. ఇవన్నీ దురద్దేశపూరితమైన, రాజకీయ ప్రేరణతో కూడి నిందలు, వేధింపులే.



ఈ సమయంలో రాబర్ట్, ప్రియాంకా వారి పిల్లలకు మద్దతుగా ఉంటా. వారు ఎలాంటి హింసనైనా తట్టుకునేంత ధైర్యంగా ఉన్నారని నాకు తెలుసు. ఇకపై అలాగే ఉంటారు. చివరికి నిజమే గెలుస్తుందని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. 2008 ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి వాద్రా కంపెనీ కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు ఉంటుందని తెలిపింది. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. దీనిపై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతో పాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేర్లను కూడా నమోదు చేసింది. అందులో అవినీతి ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. వాద్రాతో సంబంధం ఉన్న రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి రాబర్ట్ వాద్రాను ఇప్పటికే ఈడీ పలుమార్లు విచారించింది. ఈ క్రమంలోనే గురువారం ఆయనపై ఛార్జిషీట్ ధాఖలు చేసింది. వాద్రాతో పాటు మరో 10మంది పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చింది.



## ఉగ్రవాద సంస్థగా 'ది రెసిస్టెన్స్‌ఫ్రంట్'

**వాషింగ్టన్,జులై 18:** పహల్గాం ఉగ్ర దాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. టీఆర్ఎఫ్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ముసుగు సంస్థ అని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మా జాతీయ భద్రతా ప్రయోజనాలను రక్షించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, పహల్గాం దాడికి న్యాయం కోసం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. ఇదే ట్రంప్ సర్కార్ పరిపాలన నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా, ప్రత్యేకంగా నియమితమైన గ్లోబల్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌గా అమెరికా గుర్తించింది. 2008 ముంబయి ఉగ్రదాడి తర్వాత భారత్‌లో జరిగిన దాడుల్లో పహల్గాం ఘటనే అతిపెద్దది. భారత భద్రత దళాలపై గతంలో జరిగిన పలు దాడులకు టీఆర్ఎఫ్ బాధ్యత వహించిందని రూబియో వెల్లడించారు.

## ఆ ఖైదీల విడుదలకు నియమాలు రూపొందించండి

### రాష్ట్రాలను ఆదేశించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,జులై 18:** జైలు నిబంధనలు రాష్ట్రాల వారీగా వేర్వేరుగా ఉంటాయని, అయితే ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలను విడుదల చేసే క్రమంలో ఒకే రకమైన నియమాలు రూపొందించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మోహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. ప్రాణాంతక వ్యాధులున్న రోగులు, 70 ఏళ్ల పైబడిన ఖైదీలను విడుదల చేయాలని నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను రిజర్వ్ చేసింది. ఈ విషయంలో కేంద్రం ఇప్పటికే మార్గదర్శకాలను రూపొందించిందని, అదే రికార్డులో ఉన్నట్లు తెలిపింది. జైలు నిబంధనల విషయానికి వస్తే రాష్ట్రాల వారీగా వ్యక్తిగతంగా ఉంటాయి. అయితే, ప్రాణాంతాక వ్యాధులున్న రోగుల విడుదలకు అన్ని రాష్ట్రాలు ఒకే రకమైన నిబంధనల రూపకల్పనకు ముందుకు రావాలని బెంచ్ తెలిపింది. అయితే, ఇలాంటి ఖైదీల పట్ల కేంద్రం ఆలోచిస్తుందని అడిషినల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య



భాటి కోర్టుకు తెలిపారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఇందుకు తగిన నిర్వాహణ చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. క్షమాభిక్షలో భాగంగా ఇలాంటి ఖైదీల విడుదల అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు చెప్పారు. మరోవైపు ఈ విధానంలో దుర్వినియోగం జరిగే అవకాశాలను సుప్రీం పరిగణలోకి తీసుకుంది. ఇలాంటి అర్హులైన ఖైదీలకు వైద్య చికిత్స, విడుదల విషయంలో సరైన నిబంధనలను రూపొందించాలని చెప్పింది. దీనిపై స్పందించిన పిటిషనర్ ప్రాణాంతక వ్యాధులుగా ఉన్నవారిగా ఎవరిని గుర్తించాలనే అంశాన్ని మార్గదర్శకాల్లో ఉంచామని తెలిపారు. వీరిని సంబంధిత జైలు వైద్య అధికారి ధ్రువీకరిస్తారని చెప్పారు. ఇందు కోసం ఒక వైద్య బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రభుత్వం తరఫున హాజరైన న్యాయవాది మాట్లాడుతూ 1985 నుంచి ఆస్తమాతో బాధపడుతున్న ఖైదీ జైలులో ఉన్నాడని తెలిపారు. మరోవైపు కేరళలో కూడా 94ఏళ్ల ఖైదీ ఉన్నాడని న్యాయవాది చెప్పారు. 2018లో రూపొందించిన విధానంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తుల కోసం కొన్ని నిర్దిష్ట నిబంధనలను చేర్చిందని, వైద్య బోర్డును ఏర్పాటు చేయాలని ఉత్తరప్రదేశ్ న్యాయవాది అన్నారు.

కాగా, ఈ పిటిషన్‌పై మే 5న కేంద్రంతో పాటు బిహార్, ఉత్తరప్రదేశ్ సహా 18 రాష్ట్రాల సుప్రీంకోర్టు స్పందనలు కోరింది . 70ఏళ్లపైబడిన, ప్రాణాంతక వ్యాధిగ్రస్తులైన ఖైదీలు బిహార్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బంగాల్, ఒడిశాతో సహా అనేక రాష్ట్రాల్లో జైలుశిక్ష అనుభవిస్తున్నారని నల్సా తెలిపింది. తమ నేరారోపణలను సవాలు చేయ డానికి, బెయిల్ నిరాకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు రాలేని ఇలాంటి ఖైదీల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని పిటిషనర్ వాదించారు. జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంవల్ల జైలు అధికారులు సహాయం అందించడం కూడా సాధ్యం కాకపోవచ్చు అని పిటిషన్‌లో పేర్కొన్నారు. అందుకే ఈ విషయంలో జోక్యం అవసరమ న్నారు. 2022 డిసెంబర్ 31 నాటికి దేశంలో జైలు ఆక్యుపెన్సీ రేటు 131 శాతంగా ఉందని చెప్పింది.

## దేశ రాజధానిలో 90 స్కూళ్లకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, జులై 18:** దేశ రాజధాని ఢిల్లీలోని 20కి పైగా పాఠశాలలకు శుక్రవారం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అలాగే బెంగళూరులో కూడా కార్పొరేట్‌స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మొత్తం 90 స్కూళ్లకు బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. వీటిలో ఎంఎస్‌ధోనీ స్కూలుతో సహా అన్ని స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే రావడంతో అన్ని స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన స్కూళ్లలో సివిల్ లైన్స్‌లోని సెయింట్ గ్జావియర్స్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, రోహిణిలోని అభినవ్ పబ్లిక్ స్కూల్, దసావిరిన్ స్కూల్ ఉన్నాయి. పోలీసుల కథనంప్రకారం, బాంబు బెదిరింపు లేఖలో హాలో. నేను పాఠశాల తరగతి గదుల్లో అనేక పేలుడుపరికరాలను (ట్రినిట్రోటోలు యెన్) ఉంచానని మీకు తెలియజేస్తున్నాను. పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో చాలా జాగ్రత్తగా దాచిపెట్టాను. మీలో ప్రతి ఒక్కరినీ నేను ఈ ప్రపంచంనుంచి తుడిచి వేస్తాను.నాకు నిజంగా నా జీవితం అసహ్యామే. తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను.నాకు నిజమైన సహాయం ఎప్పుడూ అందలేదు. మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు ఇలా ఎవరూ పట్టించుకోలేదు.

## కన్నతల్లిని ఇంట్లో బంధించి చిత్రహింసలు

### పోలీసుల జోక్యంతో మాతృమూర్తికి విముక్తి

**చండీగఢ్,జులై 18:** దివ్యాంగురాలైన కన్న తల్లిని ఇంట్లోనే బంధించి చిత్రహింసలకు గురిచేసిన కొడుకు ఉదంతం వెలుగులోకి వచ్చింది. గేటుకు తాళం వేసి భోజనం, నీళ్లు ఇవ్వకుండా క్రూరంగా ప్రవర్తించాడు. ఈ దారుణ ఘటన హరియాణాలో జరిగింది. బాధిత మహిళ సహాయం కోసం ఇరుగుపొరుగు వారిని వేడుకోవడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలిని రక్షించారు. బాధితురాలి భర్త రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కొద్ది రోజులుగా ఒంటరిగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హరియాణా కైతాల్ జిల్లాలోని చందన గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన ఓ మహిళని తన కొడుకు నాలుగు రోజుల నుంచి ఇంట్లోనే బంధించి గేటుకు తాళం వేశాడు. బాధితురాలు ఆకలి, దాహంతో పక్కింటివారిని వేడుకుంది. ఇది గమనించిన స్థానికులు 112 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, గేటు తాళం పగలకొట్టి మహిళను రక్షించారు. ఆమెను బయటకు తీసే సమయానికి తీవ్ర నీరసంతో మూర్ఛపోయిందని, వెంటనే ఆస్పత్రిలో చేర్చామని పోలీసులు చెప్పారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని, దాదాపు తొమ్మిది రోజులు నుంచి ఆమె ఆహారం తీసుకున్నట్లుగా కనిపించడం లేదని తెలిపారు. ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలోనూ వణుకుతున్న గొంతుతో, కన్నీటి పర్యంతమవుతూ ఆవేదన వ్యక్తం చేసింది. తన కొడుకు గదిలోకి లాక్కెళ్లిపోయాడనీ, అక్కడే బంధించి ఆహారం, నీళ్లు, మందులు ఏమీ ఇవ్వలేదని తెలిపింది. రాత్రి పూట స్నేహితులతో కలిసి మద్యం సేవించి తనని కర్రతో కొట్టాడని చెప్పింది. గత తొమ్మిది రోజుల నుంచి ఆహారం పెట్టలేదని బాధిత



మహిళ వాపోయింది. పొరుగువారు గేటు కింద నుంచి ఆహారం ఇవ్వడానికి ప్రయత్నించేవారని, కానీ కొడుకు 45 రోజులుగా దాన్ని లాక్కెళ్లేవాడని పేర్కొంది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి బంధువులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామని ఏఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు.



## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి మసూద్ అజార్?

**ఇస్లామాబాద్, జులై 18:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహావల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దులోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతోపాటు మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి. బాహ్య ప్రపంచం నుంచి దూరంగా ఉండాలంటే జైషే ఛీఫ్‌నకు పికెకెకు మించిన ప్రదేశం లేదు. సహజసిద్ధమైన పార్కులు, సరస్సులతో ప్రశాంతంగా ఉంటుంది. ఇటీవల పాక్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మసూద్ అఫ్ఘానిస్థాన్‌లో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు పాక్ సిద్ధంగా ఉందన్నారు. అల్‌జజీరా న్యూస్‌ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జైషే మహమ్మద్ సంస్థ నేత మసూద్ అజార్ తమ దేశంలో లేడని, ఒకవేళ ఉన్నట్లు భారత్ కచ్చితమైన సాక్ష్యాలు సమర్పిస్తే అతడిని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. లష్కరే తొయిబా అధిపతి హాఫీజ్ సయీజ్, జైషే మహమ్మద్ (జెఎం) చీఫ్ మసూద్ అజార్‌లను భారత్‌కు అప్పగించడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ 'హాఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతను కస్టడీలోనే ఉన్నాడు. మసూద్ అజార్ ఎక్కడున్నాడో మాకు తెలియదు. అఫ్ఘానిస్థాన్‌లో ఉన్నాడేమో ఒకవేళ అతడు పాక్ గడ్డపైనే ఉన్నట్లు భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే అతడిని అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు' అని భుట్టో పేర్కొన్నారు. జైషే సంస్థ ఆన్‌లైన్ ఖాతాలు ఇంటెలిజెన్స్ వర్గాలను తప్పుదోవ పట్టించేలా పలు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలో పాత ఆడియోక్లిప్‌ను రీసైకిల్ చేసి ఆన్‌లైన్‌లో పబ్లిష్ చేయడం వంటి వాటికి పాల్పడుతున్నాయి. అయినా నిఘా వర్గాలు మాత్రం జాగ్రత్తగా అతడి కదలికలపై దృష్టి సారించాయి. భారత్‌లో పలు ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం ఉంది. 2016లో పఠాన్‌కోట్ ఎయిర్ బేస్, 2019 పుల్వామా దాడికి జైషే పాల్పడింది.



### రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు..

## 'విష' కుట్ర వెనుక ఉక్రెయిన్?

**మాస్కో, జులై 18:** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్‌లైన్‌లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడం వల్లే వారు మృతి చెందినట్లు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలామంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత డొనెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద ఈ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలా వచ్చాయి? వాటిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి.

ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్యప్రచారం చేస్తోందని మండిపడ్డాయి.

**ఉక్రెయిన్‌పై భారీ దాడులు:** ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500కిలోల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతి చెందగా, కనీసం25 మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకు ముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకొని కీవ్ 100కు పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది.

## సంక్షిప్తంగా..

### కర్ణాటకలో ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

**బెంగళూరు, జులై 18:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సిఎం అంగీకరించారు. తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంచార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మె ల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు.




ఈ విషయాన్ని సూర్జేవాలా సిఎం, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం చాలాకాలంగా పెండిం గ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్య మంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.

### ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతోన్న గూండారాజ్!

#### 2017 నుంచి 15వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది హతం

**లక్నో, జులై 18:** శాంతిభద్రతలు గాడితప్పుతూ గూండారాజ్ కొనసాగుతున్న ఉత్తరప్రదేశ్‌లో పరి స్థితులను 'బుల్లెట్ రాజ్'తో అదుపులోకి తీసు కువచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. 2017లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 14,973 ఎన్‌కౌంటర్లు జరగ్గా 238 మంది మృతి చెందారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లలో 9,467మంది నేరగాళ్లకు గాయాలుకాగా 30,694 మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అరెస్ట య్యారు.



ఈగణాంకాలపై ఉత్తరప్రదేశ్ డిజిపి రాజీవ్‌కృష్ణ గురువారం మీడియాతో మాట్లాడుతూ సిఎం యోగి ఆదిత్యనాథ్ ఆదే శాల మేరకు నేరస్థులపై కఠినచర్యలు తీసు కుంటున్నామన్నారు. 2017 నుంచి తీసుకున్న కఠిన చర్యలతో ఇప్పుడు దేశంలోనే యుపి అత్యంత సురక్షిత రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు.

### సంగ్లీ జిల్లాలోని ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్పు



**ముంబయి, జులై 18:** మహారాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సంగ్లీ జిల్లాలోని ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్పు చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఛగన్ భుజ్‌బల్ అసెంబ్లీ వేదికగా శుక్రవారం ప్రకటించారు. రాష్ట్ర మంతివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆమోదం కోసం కేంద్రానికి పంపనున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో ఇప్పటికే ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీనగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మారుస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్చాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో పెండింగ్‌లో ఉండగా తాజాగా హిందుత్వసంస్థ శివ్ ప్రతిష్టాన్ మరోసారి ఈ అంశంపై కలెక్టరేట్‌లో విజ్ఞాపన పత్రం అందచేసింది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేరు మార్పునకు ఆమోదం తెలిపింది. ఇస్లాంపుర్ పేరు మార్చాలన్న డిమాండ్ 1986 నుంచి పెండింగ్‌లో ఉందని శివసేన నేత ఒకరు తెలిపారు.

### లాలూ ప్రసాద్‌కు సుప్రీంలో చుక్కెదురు!



**న్యూఢిల్లీ,జులై 18:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలుప్రసాద్ యాదవ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ హైకోర్టు తన పిటిషన్‌ను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ లాలు సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. అయితే, ఈ కేసులో ట్రయల్ కోర్టు కార్య కలాపాలపై స్టే ఇచ్చేందుకు అత్యున్నత న్యాయ స్థానం నిరాకరించింది. అంతేకాదు, ఈ కేసు విచారణను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టును ఆదేశించింది. లాలూ యాదవ్ 2004 నుంచి 2009వరకు రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం జరిగినట్టు ఆరోపణలున్నాయి. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో ఉన్న వెస్ట్ సెంట్రల్ జోన్ ఆఫ్ ఇండియన్ రైల్వేలో గ్రూప్ డి నియామకాల సమయంలో లాలు ఈ కుంభకోణానికి తెరతీసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయనతోపాటు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ఆయన భార్య, వారి ఇద్దరు కుమార్తెలు, మరో అధికారి కూడా ఉన్నారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/19/2025 12:10 AM Page 1



## మున్సిపల్ అధికారులకు మరలా గుర్తు వచ్చిన మెయిన్ రోడ్డుపై ఆక్రమణలు

### - తొలగించే ప్రక్రియ మొదలుపెట్టిన అధికారులు...

**ఎలమంచిలి, జులై 18, ప్రభాతవార్త**






అసలే ఇరుకు రోడ్లు పెరుగుతున్న జనాభా మెయిన్ రోడ్డు ఇరువైపులా దుకాణ యజమానులు ఇంకా ముందుకు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందికరంగా మారింది. దీనిపై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నాయుడు, శానిటేషన్ అధికారి పల్లా శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు , రూరల్ ఎస్సై ఉపేంద్ర,ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆక్రములను తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఈ ఆక్రములను తొలగించడం వల్ల రోడ్డు కొద్దిగా విశాలమై ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉంటుందనే ఉద్దేశంతో ఆక్రములను తొలగిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. పట్టణంలోని కొన్ని సంవత్సరాలు కిందట ఇదే మాదిరిగా ఆక్రమణలను తొలగించారు తొలగించిన ఆక్రములను కొన్ని నెలల తర్వాత దుకాణదారులు యధావిధిగా వారి దుకాణములను ముందుకు జరపడం జరుగుతూ ఉంటుంది ,ముందుకు జరిగినప్పుడే మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు సరియైన చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితి రాదని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా కాలవలు మీద దుకాణాలను ఏర్పాటు చేయకుండా ఎప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కొద్దిరోజుల కిందట మున్సిపల్ మంత్రి నారాయణ ఎలమంచిలి పర్యటనకు వచ్చినప్పుడు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న దుకాణములను తొలగించి మున్సిపల్ కార్యాలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. మంత్రి ఇలా వచ్చి అలా వెళ్లారు వెంటనే యధావిధిగా కాలువ పైన షాపులను ఏర్పాటు చేశారు. తొలగించడం ఎందుకు మరల అనుమతించడం ఎందుకు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాలవగట్లపై దుకాణాలు పెట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఇలా వ్యవహరిస్తే ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ

**అగనంపూడి, ప్రభాతవార్త**




జివిఎంసి 85 వార్డు పెదమడకలో వున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కు సహాయ సహకారాలు అందిస్తున్న ఇందల రవి కుమారుడు ఇందల కియాన్స్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులు (25 కె.జి. బియ్యం, కందిపప్పు, నూనె పంచదార మొదలైనవి) అందజేసారు. ఈ సేవా కార్యక్రమ లో పట్టా రామ అప్పారావు, గుదే సుశీల గజేంద్ర రావు, శీరంశెట్టి గోవిందరావు, లక్కరాజు రాము, పిల్లా శ్రీనివాస్, బొండా ఈశ్వరరావు పాల్గొన్నారు.

## 24వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు...

**ఎలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 24వ వార్డు రామ రాయుడుపాలెం లోని సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 24వ వార్డ్ అధ్యక్షుడు గొర్ల బాబురావు ,క్లస్టర్ఇంచార్జ్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు ఆదేశాల మేరకు 24వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ కలిసిన చోడవరం జనసేన రాజు

**చోడవరం, జూలై 18, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ని చోడవరం జనసేన ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు చోడవరం పట్టణంలో నివాస గృహాలు లేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావున టిడ్కో ద్వారా గృహాలను నిర్మించి అందించాలని కోరారు. చోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రభుత్వ భాగస్వామిగా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకున్న అజయ్ కుమార్ ఇవన్నీ పార్టీ దృష్టిలో ఉన్నాయని, జనసైనికులు వీర మహిళలు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడంలో పూర్తి స్థాయిలో పనిచేస్తున్న పివిఎస్ఎన్ రాజు ని ఆయన అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బెస్ట్ ఫ్రం ప్లాస్టిక్ కార్యక్రమం

**చోడవరం,జూలై 18, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఈకో క్లబ్, ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల బెస్ట్ ఫ్రమ్ ప్లాస్టిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ వి వి సత్యవతి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారంలో భాగంగా బెస్ట్ ఫ్రం ప్లాస్టిక్ కార్యక్రమాన్ని కళాశాల ఆట స్థల ప్రాంగణం మొత్తం విద్యార్థులందరూ ప్లాస్టిక్ వేస్ట్ కవర్ నందు ఉంచి స్థానిక పంచాయతీ వారికి ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్లోగన్స్ తో కూడినటువంటి ప్లే కార్డ్స్ ప్రదర్శించడం జరిగినది. సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ రాధాకృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రత్నాకర్ ,డి మల్లాన్న, బివ్వ్మ, సీనియర్ అధ్యాపకులు హెచ్ సుధీర్, వి అప్పలనాయుడు సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ వాసు రాజా, డాక్టర్ మల్లిబాబు ,డాక్టర్ కృష్ణారావు, వెంకటేష్ , హిస్టరీ రామలక్ష్మి ,పొలిటిక్స్ సరస్వతి, కోమల, హేమ గణేష్ ,రామర్స్ శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు , ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## 20 లోగా అర్‌విటిఐలో భర్తీ కాని సీట్లు కొరకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

**అరకు రూరల్, జూలై 18, ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ లో 202526 విద్యా సంవత్సరం నకు గాను వివిధ ట్రేడ్లలో మొదటి విడత కౌన్సిలింగ్ లో భర్తీ కాని సీట్ల కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఐటిఐ.ఏపి. జిఓవి.ఇన్ అనే వెబ్ సైట్ లో ఈనెల 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలని ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ వై ఉమా శంకర్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విద్యా సంవత్సరంలకు సంబంధించి వివిధ ట్రేడ్లల్లో మొదటి విడత కౌన్సిలింగ్లో మొదట విడత భర్తీ కాని సీట్ల కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తులను నమోదు చేసుకున్న తర్వాత ఒక యూనిక్యూ నెంబర్ జనరేట్ అవుతుందని, అలాగే అభ్యర్థులు సబ్మిట్ చేసిన దరఖాస్తు ని కూడా ఏకనాలెడ్జ్మెంట్ కొరకు ఒక జిరాక్స్ తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడంలో ఎటువంటి సందేహాలున్నా, స్థానిక రెసిడెన్షియల్ ఆర్ ఐ టి ఐ ను సంప్రదించాలన్నారు. ధరఖాస్తుదారుడు ఏ ఐ.టి.ఐ లో చేరదలుచుకున్నారో ఆ ఐ.టి.ఐ ఎంపిక (ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ లో ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవాలని చెప్పారు. ఒక ఐ.టి.ఐ లో ఎంపిక పెట్టి,వేరొక ఐ.టి.ఐ కి కౌన్సిలింగ్ కు వెళ్లడానికి వీలు పడదన్నారు. ధరఖాస్తుదారుడు జాగ్రతగా ఆలోచించి ఆప్షన్ లో ఎంపిక పెట్టాలని తెలిపారు. మొదటి విడత కౌన్సిలింగ్ ధరఖాస్తు చేసి, సీటు రాని అభ్యర్థులు కూడా మరల క్రొత్తగా ఆప్షన్ లో ధరఖాస్తు సమర్పించవచ్చు నన్నారు. ఆప్షన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐ.టి.ఐ లో మాత్రమే ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా తప్పనిసరిగా పరిశీలన చేయించి, ప్రిన్సిపాల్ తో ఆమోదం చేయించుకోవాలని చెప్పారు. లేని యెడల వారి యొక్క వివరాలు మెరిట్ లిస్టులో కనబడవని, మెరిట్ జాబిత లో వారి యొక్క వివరాలు లేని అభ్యర్థులకు 2వ కౌన్సిలింగ్ కు అనుమతించబడరని తెలియజేశారు. ఈనెల 23న అరకులోయ ఆర్ ఐ టి ఐ లో ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. జనరల్ కోటా సీట్లు భర్తీ అయిన తర్వాత ఐ ఎం సి కోటా కు చెందిన సీట్లు భర్తీ లో చేరదలచే ఎస్టీ అభ్యర్థులు ఎనిమిది వేల రూపాయలు, ఇతర కేటగిరి కి చెందిన అభ్యర్థులైతే పదివేల రూపాయలు చొప్పున వెంటనే చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ ఉమా శంకర్ తెలియజేశారు.

## విశాఖలో జీవీఎంసీ పార్క్ స్థలాలు ప్రైవేటుపరం

### - భూ మార్పిడి ప్రక్రియ జోరుగా జరుగుతుంది

### - జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త**



విశాఖ లో జీవీఎంసీ పార్కు స్థలాలు ప్రైవేటు పరం అవుతున్నాయని, భూ మార్పిడి ప్రక్రియ జోరుగా జరుగు తోందని అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బటర్ ఫ్లై పార్క్ స్థల మార్పిడిలో వైసిపి మాజీ మంత్రి అనుచరులు ఉన్నారని అన్నారు. నరవలో ఉన్న పార్క్ స్థలాన్ని గతంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే అనుచరులు కాజేయాలని చూశారని, ప్రస్తుతం కూటమి ఎమ్మెల్యే కృషితో ఈ పార్క్ స్థలం భూ మార్పిడి జరిగిందని అన్నారు. గత వైసీపీ హయంలో భారీ టిడిఆర్ కుంభకోణం జరిగిందని, కూటమి ప్రభుత్వం వచ్చినా ఆగడం లేదని అన్నారు. టిడిఆర్ లు ఇచ్చిన వాటికే మళ్ళీ టిడీఆర్ లు ఇస్తున్నారని అన్నారు. విశాఖలో ఫేకర్ లే ఔట్ స్థలం కొట్టేయడానికి విజయ సాయి రెడ్డి కుట్ర చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈ స్థలము కొట్టేయాలని కొంతమంది చూస్తున్నారని అన్నారు. స్మశానాలకు కూడా టీడీఆర్ లు పెట్టేశారని, టీడీఆర్ వివరాలు వెబ్ సైట్ లో కూడా పెట్టడం లేదని, వెబ్ సైట్ ఓపెన్ కావడం లేదని అన్నారు. జీవీఎంసీ అధికారులను అడిగినా టిడిఆర్ వివరాలు ఇవ్వడం లేదని, టీడిఆర్ కుంభకోణం పై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారాయణ దృష్టి పెట్టాలని అన్నారు. కొంతమంది కూటమి నేతలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, కొత్త టిటిఆర్ ప్రతిపాదనలు నిలిపివేయాలని అన్నారు.

## వేదుల నరసింహంకు జర్నలిజంలో ఏయూ డాక్టరేట్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త**



ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ పరిశోధక విద్యార్థి వేదుల వి. ఎస్.వి నరసింహం కు డాక్టరేట్ లభించింది. ఏయు జర్నలిజం విభాగ ఆచార్యులు, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ విసి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పర్యవేక్షణలో "ఉత్తరాంధ్రలోని టెలివిజన్ జర్నలిస్టుల వృత్తిపరమైన పాత్ర అవగాహన, వృత్తిపరమైన ప్రమాదాలు ఉద్యోగ సంతృప్తి" అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ ఉపకులపతి ఆచార్య జి. పి రాజశేఖర్ నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను నరసింహం స్వీకరించారు. టెలివిజన్ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన, ఉద్యోగ భద్రతను అందించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని తన పరిశోధనలో సూచించారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, అది వారి వృత్తి పై ప్రభావం చూపుతుందని వివరించారు. కార్యాలయాలలో మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు తదితర అంశాలను తన పరిశోధనలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా నరసింహం ను ఏయు వి.సి ఆచార్య జి.పి రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, విభాగ ఆచార్యులు ఆచార్య చల్ల రామకృష్ణ, సి.ఎం.వినయ కుమార్, టి.విజయలక్ష్మి, విభాగ పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పద్మావతి

**నర్సీపట్నం, జూలై 18, ప్రభాతవార్త**



నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం ఉదయం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, వార్డు కౌన్సిలర్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యురాలు చింతకాయల పద్మావతి ఆకస్మికంగా సందర్శించి విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, శానిటేషన్ పరిస్థితులను పర్యవేక్షించారు. ప్రతీ వార్డులోని మరుగుదొడ్లు, చేతులు కడుక్కునే ప్రాంతాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. త్రాగునీటి వద్ద శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం డయాలసిస్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, సదుపాయాలపై ఆరా తీశారు. ఇటీవలి కాలంలో ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ అంశాలపై పలు ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావిస్తూ, ఇకపై అటువంటి ఫిర్యాదులకు ఆస్కారం ఉండకూడదని ఆసుపత్రి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పా సెంటర్ల ముసుగులో గలీజ్ పనులు..!

### - టాస్క్ ఫోర్స్ పోలీసుల ఎంట్రీతో అంతా బట్టబయలు

### - ద్వారకానగర్ లోని లావిస్ స్పాసెంటర్ పై దాడి


### - నిర్వాహకుడు, ఇద్దరు విటులు అరెస్ట్

### - రెస్క్యూహోంకు నలుగురు యువతులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



పేరుకి స్పా సెంటర్లు కానీ లోపల అంతా గలీజ్ దందా నడుస్తోంది. ఓ కస్టమర్ వచ్చినప్పుడు అతనికి సంబంధించిన ఆధార్ కార్డుతో పాటుగా ఒక రిజిష్టార్‌ను సైతం మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు స్పా సెంటర్లలో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేయాలి. కానీ గుట్టు చప్పుడు కాకుండా జనావాసాలు ఎక్కువగా ఉండే అపార్ట్‌మెంట్లను ఎంచుకుని అందులో స్పా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు నిర్వహకులు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి అమ్మాయిలను ఉద్యోగం పేరిట క్రాస్ మసాజ్ లేదా వ్యభిచార కూపంలోకి నెడుతున్నారు. దీంతో చేసేది ఏమీ లేక చాలామంది యువతలు ఇందులో నుండి బయటపడలేక




పోతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగర టాస్క్ ఫోర్స్ స్పా సెంటర్ల ముసుగులో నడుస్తున్న గలీజ్ దందాలపై దృష్టి పెట్టారు.. వరుస దాడులు నిర్వహించవు నిర్వాహకుల పనిపట్టి యువతులను రెస్క్యూ చేస్తున్నారు. గురువారం సిరిపురంలో మినీ థాయ్ స్పా సెంటర్ అప్ఐ దాడి చేసి నిర్వహకుడ్ని ,విటుడిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే తాజాగా శుక్రవారం కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఓ స్పా సెంటర్ పై దాడి చేసారు. ద్వారక నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్వారకా నగర్ ఫస్ట్ లైన్ లో ఉన్న లావిస్ స్పా సెంటర్ లో గుట్టు చప్పుడు కాకుండా స్పా పేరుతో క్రాస్ మసాజ్ చేయిస్తున్నారని పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు నేతృత్వంలోని సిటిఎఫ్ బృందం శుక్రవారం ఆ స్పా సెంటర్ పై దాడి చేసారు .. ఈ మేరకు క్రాస్ మసాజ్ చేయిస్తున్న నిర్వాహకుడు శివ కిషోర్ ను ఇద్దరు విటులను అదుపులోకి తీసుకొన్నారు. అలాగే నలుగురు యువతులను గుర్తించి వారిని రెస్క్యూ హోంకు తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను ద్వారకా పోలీసులకు అప్పగించారు

## 21మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త**

జిల్లా పరిధిలో ఐదు రోజులుగా ఐరిష్ హాజరు వేయని ఇరవై ఒకటి మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. వీరిలో ప్రదానోపాద్యాయులు, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఇటీవల ఉపాధ్యాయులు, అధికారులు, మరియు సిబ్బంది హాజరు, సమయపాలన, విధి నిర్వహణ, బోదన, క్రమశిక్షణ, లక్ష్యసాదన, పాఠశాలల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర అంశాలపై శ్రద్ధ పెట్టి, కుణ్ణంగా పరిశీలన చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, నూతన విద్యా సంవత్సరం, పాఠశాలల ప్రారంభం, విద్యార్థుల నమోదులు, మెగా పేరెంట్స్ డే వేడుకల నిర్వహణ తదితర కారణాల రీత్యా ఇంతవరకు కాస్త వేచి చూచే ధోరణి లో వ్యవహరించామన్నారు. జిల్లాలో పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, సమయపాలన, విద్యాబోధన, లక్ష్యసాధన దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. ఇక ప్రతీ ఒక్కరూ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే తప్పనిసరిగా రెండు పూటలా నిర్దేశించిన సమయంలో ఐరిష్ హాజరు వేయాల్సిందేనన్నారు. లేని పక్షంలో వారిపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తొలిచర్యగా ఐదు రోజుల పాటు ఐరిష్ హాజరు నమోదు చేయని ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టామన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా, సరైన కారణం లేకుండా విధులు నిర్వహిస్తున్న స్థానంలో సమయానికి ఐరిష్‌హాజరు వేయని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి, శక్తి వంచన లేకుండా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

## 600 కుటుంబాల మంచి నీటి సమస్యను తీర్చాలని కలెక్టర్‌కు అర్జీ

**రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త**



దూసరపాము గ్రామంలో 600 కుటుంబాల త్రాగునీటి సమస్యను తీర్చాలని జిల్లాకలెక్టర్ కు అర్జీని ఇచ్చినట్లు సర్పంచ్ చీడి శివ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో 1933 సం. ప్రజలు దాహార్తికి మంచినీటి బావిని ఏర్పాటు చేయడం జరిగిందని, నేటికీ ఆ బావి సమీపంలో గల 600 కుటుంబాలవారు నీటిని వినియోగిస్తున్నారని సర్పంచ్ చీడి శివ కలెక్టర్ కు తెలిపారు. ఆబావి ప్రక్కనే ఉన్న కోనేరు నీరు బయటకు వెళ్ళడానికి దారి లేక బావిలోకి ఇంకిపోవడం వల్ల నీరు కలుషితం అవుతుందన్నారు. కోనేటి నీరు బయటకు వెళ్లే ఏర్పాటు చేసి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ చీడి శివ కలెక్టర్ ను కోరారు.. సంభంధిత అధికారులకు కలెక్టర్ పరిశీలించి త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని ఆదేశించిన్నట్లు సర్పంచ్ చీడి శివ అన్నారు.

## గవర్నర్‌కు వార్షిక ప్రగతి నివేదిక సమర్పించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

**పాడేరు,జూలై18, ప్రభాతవార్త**




రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కమిషన్ వార్షిక ప్రగతి నివేదికను శుక్రవారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు. గిరిజనులకు మెరుగైన విద్య,వైద్యం,జీవన స్థితి గతులు కల్పించేందుకు కమిషన్ చిత్తశుద్ధితో కృషి చేసిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఈ సందర్భంగా గవర్నర్ కు తెలిపారు. కమిషన్ చేపట్టిక కార్యక్రమాలు, ప్రభుత్వానికి చేసిన సూచనలతో పాటు గిరిజనుల స్థితిగతులు, చేపట్టాల్సిన చర్యలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు. కమిషన్ చైర్మన్‌గా రాష్ట్రంలో ని ఏజన్సీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందనీ,ఆయా సందర్భాలలో కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలు, వినతి పత్రాల రూపంలో గిరిజనులు పేర్కొన్న అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆయా సమస్య ల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలలో భాగంగా వివిధ జిల్లా కలెక్టర్లతో సమావేశమై,ఆయా జిల్లా లలో గిరిజనుల స్థిగతులను సమీక్షించి ,తీసుకోవాల్సిన చర్యలు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు , కొన్ని ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ముందుంచడం జరిగిందని చైర్మన్ శంకరరావు గవర్నర్ కు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుతూ,వారి సహజ జీవన శైలిలో జీవించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు. గిరిజనుల జీవితాలతో మమేకమై పనిచేసేందుకు కమిషన్ కు సహకరించినవారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కమిషన్ చైర్మన్ గా చైర్మన్ డాక్టర్ శంకరరావు తీసుకున్న చర్యలను గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సందర్భంగా అభినందించినట్టు కమీషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు పేర్కొన్నారు.

## రాజకీయ మేధావి ఎంవీవి ఘనంగా 18వ వర్ధంతి..

### - మహిళలకు చీరలు పంపిణీ

**కొయ్యూరు, జూలై 18, ప్రభాతవార్త**



అపర రాజకీయ మేధావి, మృదు స్వభావి, దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం వి వి అంటూ పలువురు వ్యక్తులు అభివర్ణించారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరులో దివంగత మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత ఎం వివి సత్యనారాయణ 18వ వర్ధంతి వేడుకలను ఆయన తనయుడు జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అటు పార్టీకి, ఇటు ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ, ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ, పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం వివి సత్యనారాయణ అంటూ కొనియాడారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కొర్రు రామమూర్తి, అనిశెట్టి చిరంజీవి, అప్పన ఆనంద్, ఉండా నాగేశ్వరరావు, కాకూరు చంద్రరావు, మొట్టడం అశోక్, మొట్టడం రాజశేఖర్, కొట్టేడి భాస్కరరావు, మేడిబోయిన చక్రారావు, రాజు, మాజీ ఎంపీటీసీ బి శివరామరాజు, కిమిడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీ మీడియా పట్ల అప్రమత్తత అవసరం

### - రాష్ట జాయింట్ డైరెక్టర్ డి. ప్రసన్న వెల్లడి

**కొయ్యూరు జూలై 18 ప్రభాతవార్త**




సికిల్ సెల్ ఎనీమియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సికిల్ సెల్ ఎనీ మియా నియంత్రణ రాష్ట్ర డైరెక్టర్ డి. ప్రసన్న కోరారు. శుక్రవారం మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె మండలంలోని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి గ్రస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో 2135 మంది సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులు ఉన్నట్టు ఆమె వివరించారు. ఇంకా 1,50,000 మందికి ఇంకా పరీక్షలు చేయాల్సి ఉందన్నారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారికి ఆషాడ మాసం సారె

**అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త**



శ్రీ హరి సేన సమితి చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా లోక కల్యాణార్థం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయం కి చతుర్మాసా దీక్ష లో భాగంగా శుక్రవారం సారె ఊరేగింపు నిర్వహించారు. సమితి తరుపున అమ్మవారికి పూలు, అరటి గెలలు, వివిధ రకాలు స్వీట్స్, పళ్ళు తో మహిళలు ఊరేగింపు నిర్వహించారు. శ్రీహరి సేన సేవాసమితి అధ్యక్షురాలు దాడి రాజేశ్వరి ఆధ్వర్యంలో అనకాపల్లి, తోటాడ, శిరసపల్లి, తోటకూర పాలెం, చిట్టయ్య పాలెం, కొండకర్ల, దుత్తూరు, తాడి, మూలపేట, తుమ్మపాల మరియు ఇతర గ్రామాల నుండి సుమారు 150 మంది శ్రీ హరి సేన సభ్యులు అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమం లో అన్నివిధాలా సహకరించిన దేవాలయ చైర్మన్ నాగబాబు, ఈవో మరియు కమిటీ వారికి, దేవాలయ సిబ్బంది కి మా సమితి తరుపున రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సునీత, వేణు, సీత, నాగలక్ష్మి, సత్యవతి, లత, వనిత, సుజాత, వెంకట రత్నం, గంగాదేవి గ్రూప్ ల సభ్యులు పాల్గొని విజయవంతం చేసారు.

## నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి కరణం ధర్మశ్రీ

**రాంబిల్లి, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామంలో ఉన్న నివాసంలో ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ విలేకరుల సమావేశం నిర్వహించారు, విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు మెరుగైన వసతి ఉపాధి కల్పించాలని, పరిశ్రమల కోసం రైతుల నుంచి భూములు బలవంతంగా లాగేసుకోవాలని ప్రయత్నించడం కాకుండా మార్కెట్ ధర పరిగణలోకి తీసుకొని పరిహారం చెల్లించాలని అన్నారు, ప్రత్యేక ఆర్థిక మండలి ( ఎస్ ఈ జెడ్) ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిలో పది శాతం గ్రీన్ బెల్ట్ కోసం కేటాయించాలని అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చర్యలు తీసుకున్నారు, ఆ తరువాత 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వంలో కూడా సీఎం జగన్మోహన్ రెడ్డి అదే విధానం కొనసాగించారని తెలిపారు, భూసేకరణ జరిగే గ్రామాల్లో ముందుగా గ్రామ సభలో ఏర్పాటు చేసి ప్రజలు మనోభావాలను తెలుసుకొని అందుకు తగ్గట్టుగా ముందుకు వెళ్లాలన్నారు, దిబ్బపాలెం సేజ్లో ఉన్న ప్రజలు కాలుష్యం బారిన పడకుండా పెంచిన గ్రీన్ బెల్ట్ స్థలాలను నిర్వాసితులకు పునరావాసానికి ఇచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆరోపించారు, నక్కపల్లి సమీపంలో పరిశ్రమల కోసం నేషనల్ హైవే ప్రక్కన ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చూస్తుందని చెప్పారు, పరిశ్రమలతో జాతీయ రహదారి కలుషితం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, గాజువాక నుండి ఎలమంచిలి వరకు, అనకాపల్లి నుండి పూడిమడక వరకు రహదారులను వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే ఆరు వరసల విస్తరణకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న జిల్లాలను దృష్టిలో పెట్టుకొని ఆ రెండు రహదారులు విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కరణం ధర్మశ్రీ మీడియా సమావేశంలో కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నక్కపల్లి ,ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదానికి గురై కాకినాడ జిల్లా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సన్నీ బాబు తెలిపారు. మండలంలోని న్యాయంపూడి గ్రామానికి చెందిన చెవ్వేటి నాగేశ్వరరావు (45) సోమవారం వెదుళ్ళ పాలెం జంక్షన్ వద్ద రోడ్డు భోజనం చేసేందుకు దాటుతుండగా ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు గాయపడిన నాగేశ్వరావు కాకినాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు.



# శ్రీ సంపత్ వినాయక స్వామిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయక స్వామిని శ్రీయుత డా.వి.నారాయణ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్, 10 మంది సీనియర్ అంతరిక్ష పరిశోధకులు ఉదయం 6.30గం.లకు దేవాలయంనకు విచ్చేసియున్నారు. వారిని దేవస్థానం తరుపున మంగళవాయిద్యాలతో వేద పండితుల మంత్రాలతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అష్టోత్తర నామ అర్చనలు నిర్వహించుట జరిగినది.

పూజ అనంతరం మండపంలో వేద ఆశీర్వాదాలు అందజేసి శ్రీ స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలు, శ్రీ స్వామి వారి అలంకరణఫోటో అందజేయుట జరిగినది.

# అప్పన్న సన్నిధిలో గోవా గవర్నర్

## టీడీపీకి రాజీనామా చేస్తూ కంట తడి పెట్టుకున్న అశోక్ గజపతి రాజు





సింహాచలం, జులై 19, ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి తొలిసారి గవర్నర్‌గా హెూదాలో స్వామివారిని దర్శించుకున్న ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు కు దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు నాదస్వర వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం అనంతరం బెడ మండపమును ప్రదక్షణం చేసికొని స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ఈవో వేంద్ర త్రినాధరావు శేష వస్త్రంతో దంపతులను సత్కరించి, స్వామివారి జ్ఞాపికలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అశోక్ గజపతి రాజు విలేకరులతో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరాన్ని కాపాడుతానని గోవా రాష్ట్రానికి నియమతులైన విజయనగర సంస్థానా దీశలు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. 1978 రాజకీయనారాగేట్రాము నుండి గవర్నర్ పదవి వరించిన వరకు తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. సింహాద్రి అప్పన్న అన్ని వేళలా తోడున్నాడంటూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆలయ చైర్మన్ హెూదాను తాను ఎప్పుడు కోరుకోలేదని తండ్రి,సోదరుడు మరణం నేపథ్యంలో చేపట్టాల్సిన వచ్చిన పరిస్థితులను నెమరువేసుకుంటూ అశోక్ గజపతిరాజు భావోద్వేగానికి లోనయ్యారు. టిడిపి పార్టీకి రాజీనామా చేయడం బాధాకరం అయనప్పటికి రాజ్యాంగ అనుసరించి నడుచుకోవాల్సిన బాధ్యతను అని గుర్తు చేశారు. ఉన్నతమైన పదవిలో నియమించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సింహాచలం దేవస్థానంలో 8వ పేజీలో

# మొట్టమొదటి స్వదేశీ డైవింగ్ సపోర్ట్ వెసెల్

# ఐఎంఎస్ నిస్తార్




ఐఎంఎస్ నిస్తార్ నౌకను జాతికి అంకితం చేసిన సంజయ్ సేథ్ -రెస్క్యూ ఆపరేషన్‌లను చేపట్టడానికి ఈ నౌక రూపొందించబడింది..

8లో

# ఆశావహ జిల్లాల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తాం

## ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లా -కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ -ఏ.ఎస్.ఆర్., మన్యం జిల్లాల కలెక్టర్లతో విశాఖలో సమీక్ష



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త

ఆశావహ జిల్లాల(ఏస్పిరేషనల్ జిల్లాలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా వుంటుందని కేంద్ర ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హెూదా), సాంస్కృతిక శాఖ సహాయమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ చెప్పారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై తనకు నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా జిల్లాలకు నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిపై అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌లు ఏ.ఎస్.దినేష్ కుమార్, ఏ.శ్యాంప్రసాద్‌లు చేసిన ప్రజంటేషన్ పట్ల సంతృప్తి వ్యక్తంచేస్తూ వివిధ కార్యక్రమాల అమలులో వుండే లోటుపాట్లను సరిదిద్దుకొని ఆయా జిల్లాలు రానున్న రోజుల్లో ఇదే స్థాయిలో ప్రగతిపథంలో ముందకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమంలో భాగంగా నీతి ఆయోగ్ గుర్తించిన ఏ.ఎస్.ఆర్., పార్వతీపురం మన్యం జిల్లాలు విద్య, ఆరోగ్య, వ్యవసాయ, మౌళిక వసతులు, ఆర్థిక అభివృద్ధి తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ శుక్రవారం విశాఖపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ అంశాల్లో 49 ముఖ్య పనితీరు సూచికల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని రెండు జిల్లాల కలెక్టర్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నీతిఆయోగ్ జిల్లాలకు కేటాయించిన నిధుల వినియోగంపై కూడా వారు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ జిల్లాల్లో ఆయా రంగాల్లో మెరుగుదలకు చేపట్టనున్న కార్యక్రమాలను పేర్కొన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అవసరాలను, అభివృద్ధిలో నిధుల 8వ పేజీలో

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నర్సీపట్నం మున్సిపాలిటీకి ఓడీఎఫ్ ప్లస్ గుర్తింపు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం

నర్సీపట్నం, జూలై 18, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్-2024-25 ఫలితాల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ ఓడీఎఫ్ ప్లస్ గుర్తింపు పొందిన సందర్భంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మున్సిపల్ యంత్రాంగాన్ని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మాట్లాడుతూ "ఇది నర్సీపట్నం మున్సిపాలిటీ అధికారుల సమిష్టి కృషికి, ప్రజల సహకారానికి ఫలితంగా సాధ్యమైంది. గత ఐదేళ్లలో స్వచ్ఛత విషయంలో కాస్త వెనుకబడిన 8వ పేజీలో



# రెండు కీలక నిర్ణయాలు తీసుకున్న వీఎంఆర్డీయే



8లో

# పార్కులు, పచ్చదనం, లంగ్ స్పేస్‌లు ఎక్కడా..!?

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

పార్కులు, పచ్చదనం, లంగ్ స్పేస్ లకు స్థలాలు కేటాయించలేదు.. చెరువుల మీదుగా రహదారులు.. కనిపించని పార్కింగ్ స్థలాల ఏర్పాటు .. సాధ్యం కానీ రహదారుల విస్తరణ ..ప్రైవేటు స్థలాలను తీసుకొని 100 నుంచి 200 అడుగుల వరకు రహదారుల విస్తరణ ..వుడా లేఅవుట్ల మీదుగా రహదారులు..ఒకటా ,రెండా మాస్టర్ ప్లాన్ - 2041 పై వెల్లువెత్తిన అనేక అభ్యంతరాలు.. రాబోయే ఇరవై ఏళ్లను 8వ పేజీలో



చెరువుల మీదుగా రహదారులా..! -రహదారుల విస్తరణతో వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బ తింటుంది -సంస్థకు చెడ్డపేరు వచ్చేలా మాస్టర్ ప్లాన్ రూపొందించవద్దు -మాస్టర్ ప్లాన్ -2041పై వెల్లువెత్తిన అభ్యంతరాలు

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్ నిర్మాణం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాత వార్త :

విశాఖ విఎంఆర్‌డిఏ పార్క్‌లో విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో శాప్ సహకారం తో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్ నిర్మాణం చేపడుతున్నామని వీఎం ఆర్డీయే చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం విఎంఆర్‌డిఏ పార్క్ ఆవరణలో స్కేటింగ్ రింక్ నిర్మాణ ప్రాంతాన్ని అధికారులతో కలిసి వీరిద్దరూ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, 8వ పేజీలో



ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు వేదిక కానున్న విశాఖ -విఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవి నాయుడు

# రాష్ట్రంలో స్వార్థ పూరిత ప్రతిపక్షం ఉండడం దురదృష్టం

## మంత్రి కొలుసు పార్థసారథి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త

తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని, ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరం అని మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంశాన్ని, పోలవరం నీటిపారుదల ప్రాజెక్టులు, తప్పిదాలు, దృష్టిమల్చుడానికి జగన్ విషం చిమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వం మీద విమర్శలు చేసి అబద్దాలే 8వ పేజీలో



## అశోక్ గజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన మళ్ళ సురేంద్ర, పివిఎన్ మాధవ్



విశాఖపట్నం, జూలై18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లు విజయనగరం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుని విజయనగరం శాసనసభ్యులు అతిథి గజపతిని మర్యాదపూర్వకంగా కలుసుకొని గోవా గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసారు. అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మళ్ళ సురేంద్ర అశోక్ గజపతి రాజుతో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మీ సమయాన్ని బట్టి అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పొలిమేర ఆనంద్ కుమార్, కర్రీ సుబ్రహ్మణ్యం, ఎస్ భానుచందర్, జొన్నాడ సురేష్, గురుమూర్తి, కర్రి మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనను బేరీజు వేసి చూడండి

### అయిదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు పెన్షన్లుగా ఇవ్వమన్నాం -గిడిజాల సభలో మంత్రి నిమ్మల రామానాయుడు



విశాఖపట్నం, జూలై18, ప్రభాతవార్త

కూటమి వైసీపీ ప్రభుత్వాల మొదటి ఏడాది పాలనను చేరీజు వేసుకుని చూడాలని జలవనరు ల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ప్రజలను కోరారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆనంద పురం మండలం గిడిజాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే కూటమి ప్రభుత్వం పెన్షన్‌ను వెయ్యి రూపాయలు పెంచగా వైసీపీ రూ. 250 మాత్రమే పెంచిందని గుర్తు చేశారు. రూ.3వేలుగా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను ఏకంగా రూ.6వేలు చేశామని జగన్ ప్రభుత్వం పైసా కూడా పెంచలేదన్నారు. నెలకు రూ. 3వేల కోట్లు చొప్పున అయిదేళ్లలో రూ. 1.80లక్షల కోట్లు కేవలం పెన్షన్ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ.20వేల చొప్పున భృతి ఇచ్చామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేయడం ద్వారా 67లక్షల మందికి లబ్ది చేకూర్చామని చెప్పారు. లోటు బడ్జెట్ ఉన్నప్రతిటికీ సంక్షేమాన్ని అభివృద్ధిని సమర్ధంగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. మండలంలోని జగమ్మగెడ్డ రిజర్వాయర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చెప్పిన ప్రతీ హామీ అమలు చేస్తున్న కారణంగానే ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లగలుగు తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనబడుతోందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నియంతలా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను వేధింపులకు గురిచేయడం వల్ల ఘెఅరమైన ఫలితాలు చవిచూడాల్సి వచ్చిందన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం గురించి మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కరపత్రాలు పంచి వివరించారు ఈకార్యక్రమంలో కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబాస్ తాత్రాజు అప్పారావు బి ఆర్ బి నాయుడు, అనిల్ ప్రసాద్ గంటా నూకరాజు, శ్రీకాంత్ రాజు, లొడగల అప్పారావు పివి నరసింహం, బలిరెడ్డి మల్లికార్జునరావు, మంగాదేవి, కోరాడ వైకుంఠం, ఎర్ర రాజు, కురుమిన లీలావతి, గండ్రెడ్డి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో స్వచ్ఛ అవార్డు స్వీకరించి విశాఖకు చేరుకున్న నగర మేయర్

### నగర మేయర్‌కు ఘన స్వాగతం పలికిన జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు గానూ మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థకు సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పురస్కారాన్ని ఢిల్లీలో స్వీకరించి నేడు జీవీఎంసీకి విచ్చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో జీవీఎంసీ ప్రథమ స్థానం అవార్డును పొందిందని, విశాఖ నగరానికి ఒక మంచి గౌరవం అని, అందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, మరీ ముఖ్యంగా ప్రజల సహకార సమిష్టి కృషితోనే ఈ అవార్డు జీవీఎంసీకి దక్కిందని తెలిపారు. ఇదే కృషితో 2025 స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశంలోనే ప్రథమ స్థానం సాధనకు మరింత కృషి చేయాలని అధికారులకు, ఉద్యోగులకు నగర మేయర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ ఘన స్వాగత కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి ఈఎన్‌వి సురేష్ కుమార్, డిసిఆర్ ఎస్ శ్రీనివాస్,. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ, ఇతర జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడిపై కత్తితో దాడి, గంజాయి కేసులో రౌడీ షీటర్ సాయి అరెస్ట్


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



స్నేహితుడిపై కత్తితో దాడి చేసి పారిపోవడంతో పాటు గంజాయితో సదరు రౌడీ షీటర్ సాయి పట్టు పడడంతో పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ నగల్లు సాయి (28) కంచరపాలెం చాకలి గడ్డ ప్రాంతానికి చెందిన స్నేహితుడు గోశాల మూర్తి (29) ఇద్దరు కలిసి గురువారం సాయంత్రం స్థానిక రామ్మూర్తి పంతులుపేట రైల్వే ట్రాక్ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో విజిలెన్స్ పోలీసింగ్ చేస్తున్న పోలీసులు గుర్తించి సాయి రౌడీ షీటర్‌గా గమనించి మందలించి పంపించి వేశారు. తర్వాత రాత్రి మరల వారిద్దరూ అక్కడికి చేరుకొని మద్యం సేవించారు. ఈ తరుణంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో సాయి చిన్నపాటి కత్తెరతో మూర్తిపై దాడి చేసి పారిపోయాడు. దీంతో స్థానికులు 112 కి ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలానికి నైట్ రౌండ్స్‌లో ఉన్న సిఐ రవికుమార్, సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. గాయపడ్డ మూర్తిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి సాయి పెందుర్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడి పోలీసులను సిఐ రవికుమార్ అలర్ట్ చేశారు. దీంతో పెందుర్తి పోలీసులు కంచరపాలెం పోలీసులకు కలిసి వెతకగా సాయి వద్ద కేజీల గంజాయితో సాయి పోలీసులకు దొరికాడు. దీంతో పెందుర్తి పోలీసులు సాయిపై గంజాయి కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. ఈ తరుణంలో కంచరపాలెం పోలీసులు కూడా సాయిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. రౌడీ షీటర్లు బుద్ధిగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూశాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని కంచరపాలెం సిఐ రవికుమార్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేశారు.

## గెట్ క్వాంటిఫైడ్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ శంకబ్రత బాగ్చి

( విశాఖ క్రైమ్ - (ప్రభాతవార్త)



విశాఖలోని సిరిపురం, దత్ ఐస్ ల్యాండ్ భవన సముదాయంలో గెట్ క్వాంటిఫైడ్ కార్యాలయాన్ని నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతను ప్రసంగిస్తూ గెట్ క్వాంటిఫైడ్ లాంటి క్లినికల్ న్యూట్రిషన్ సంస్థలు తమ వంతు బాధ్యతగా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచాలి అని అన్నారు.ప్రజలు ఆరోగ్యంగా జీవించడాని కి కొన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేసి తినే ఆహారం పట్ల, ఆరోగ్యం పట్ల అవగాహన పెంచి ఆరోగ్య సమాజానికి బాటలు వెయ్యాలి అని సూచించారు, గెట్ క్వాంటిఫైడ్ లాంటి సంస్థ ప్రారంభం ప్రజలకు చాలా ఉపయోగా పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గెట్ క్వాంటిఫైడ్ సీఈఓ. చాపా సాయి కిరణ్, మార్కెటింగ్ డైరెక్టర్ ముఖేష్, ఇంకా అనేక మంది సామాజిక రాజకీయ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.తమ వేలాది మంది క్లెయింట్స్‌ని ను ఆరోగ్య జీవన విధానం లోకి నడిపించడం తమ లక్ష్యం అని సాయి కిరణ్ అన్నారు. నగర పోలీస్ కమిషనర్‌కి సత్కారించారు. గెట్ క్వాంటిఫైడ్ డైరెక్టర్లను, సంప్రదాయ బద్ధంగా జరిగిన పూజా కార్యక్రమంతో గెట్ క్వాంటిఫైడ్ కార్యాలయం ప్రారంభోత్సవం అత్యంత అట్టహాసంగా జరిగింది. సీఈఓ సాయి కిరణ్ కి ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.

## రాష్ట్రంలో స్వార్థ పూరిత ప్రతిపక్షం

7వ తరువాయి ..

పునాదిగా చేసుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు. జగన్ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఆ ప్రయోజనాలు పొందేలా చేస్తామని చెప్పారు. జగన్ బాధ్యతగల రాజకీయ నాయకుడిలా పనిచేయాలని, కానీ రప్పా రప్పా నరికేస్తాం. పొడి చేస్తాం అంటున్నారని అన్నారు. పోలీసులను సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తూ పోలీసులను కించపరిచేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారులకు అండగా ఉంటుందని, పోలీసులు నిర్భయంగా తమ విధులను నిర్వహించవచ్చని భరోసా ఇచ్చారు. జగన్ ...మీడియాను టిష్యూ పేపర్లా వాడుకుంటున్నారని అన్నారు. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉండో అంతా గమనిస్తున్నారు. జగన్‌కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదని, ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టుబడుదారులు ఎవరు రాకూడదు అని ఇలా చేస్తున్నారని అన్నారు. ఈ విద్వేష ప్రసంగాలను ప్రజలు గమనిస్తున్నారని, జగన్ రౌడీలను అసభ్యాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.

## అప్పన్న సన్నిధిలో గోవా గవర్నర్

7వ తరువాయి ..

ఎన్నడూ లేని విధంగా స్వాగతం లభించడాన్ని ఆయన ఆనంద వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవన ప్రయాణం లో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. సింహాద్రినాథుని దర్శనానంతరం ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆయన పార్టీ అధికార పత్రాలపై సంతకం చేశారు. తాము ఏ పనిని తలపెట్టిన సింహాద్రినాథుని ఆశీస్సులతో చేస్తామని అందుకే ఇక్కడ నుండే పార్టీ రాజీనామా చేస్తున్నామని అన్నారు. ఆలయ చైర్మన్ గా పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మా తల్లిదండ్రులు నా తలనీలలో స్వామి వారి దగ్గర తీయించారు. మా పూర్వీకులు వంద సంవత్సరాలు నుంచి స్వామివారికి సేవ చేస్తున్నారు అని మనిషికి ఎప్పుడు గర్వం అనేది ఉండకూడదు అని అన్నారు. భగవంతుడు ఆశీస్సులు తో రాజ్యాంగబద్ధమైన పదవిని స్వీకరిస్తున్నాను. 1978 తొలిసారి ఎమ్మెల్యే గెలిచినప్పుడు స్వామివారిని దర్శించుకుని అసెంబ్లీకి వెళ్లాను అని, నేడు రాజ్యాంగం బద్ధమైన పదవి రావడంతో తొలిసారిగా స్వామివారిని దర్శించుకొని వెళుతున్నాను అని అన్నారు.

## రెండు కీలక నిర్ణయాలు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త

ఇటీవల వీఎంఆర్డీయే అథారిటీ సమావేశంలో తీసుకున్న రెండు కీలకమైన నిర్ణయాలపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వీఎంఆర్డీఏ పార్క్ నందు నిర్మించ తలపెట్టిన స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మాణం అదేవిధంగా రుషికొండ వద్ద ప్రతిపాదిత వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి తీసుకొన్న నిర్ణయాలకు అనుగుణంగా చేపట్టవలసిన చర్యలపై సాప్ చైర్మన్ రవినాయుడు తో కలిసి చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తన ఛాంబర్లో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పై రెండు పనులకు అతి త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని ఇరువురు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. విశాఖ పట్నాన్ని క్రీడా రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు కృషి చేస్తామని ఇరువురు తెలిపారు. సాప్ డైరెక్టర్లు పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, ఎండీ రమేష్ కుమార్, వీఎంఆర్డీయే ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు , కార్యనిర్వహక ఇంజనీర్లు మధుసూదన్ రావు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ..

7వ తరువాయి ..

శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇక్కడ వీఎంఆర్డీయే నిధులతో రింక్ ను నిర్మించటం జరుగుతోందని, 2027లో జరగనున్న ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకి విశాఖ వేదిక కానుందని పేర్కొన్నారు. విశాఖ ను క్రీడా విభాగంలో అభివృద్ధి కోసం వీఎంఆర్డీయే, శాప్ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్కేటింగ్ రింక్ నిర్మాణానికి పలు సూచనలు చేశారు. అనంతరం స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవి నాయుడుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పి బి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు, ఎం డి రమేష్ కుమార్, జగదీశ్వరీ, వీఎంఆర్డీయే ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆశావహ జిల్లాల అభివృద్ధికి ..

7వ తరువాయి ..

పరంగా ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏ.ఎస్.ఆర్.జిల్లాను పూర్తిగా సేంద్రీయ ఉత్పత్తుల జిల్లాగా రూపొందించాలని భావిస్తున్నామని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. జిల్లాలో తయారయ్యే వ్యవసాయ, ఉద్యాన సంబంధ ఉత్పత్తులన్నింటికీ ఒకే బ్రాండ్ ఏర్పాటుచేసి ఆయా ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని పాఠశాలల్లో క్రీడాభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఆయా స్కూళ్లలో విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఒక్కో పాఠశాలను ఒక్కో క్రీడాంశంలో శిక్షణకు ఎంపికచేసి శిక్షణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనికి అవసరమైన నిధులను నీతిఆయోగ్ ద్వారా ఏస్పిరేషనల్ జిల్లాల కార్యక్రమం కింద మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుత తరం గిరిజన విద్యార్థులు కనీసం ఇంటర్మీడియెట్ స్థాయి వరకు విద్యను పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.ఎస్.ఆర్. జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. కేవలం చెక్ డ్యాంలపైనే ఆధారపడి పంటలు పండించే పరిస్థితి వుందన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతోనే ప్రస్తుతం చెక్‌డ్యాంల మరమ్మత్తులు, కొత్త చెక్‌డ్యాంల నిర్మాణం చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏదైనా పథకం కింద చెక్‌డ్యాంల మరమ్మత్తులు, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేనట్లయితే చెక్‌డ్యాంల నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. దీనిని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా కమ్యూనికేషన్ల వ్యవస్థ మెరుగుపరచడంలో భాగంగా 1591 మొబైల్ టవర్లు మంజూరుకాగా వీటిలో 1456 టవర్లను ఇప్పటికే ఏర్పాటుచేసి 1267 టవర్లను రేడియేట్ చేయడం జరిగిందన్నారు. పార్వతీపురం- మన్యం జిల్లా వైద్య, ఆరోగ్య, విద్యా, వ్యవసాయ రంగాల్లో సాధించిన ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. పారిశ్రామికాభివృద్ధిలో జిల్లా వెనుకబడి వుందని, జిల్లాలో సూక్ష్మస్థాయి పరిశ్రమలు మినహా మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏవీ లేవన్నారు. దీనిని అధిగమించేందుకు సాంకేతిక విద్య అవకాశాలు పెంపొందించేలా ఐ.టి.ఐ.లు, సాంకేతిక విద్యా సంస్థలు అధికంగా ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లాలో కేవలం 15 కిలోమీటర్లు మాత్రమే జాతీయ రహదారులు వున్నాయని, అందువల్ల కొన్ని రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్పుచేసి అభివృద్ధి చేయాలని కోరారు. పార్వతీపురంలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. జిల్లాలో పర్యాటక వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత విద్యా సంస్థలు లేవని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యావకాశాలు పెంపొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏకలవ్య, కెజిబివి, కేంద్రీయ విద్యాలయ వంటి సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో వైద్య నిపుణులు కూడా అందుబాటులో లేరని, అందువల్ల ఏ అవసరం వచ్చిన విశాఖకు వెళ్లాల్సి వస్తోందని, నీతిఆయోగ్ ద్వారా జిల్లా కేంద్రంలో ఆధునిక వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఏ.ఎస్.ఆర్. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, రంపచోడవరం పి.ఓ. కె.సింహాచలం, చింతూరు పి.ఓ. అపూర్వ భరత్, ట్రైనీ సహాయ కలెక్టర్ సాహిత్, పార్వతీపురం పి.ఓ. శ్రీవాత్సవ, రెండు జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్‌ను కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్ పరిశీలించారు. ఏ.ఎస్.ఆర్ కలెక్టర్ దినేష్ కుమార్ ఆయనకు అరకు కాఫీ ప్రత్యేకతలను, ఈ ఉత్పత్తి మార్కెటింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. కేంద్ర మంత్రికి అరకు కాఫీ ప్యాకెట్‌తో పాటు చింతూరు ఏజెన్సీ ప్రాంతంలోని కూనవరం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళలు చేతితో రూపొందించిన పట్టు చీరను బహూకరించారు. టస్సార్ సిల్క్ గా ఈ పట్టుకు గల ప్రత్యేకతను, ఈ చీర తయారీ విధానాన్ని చింతూరు ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కేంద్ర మంత్రికి వివరించారు. దీనికి మంత్రి ప్రశంసలు అందిస్తూ వాటిని ప్రోత్సహిస్తున్న అధికారులను అభినందించారు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ కూడా కేంద్రమంత్రికి జ్ఞాపికలు బహూకరించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నర్సీపట్నం..

7వ తరువాయి ..

మున్సిపాలిటీ, గత సంవత్సరం నుంచి మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కృషితో జాతీయ స్థాయిలో 553వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్ సాధించడం ఆనందదాయకం," అని పేర్కొన్నారు. అలాగే, "ఇప్పటి నుంచే మరింత చురుకుదనంతో పని చేస్తే వచ్చే ఏడాది నర్సీపట్నం మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయిలో టాప్-10లోకి చేర్చవచ్చు" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు సాధనలో భాగస్వాములైన నర్సీపట్నం ప్రజలకు, మున్సిపల్ కమిషనర్‌కు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పార్కులు, పచ్చదనం, లంగ్ స్పేస్‌లు ఎక్కడా..!?

7వ తరువాయి ..

దృష్టిలో ఉంచుకొని వైసీపీ ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్-2041 తప్పుల తడకలా తయారవడంతో వాటిని సవరించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. దీంతో విఎంఆర్డిఏ రూపొందించిన బృహత్ ప్రణాళిక - 2041 పై సలహాలు, సూచనల స్వీకరణ కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టగా పెద్ద ఎత్తున నగర వాసులు, ప్రజా ప్రతినిధుల నుండి మాస్టర్ ప్లాన్ పై పలు అబీయాత్రలు వ్యక్తం అయ్యాయి..

### మాస్టర్ ప్లాన్ - 2041 పై వెల్లువెత్తిన అభ్యంతరాలు ఇవే

నగరంలో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని వీఎంఆర్డీఏ సిరిపురం జంక్షన్ లో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం నిర్మించిందని, మాస్టర్ ప్లాన్లో మాత్రం ఎక్కడా పార్కింగ్ ఏరియాను మార్కింగ్ చేయలేదనీ పలువురు ప్రస్తావించారు. మాస్టర్ ప్లాన్ అంటూ ప్రైవేటు స్థలాలను తీసుకొని 100 నుంచి 200 అడుగుల వరకు రహదారులను విస్తరిస్తున్నారని, కానీ క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యతారాహిత్యం వల్ల ఆ రోడ్లను వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు పెట్టుకుంటున్నారని, వాహనాల రాకపోకలకు పాత రహదారే మిగులుతున్నదని ఇంకొందరు ఆరోపించారు. సింహాచలం రైల్వేస్టేషన్, బాజీ జంక్షన్, కాకాని నగర్, విమానాశ్రయం తదితర ప్రాంతాల్లో 30నుంచి 40 అడుగుల రహదారులు ఉన్నాయని, వాటిని విస్తరించాలనే ప్రతిపాదన పెట్టకపోతే రైల్వే అధికారులు భూములు ఇవ్వరని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో అవసరమైన రహదారులను చూపించాలని ఎమ్మెల్యే గణబాబు కోరారు. అనకాపల్లి నుంచి విశాఖ నగరం మీదుగా ఆనందపురం వరకు జాతీయ రహదారిని హెచ్చు తగ్గులు లేకుండా 60 మీటర్ల మేర విస్తరిస్తే అందులోనే గ్రీన్ బెల్ట్స్, కాలువలను కలిపి చూపించాలని, వాటి కోసం అదనంగా మరికొంత స్థలం కావాలనొద్దనికొందరు కోరారు. విశాఖ నుంచి భీమిలి బీచ్ మార్గంలో గ్రీన్ బెల్టు సముద్రం వైపు మాత్రమే పెట్టాలని, ప్రైవేట స్థలాలు ఎక్కువగా ఉన్నా ఎడమ వైపు పెట్టవద్దని కొన్ని సంఘాలు లేఖలు సమర్పించాయి. ఆనందపురం మండలం బోయపాలెంలో చెరువు మీదుగా మాస్టర్ ప్లాన్ రహదారి వేశారని దానిని తీసేయాలని అక్కడి రైతులు విన్నవించారు.గంభీరం పంచాయతీలో కొన్ని సర్వే నంబర్లలో భూమి ఎకో సెన్సిటివ్ జోన్గా చూపించారని,అది వైసీపీ నేతలు కక్షపూరితంగా చేసినందున దానిని మిక్స్ జోన్లోకి మార్చాలని సర్పంచ్ కోరారు.భీమిలి చిన్నబజారులో ప్రతిపాదించిన రహదారి వల్ల తమ ఇళ్లను కోల్పోతామని అందుకని ఆరహదారిని తీసేయాలని అక్కడి వారు కోరారు. భోగాపురం, డెంకాడల్లో ప్రతిపాదించిన 24మీటర్ల రహదారులు చెరువులు మీదుగా చూపించారని, వాటిని తొలగించాలని కోరారు. వెంకోజీపాలెం నుంచి హెచ్బీ కాలనీ మీదుగా సీతమ్మధార వరకూ ప్రస్తుత రహదారినే ఉంచాలని, విస్తరణ వద్దని పలువురు కోరారు.పొర్లపాలెం సర్వే నంబర్లు 63 నుంచి 68 వరకు ప్రాంతాలను పారిశ్రామిక ప్రాంతంలో చూపించారని, నివాస ప్రాంతంగా మార్చాలని విన్నవించారు. రహదారులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని, తగినన్ని పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పర్యావరణ సంబంధిత స్థలాలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసిల్ మెట్ట నుండి మద్దిలపాలెం వరకు ప్రస్తుతమున్న 30 మీ రహదారినే కొనసాగించాలని ప్రతిపాదిత 45 మీ రహదారివల్ల శత శాతం వ్యాపారాలు దెబ్బ తినడం జరుగుతుందని దానివల్ల తమ యొక్క జీవనోపాధి దెబ్బ తింటుందని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు విజ్ఞాపన పత్రం అందజేశారు. భీమిలి చిన్నబజార్ సర్వే నెంబర్ 130, 131, 132 నందు ప్రతిపాదించిన రహదారి వల్ల తమయొక్క గృహములన్నీ కోల్పోతామని అందువల్ల దానిని తొలగించాలని గ్రామస్తుల కోరారు. ఇసుకతోట నుంచి శివాజీపార్క్, బీచ్ రోడ్ వరకు రహదారి విస్తరణ విరమించాలని కోరారు. వెంకోజి పాలెం నుంచి సీతమ్మధార వరకు రహదారి విస్తరణ చేయకుండా, యధాతథస్థితి లో ఉంచాలని కోరారు మాస్టర్ ప్లాన్ లో ఎక్కడా పార్కులు, పచ్చదనం, లంగ్ స్పేస్ లు స్థలాలు కేటాయించలేదని, వీటిపై ఆలోచన చేయాలని సూచించారు.

### గత పాలకుల స్వార్థానికి మాస్టర్ ప్లాన్ ను వాడుకున్నారు : విఎంఆర్డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

గత పాలకులు వారి స్వార్థానికి మాస్టర్ ప్లాన్ ను వాడుకున్నారని విఎంఆర్డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పారదర్శకత మాస్టర్ ప్లాన్ తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని, దానికి అనుగుణంగా ప్రస్తుతం సలహాలు, సూచనలు స్వీకరణ చేపట్టామన్నారు. మధ్య తరగతి వర్గాలకు ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ పై శ్వేత పత్రం విడుదల చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం హయంలో జరిపిన అవకతవకలను కూడా ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి

### మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జులై 18, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబరు నాటికి పూర్తవుతుందని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభించిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం డిసెంబరులో పూర్తి చేస్తామని చెప్పారు. 2019 నాటికి 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని.. అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 3 శాతం పనులు చేపట్టగా.. కూటమి ప్రభుత్వం ఏడాదిలో 6 శాతానికి పైగా పూర్తి చేసిందని వివరించారు. పోలవరం నిర్వాసితుల కోసం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ సిద్ధం చేసి ఉంటే ఉత్తరాంధ్రకు ఈసరికే పోలవరం నీరు వచ్చి ఉండేదన్నారు.

### సముద్రంలో కలిసే నీటిని ఒడిసిపట్టేందుకే బనకచర్ల

సముద్రంలో కలిసిపోయే నీటిని వాడుకోవడానికి బనకచర్ల ప్రతిపాదిస్తున్నామని పేర్కొన్నారు. సముద్రంలోకి ఏటా కలిసిపోతున్న 3 వేల టీఎంసీ నీటిలో 200 టీఎంసీ నీటిని వంద రోజుల గడువులో వాడుకునేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నామన్నారు. బనకచర్లపై జగన్మోహన్ రెడ్డి అవగాహన రాహిత్యంతో పొరుగు రాష్ట్రానికి మేలు చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. వంశధార- తోటపల్లి రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ ఏడాదిలో పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే నాగావళి- చంపావతి నదులను అనుసంధానం చేస్తామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పూర్తిగా పార్టీ కార్యక్రమమని.. అందుకే మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులు కనిపించవని స్పష్టం చేశారు. విలాసవంతమైన రుషికొండ ప్యాలెస్ ను దేనికి వాడాలో కూడా తెలీడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యక్తులను రాజకీయాలకు అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విభజన వల్ల కలిగిన నష్టం కంటే 2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం ఎక్కువని తెలిపారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన డి.ఎ.ఎన్.రాజు

విశాఖపట్నం, జులై 18, ప్రభాతవార్త



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు శుక్రవారం ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో కలిశారు. ఇటీవల కాలంలో కొంత సమాచార లోపం కారణంగా పార్టీ కార్యక్రమాలకు దూరం గా ఉన్నానని ఇక మీదట పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజు తెలిపారు. కొన్ని పత్రికల్లో తన మాటలను వక్రీకరించారని ఆయన పేర్కొన్నారు. గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో పార్టీకి పునరుజ్జీవం తీసుకు వస్తామన్నారు. రాజుతో పాటు వార్డు అధ్యక్షుడు గొలగాని నరేంద్ర, సీనియర్ నాయకుడు వై.అనిల్ ప్రసాద్ ఉన్నారు.

## స్నేహసంధ్య భవనానికి ఆమోదం



విశాఖపట్నం, జులై 18 ప్రభాతవార్త

స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ భవనానికి తుది ఆమోదం విఎంఆర్‌డిఏ చైర్మన్ విఎంఆర్‌డిఏ కమిషనర్ ఇచ్చారు. భవనం ఇప్పుడు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఏసి ఎఫ్ తరపున, కిషోర్ ఓ.నరేష్ కుమార్ విఎమ్ఆర్డిఏ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆమోదం కాపీని తీసుకున్నారు.

## మొట్టమొదటి స్వదేశీ డైవింగ్ సపోర్ట్ వెసెల్

విశాఖపట్నం, జులై 18 ప్రభాతవార్త

హిందుస్థాన్ షిప్ యార్డ్‌లో తయారైన నౌక నౌకాదళంలో చేరింది. ఆపదలో చిక్కుకున్న జల అంతర్గములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ నిస్తార్ నౌకను కేంద్రమంత్రి సంజయ్ సేథ్ జాతికి అంకితం చేశారు. ఇందులో ప్రత్యేక డైవింగ్ టీం, బహుళపక్ష వినియోగ డక్‌లు, హెలికాప్టర్‌తో కలిగి ఉంటుంది. పూర్తి స్వదేశీ తయారీలో భాగంగా హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మిస్తున్న రెండు డైవింగ్ సపోర్ట్ వెసెల్‌లలో మొదటిది అయిన ఈ నౌక 10,500 ల టన్నుల పరువు ,120 మీటర్ల పొడవు ఉంటుంది. దీని తయారీకి 80 శాతం పైగా స్వదేశీ పరిజ్ఞానం ఉపయోగించారు. పూర్తి పరికరాలతో ఈ నౌక పనిచేస్తుందని నేవీ వర్గాలు తెలియజేశారు. ఈ నౌక సంక్లిష్టమైన లోతైన సముద్ర డైవింగ్‌తో పాటు రెస్క్యూ ఆపరేషన్‌లను చేపట్టడానికి రూపొందించబడింది - ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన నావికాదళాలు కలిగి ఉన్న సామర్థ్యం. మంత్రి మాట్లాడుతూ స్వదేశీ పరిష్కారాలు వినూత్న సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా యుద్ధనౌకలలో స్వదేశీ కంటెంట్‌ను స్థిరంగా పెంచడంలో భారత నావికాదళం, స్వదేశీ నౌకానిర్మాణ పరిశ్రమ నిరంతర కృషిని ప్రశంసించారు. ఐఎన్ఎస్ నిస్టార్‌ను ప్రారంభించడం ఈ ప్రాంతంలో 'మొదటి 'ప్రాధాన్య భద్రతా భాగస్వామి'గా భారత నావికాదళం పాత్రను దృఢంగా బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ నౌకానిర్మాణ పరిశ్రమ ప్రభుత్వ 'ఆత్మనిర్భర్' యొక్క మూలస్తంభాలలో ఒకటి అని చెప్పారు. తూర్పు నౌకాదళ ముఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత్ నేవీ అడ్మిరల్ కే త్రిపాటి తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Thammina Chandra Kala, W/o Thammina Venkata Thota Rao, previously known as Kannepamula Chendra Kala,residing at Flat No. 401, Sai Kola Kunj Apartment, 49-52-118, Visakhapatnam - 530016. Now changed my name to from Kannepamula Chendra Kala to Thammina Chandra Kala. Hereafter, I shall be known by this name for all purposes.
(Ro.14756)

★ I, BOGADHI RAJANI W/O BOGADHI SANYASI RAO, previously called BOGADI RAJINI, R/O 32-7-9, NATAYYAPALEM, BHPV, VIZAG now changed my name from BOGADI RAJINI to BOGADHI RAJANI Henceforth I will be called as BOGADHI RAJANI for all purposes.
(Ro.No.14827)

★ I, MUKESH RANKAWAT S/O GANGA PRASAD RANKAWAT previously called MUKESH RANKAVAT R/O FNO. 402,14-37-13, BHAWANI GARDEN APTS., KRISHNA NAGAR, MAHARANIPETA, VIZAG now changed my name from MUKESH RANKAVAT to MUKESH RANKAWAT Henceforth I will be called as MUKESH RANKAWAT for all purposes.
(Ro.No.14887)

★ I, VADLAMANI VENKATA SUBHADRA DEVI W/O POODIPEDDI SRINIVASA KUMAR previously called POODIPEDDI VENKATA SUBHADRA DEVI R/O 50-48-13/1, P&T COLONY, SEETHAMMADHARA, VIZAG now changed my name from POODIPEDDI VENKATA SUBHADRA DEVI to VADLAMANI VENKATA SUBHADRA DEVI Henceforth I will be called as VADLAMANI VENKATA SUBHADRA DEVI for all purposes.
(Ro.No.14819)

★ I, DASARI SUDHA RANI W/O DASARI SUBRAHMANYAM previously called KOMMIREDDI SUDHA RANI, R/O 1-189, RANGA VEEDHI, DEVARAPALLI, EAST GODAVARI, now changed my name from KOMMIREDDI SUDHA RANI to DASARI SUDHA RANI Henceforth I will be called as DASARI SUDHA RANI for all purposes.
(Ro.No.14874)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# డ్రోన్ సర్వైలెన్స్‌కు చిక్కిన గంజాయి నేరస్తులు

## ఇద్దరు అరెస్టు ..200 గ్రాములు గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలా పాలను నియంత్రించడానికి డ్రోన్ సర్వైలెన్స్ ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. తాజాగా పెందుర్తిలో డ్రోన్ సర్వేలన్స్ ద్వారా గంజాయి నేరస్తులను గుర్తించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుజాతనగర్ నాగమల్లి లేఔట్, కొండవాళ్లు ప్రాంతంలో, పెందుర్తి సీఐ కె.వి.సతీష్ కుమార్ పర్యవేక్షణలో, డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్న సందర్భంగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తుప్పల్లో సంచరిస్తుండగా పోలీసులు గమనించారు. వెంటనే స్పందించిన పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 200 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వ్యక్తిగత వినియోగార్థం గంజాయి కలిగి ఉన్నట్టు నేరస్తులు విచారణలో వెల్లడించారు. ఈ మేరకు వారిపై ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ప్రజలందరూ మాదక ద్రవ్యాలు వినియోగించకుండా, అలాంటి కార్యకలాపాలను పోలీసులకు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు

## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కి సంబంధించి 16 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పిజిఆర్ ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్‌కు 03, 3వ జోన్‌కు 05, 5వ జోన్‌కు 02, 8వ జోన్‌కు 06 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

# కన్యాకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త



శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని ఈనెల 25 నుంచి ఆగస్టు 22వ తేది వరకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సంఘ అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ వెంకట కామరాజు ఒక ప్రకటన లో తెలిపారు. శ్రావణమాసంలో వచ్చే ఐదు శుక్రవారాల్లో అమ్మవారి మూలవిరాట్‌కు ప్రాతఃకాల ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహిళలచే వివిధ అమ్మవార్ల స్తోత్రపారాయణములు, సామూహిక శ్రీచక్రసహిత కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం 25వ తేది నాడు అమ్మవారికి ముత్యాలచీర అలంకరణ, మహిళలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమ పూజలు, రెండవ శుక్రవారం సెప్టెంబర్ 1వ తేది అమ్మవారికి సువర్ణవస్త్రాలంకరణ, మహిళలచే సామూహికంగా లలితాసహశ్రనామ పారాయణ, శ్రీచక్రసహిత పూజలుబీ మూడవ శుక్రవారం సెప్టెంబర్ 8వ తేది నాడు అమ్మవారికి పట్టు వస్త్రాలంకరణ, మహిళలచే సామూహికంగా లలితా సహశ్ర నామ పారాయణ, సామూహిక శ్రీచక్రసహిత కుంకుమ పూజలు, నాల్గవ శుక్రవారం సెప్టెంబర్ 15 తేది నాడు అమ్మవారికి రజిత వస్త్రాలంకరణ, మహిళలచే సామూహిక పారాయణములు, శ్రీచక్రసహిత కుంకుమ పూజలు, ఐదవ శుక్రవారం ఆగస్టు 22వ తేది నాడు అమ్మవారిని శ్రీలక్ష్మీదేవి రూపంలో అలంకరించిన పిదప మహిళలచే సామూహిక లలితాసహశ్రనామ పారాయణ సామూహిక చక్రసహిత కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బాదం లలితకుమారి కమిటీ సభ్యులు కొక్కుమూరి ప్రసన్న తెలిపారు. ఈ శ్రావణమాసంలో వచ్చే ఐదు శుక్రవారాలలోనూ నిర్వహించే సామూహిక కుంకుమ పూజలకు సంబంధించి పూజా సామగ్రి యావత్తు దేవస్థానం వారు ఉచితంగా ఏ విధమైన రుసుం తీసుకోకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు శుక్రవారం నాడు దేవస్థానం అమ్మవారి సన్నిధిలో కమిటీ సభ్యులతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి దోమావెంకట బాలాజీ కుమార్ ఉత్సవకమిటీ ఉపసంఘం కార్య నిర్వాహక సభ్యులు కడిమిశెట్టి దంతేశ్వర్, పాలూరి నర్సింహం, పూసర్ల అనిత, ఉత్సవశ్రీ కమిటీ ఉపసంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ శ్రీనివాసరావు, కట్టమూరి సూర్యనారాయణ, దుర్గా నూకేశ్వర రావు, పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దుర్గా సోమేశ్వర రావు, సుగ్గు శివకుమార్, పాలూరి వరప్రసాద్, వెదుళ్ళపల్లి శ్రీనివాస రావు, కల్లూరి సత్తిబాబు, పి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ఆర్య వైశ్యులందరూ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కమ్మని కోరారు.

# కోడి చెత్త వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐకి వినతి

గాజువాక, జులై 18, ప్రభాతవార్త



కోడి చెత్త వ్యవహారంపై వచ్చిన ఆరోపణ లపై సమగ్ర విచారణ చేపట్టి నిందుతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాస రావు గాజువాక సిఐ పార్థసారథికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇటీవల జూన్ 5వ తేదీన గాజువాక ప్రాంతంలో కోడి వ్యర్థాలు వేసుకుని అనధికారంగా బొలోరో వెహికల్ నెంబర్ ఏపి 31టీఈ 4419 తిరగడంతో అది తన దృష్టికి రావడంతో వెంటనే ఆ వ్యాన్ పట్టుకొని అధికారుల సమక్షంలో పోర్ట్ రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్‌కు తరలించామని,ఆ వ్యాను ఎవరిది అడగ్గా దొడ్డి కిరణ్ ది అని వ్యాన్ డ్రైవర్ చెప్పాడని, అదే రోజు రాత్రి దొడ్డి కిరణ్ తన అనుచరులతో ఆ వ్యాన్ అక్కడి నుంచి పట్టుకొని వెళ్లిపోయారని గంధం శ్రీనివాస్ తెలిపారు. అయితే జులై 13వ తేదీ ఆదివారం అనకాపల్లి పరిసర ప్రాంతంలో కోడి వెత్తతో తిరుగుతున్న బొలోరో వెహికల్ నెంబర్ ఏపి 39 టీఉ 9162 పట్టుకుని ఆ వ్యాన్ తనదేనని తప్పుడు ప్రచారం చేయడంతో పాటు ఆ వీడియో లను సోషల్ మీడియాలో పెట్టించారు. దొడ్డికిరణ్ వ్యాన్‌లను పట్టుకున్నాని సంబంధం లేని విషయంలో తన పేరు ప్రస్తావించి నా రాజకీయ భవిష్యత్, నా వ్యక్తిగత జీవితానికి భంగం కలిగించారు. దీనిపై నిజనిజాలు తెలుసుకుని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరుతూ సిఐకి ఫిర్యాదు చేసినట్లు గంధం శ్రీనివాస్ తెలిపారు.

# మోడేకుర్తికి పోలీసుల సత్కారం

గాజువాక,జులై 18, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ సందర్భంగా గాజువాక ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగి, రచయిత, రేడియో టీవి ఆర్టిస్ట్ మోడేకుర్తి వీరవెంకట సత్యనారాయణ కొండ్రింద తొలిపావంచా వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి మైక్ ద్వారా స్వచ్ఛందంగా సుమారు 24 గంటలపాటు భక్తులకు సూచనలు, జాగ్రత్తలు, తప్పిపోయిన వారి వివరాలు అందిస్తూ అవిశ్రాంతంగా తనవంతు సేవలు అందజేశారు. ఈ సేవలకు గాను గోపాలపట్నం పోలీస్ స్టేషన్ తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మోడేకుర్తి సత్యనారాయణను అభినందన పూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సిఐ ఎన్వి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజసేవలో ప్రతీఒక్కరూ ముందుకు రావాలని కోరారు. సింహాచలం చందనోత్సవం, గిరిప్రదక్షిణ వంటి పెద్ద ఉత్సవాలలో సత్యనారాయణ ప్రతిసంవత్సరం స్వచ్ఛందంగా అనౌన్సర్‌గా భక్తులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామారావు, అప్పలనాయుడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకురాలు వరలక్ష్మీకు కన్నీటి వీడ్కోలు

గాజువాక, జులై 28, ప్రభాతవార్త



నియోజకవర్గం చినగంట్యాడ మండలం భాజపా ఉపాధ్యక్షుడు దాట్ల రాజశేఖర్ తల్లి వరలక్ష్మి (దేవి) శుక్రవారం ఉదయం చినగంట్యాడ మోర్ ప్రక్కన వున్న వారి స్వగృహంలో మృతి చెందారు. వారి అంతిమ యాత్రలో పాల్గొన్న గాజువాక బిజేపి మాజీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ వరలక్ష్మి గత ఆరు సంవత్సరాలుగా కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు బిజేపి తరపున తన తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె చిన్న కుమారుడు తేజ, కోడలు కృష్ణవేణి తదితరులను కలసి ఓదార్చారు. వరలక్ష్మి గతంలో పార్టీ సమావేశానికి హాజరైన అందరితో ఆప్యాయంగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అనంతరం అంతిమ యాత్రలో ఆమె పాడి మోసారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

# ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు బీజేపీతోనే మోక్షం

## వికసిత్ భారత్ జిల్లా కో-కన్వీనర్ మూల వెంకటరావు

మాధవధార, జులై 28, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలలో గల జంఝావతి వంశధార నదులపై ప్రాజెక్టులు నిర్మాణం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని బిజెపి సీనియర్ నేత, వికసిత భారత్ 2047 జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం, ఒరిస్సాలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున దశాబ్దాల కాలంనాటి ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ పివిఎన్ మాధవ్, ఒడిస్సాలోని బిజెపి ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేయగలుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యదక్షుడు పివిఎన్ మాధవ్ తన సామర్థ్యంతో ఈ ప్రాజెక్టులను పూర్తిచేసి తండ్రి పీవీ చలపతిరావు మాదిరిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మూల వెంకట్రావు ఆకాంక్షించారు. అటు ఒడిస్సాలోని బిజెపి ప్రభుత్వాన్ని ఇటు ఏపీలోని చంద్రబాబు సారథ్యంలో గల ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని సమన్వయం చేసే శక్తి సామర్థ్యాలు మాధవ్ కు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల అభిప్రాయం కూడా ఇదేనని పేర్కొన్నారు. శ్రీకాకుళం విజయనగరం జిల్లాల్లో సుమారు రెండున్నర లక్షల ఎకరాలకు, ఒడిస్సాలో మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే, నేరడి, జంఝావతి ప్రాజెక్టులు క్లియరెన్స్ కు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి అయితే ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వలసలు ఆగిపోతాయని తద్వారా ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మూల వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే పివిఎన్ మాధవ్ హయాంలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్రంలో బిజెపి మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పద్మనాభం జంక్షనులో సీసీ డెయినేజీ నిర్మాణానికి శంఖుస్థాపన

పద్మనాభం, జూలై 18, ప్రభాతవార్త



పద్మనాభం జంక్షను నుండి పద్మనాభం గ్రామ సచివాలయం వరకు నిర్మించనున్న డ్రెయి నేజీకి శుక్రవారం ఎంపీపీ కె.రాంబాబు శంఖు స్థాపన చేసారు. మండల పరిషత్ నిధులు మూడు లక్షలు, జిల్లా పరిషత్ నిధులు మూడు లక్షల రూపాయలతో సిసి డ్రెయినేజీ నిర్మాణం జరగనున్నట్లు ఆయన అన్నారు. అయితే ఈ డ్రెయినేజీ నిర్మాణంతో విజయనగరం, సింహాచలం రోడ్డుపైకి ఇకపై నుండి మురికినీరు రాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె.లక్ష్మీనాయుడు, నాయకులు ఎర్రినాయుడు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

## మత్తు పదార్థాలు, ర్యాగింగ్, సోషల్ మీడియాల ఉచ్చులో పడొద్దు

## -విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించిన వన్ టౌన్ సీఐ జీడి బాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మత్తు పదార్థాలు, ర్యాగింగ్, సోషల్ మీడియాల ప్రభావాలపై జరిగే అనర్థాలను గూర్చి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవియన్ కాలేజీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ జీడి బాబు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా సెల్ఫోన్‌ను ఎవరు వాడరాదని, సెల్ఫోన్ వల్ల చాలా అబద్దాలు వస్తున్నాయని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలంటే.. చదువు ఒకటే మార్గమని అందువలన అందరు బాగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని వారికి హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జిడి బాబుతో పాటుగా కాలేజీ ప్రిన్సిపల్ సింహాద్రి నాయుడు పాల్గొన్నారు. నేర నివారణ చర్యలో పోలీసులకు సహకరించాలని చెప్పారు. ఏదైనా సహాయం కావాలంటే 9440796019 నెంబర్‌కి ఫోన్ చేస్తే 24/7 అందుబాటులో ఉంటామని, తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

# గందవరం పిఏసి ఎస్ చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జుత్తాడ గణేష్

పద్మనాభం, జూలై 18, ప్రభాతవార్త



మండలంలో గందవరం గ్రామంలో ఉన్న పిఏసిఎస్ నూతన చైర్మెన్‌గా ఇదే గ్రామానికి చెందిన జుత్తాడ గణేష్ శుక్రవారం ఆశాఖ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఆయనతో పాటు డైరెక్టర్లుగా లగుడు సన్యాసినాయుడు, రొంగలి అప్పల సూర్య నారాయణలు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరిని టీడీపీ నాయకులు కృష్ణమూర్తిరాజు, జి.ఎర్రిబాబు, స్వామినాయుడు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.ఈఒ, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నేటి 'తల సేమియా రన్' కార్యక్రమానికి ట్రాఫిక్ ఆంక్షలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం నగరంలోని ఆర్కే బీచ్ రోడ్‌లో నిర్వహించబోయే తల సేమియా రన్ కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు బీచ్‌కి వచ్చే సందర్శకులు, తల సేమియా రన్‌లో పాల్గొనే వారి వాహనాలనుపోలీసులు తెలిపిన ఆల్ ఇండియా జంక్షన్ దగ్గరలో గల ఏపీఐఐసీ గ్రౌండ్, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గరలో గల సి పెరల్ 3, ఆంధ్ర యూనివర్సిటీ అవుట్ గేట్ దగ్గరలో గల ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్, పార్క్ హోటల్ దగ్గరలో గల ఎంజిఎం గ్రౌండ్,డచ్ హౌస్ అపార్ట్మెంట్ ఎదురుగా, నియర్ పార్క్ హోటల్ తదితర పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు ఆల్ ఇండియా రేడియో జంక్షన్, ఎన్టీఆర్ సర్కిల్, పంది మెట్ట జంక్షన్, ఎన్సీబీ జంక్షన్,పార్క్ హోటల్ జంక్షన్, కురుపాం సర్కిల్, జోడుగుళ్ళ పాలెం జంక్షన్, తదితర జంక్షన్‌లలో ట్రాఫిక్ డైవర్షన్ లు కూడా ఇవ్వబడునన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షులతో మాధవధార గ్రామస్తులు భేటీ

మాధవధార, జూలై 18, ప్రభాతవార్త



రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పివియన్ మాధవ్‌ను శుక్రవారం అతని నివాసంలో మాధవధారకు చెందిన పలువురు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించబడ్డ మాధవ్‌ను సాలువాతో సత్కరించి అభినంద నలు తెలిపారు. విశాఖ అభివృద్ధికి గతంలో ఎమ్మెల్సీగా మాధవ్, అతని తండ్రి పీవీ చలపతిరావు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. మాధవధారలో ప్రముఖ దేవాలయమైనటువంటి మాధవ స్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్, బిజెపి నాయకులు కె.వి.రమణ, ప్రముఖ న్యాయవాది సనపల నాగచంద్రుడు, సీనియర్ జర్నలిస్ట్ సనపల మాధవరావు, పొన్నాడ రాంబాబు, మూల రాము ఉన్నారు.

# పద్మనాభం మండల ఆపస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

పద్మనాభం, జూలై 18, ప్రభాతవార్త



పద్మనాభం మండల ఆపస్ ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గంను శుక్రవారం రాష్ట్ర ఆపస్ సంఘ పరిశీలికులు ఎం.శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు కాళ్ల గోపినాద్, అధ్యక్షుడు అవనాపు అరుణకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. అయితే సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆపస్ గౌరవ అధ్యక్షుడుగా పి.చంద్రునాయుడు, అధ్యక్షుడుగా లగుడు అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా మైపూడి శంకరనారాయణ, కోశాధికారిగా ఆల్తి శ్రీనివాసరావులతో పాటు పలువురిని ఉపాధ్యక్షులగాను, కార్యదర్శులగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తారన్నారు.

# నేరాల నియంత్రణలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది

## డ్రోన్ కెమెరాలతో పోలీసింగ్ మరింత సమర్థవంతం -మూడో విడత

## శిక్షణా కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లాలో నేరాల నియంత్రణ, లా అండ్ ఆర్డర్ పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు మొదలైన పోలీస్ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేం దుకు, అత్యాధునిక డ్రోన్ కెమెరాల వినియోగంపై జిల్లా పోలీసులకు మూడో విడత శిక్షణ ప్రారంభ మైంది. విశాఖపట్నం ఆర్మ్డ్ రిజర్వ్, కైలాసగిరి పోలీస్ మైదానంలో మూడు రోజుల పాటు 25 మంది పోలీసు సిబ్బందికి ఈ శిక్షణ ఇవ్వబడుతోంది.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "నేరాల నియంత్రణలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది. జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం వంటి వాటిపై పటిష్టంగా నిఘా పెట్టేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను నియంత్రించేందుకు డ్రోన్లను విస్తృతంగా వినియోగించబోతున్నాం. ప్రతి పోలీస్, ప్రజల సహకారంతో జిల్లా నేరాల నియంత్రణలో డ్రోన్లు 'డేగ కన్ను' లాగా సహకరిస్తాయి."సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు మాట్లాడుతూ "సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాల నివారణలో ముందుగానే మోసపూరిత, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్య కూడళ్ళు, రద్దీ ప్రాంతాలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలకు కారణమయ్యే ప్రదేశాలను డ్రోన్ల ద్వారా నిఘా పెడుతున్నాం. అలాగే విఐపీ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలపై కచ్చితమైన నిఘా ఏర్పాటుకు కూడా డ్రోన్లు వినియోగిస్తున్నాం. ఐటీ కోర్ ఎస్సై సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులకు, బాధితులకు పరిహారం అందజేత

## ఇద్దరు మృతుల కుటుంబాలకు రూ..4 లక్షలు -ఇద్దరు క్షతగాత్రులకు రూ.లక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులకు సహాయక కేంద్రం ద్వారా పరిహారం అందజేశారు. విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందేవరకు కావలిసిన సహాయం అందజేస్తున్న సంగతి తెలిసిందే.. ఇందులో భాగంగా ఇటీవల హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో చనిపోయిన కోటి చుక్కల యేసుబాబు, గండి బోయిన వెంకట జగన్ మోహన్ లకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున అలాగే తీవ్రంగా గాయపడిన చెల్లు బోయిన రాజారావు, కరణం అప్పల నాయుడులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. ఇప్పటివరకు జిఐ కౌన్సిల్ ద్వారా 63 మందికి రూ.52 లక్షల 50 వేలు పరిహారంగా విశాఖ సిటీ బాధితులకు అందజేసినట్టు పోలీసులు తెలిపారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరికైనా సహాయం కొరకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793కి గాని సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# 13వ వార్డు వైకాపా అధ్యక్షులుగా సత్యాల వెంకట్

ఆరిలోవ, జులై 18, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 13వ వార్డు వైయస్సార్సీపీ అధ్యక్షులుగా సత్యాల వెంకట్ ను పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇంతటి బాధ్యత అప్పగించిన తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఉన్నటువంటి సీనియర్ నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకొని వార్డు అధ్యక్షుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# 12వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ఆరిలోవ, జులై 18, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డు కనకదుర్గ నగర్, న్యూ అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. సుమారు 30 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని, కొండవాలు ప్రాంతంలో సుమారు 30 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్స్, రోడ్లు, మంచినీటి పైలెట్ ప్రాజెక్టులు తదితర పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెదేపా నాయకులు ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పదో వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా పతివాడ కనకరాజు

ఆరిలోవ, జులై 18, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక పదో వార్డ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పతివాడ కనకరాజును నియమించారు. ఈ సందర్భంగా వార్డ్ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి నప్పటి నుండి ఉన్నటువంటి సీనియర్ నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకుంటూ వార్డ్‌లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ మరలా అధికారంలోకి వచ్చేవరకు నిరంతరం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. నాపై నమ్మకంతో మరల వార్డ్ అధ్యక్షులు పదవి ఇచ్చినందుకు తూర్పు సమన్వయ కర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వరహాలక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి అవంతి

విశాఖపట్నం, జూలై18, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో అత్యంత పుణ్యక్షేత్రాలలో ఒకటైన సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకొని కప్ప స్తంభంని ఆలింగనం చేసుకుని వేద పండితులు మంత్రోచ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. అనంతరం అవంతి విలేకరులతో మాట్లాడుతూ నిగర్వి మంచి మనిషి ఎంతోమంది పేదలకు ఉచిత సేవలు అందించిన మాజీ కేంద్ర మంత్రి అయిన పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులైనందుకు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా మన ఉత్తరాంధ్ర జిల్లా నుంచి ఎన్నిక కావడం నాకు చాలా సంతోషంగా ఉందని, సుదీర్ఘ రాజకీయ అనుభవానికి విదేయుతకు దక్కిన గుర్తింపు ఉత్తరాంధ్రకు గర్వకారణం అని తన రాజకీయ పయనంలో చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన రాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా తనకున్న రాజకీయ అనుభవంతో తన ముద్రను చాటు తారనడంలో ఎలాంటి సందేహం లేదని, నరసింహ స్వామి ఆయనకు మరింత ఆరోగ్యం ప్రసాదించాలని కోరారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/19/2025 12:11 AM Page 1






## యువతకు పెద్దపేట:" కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి మండలం లో ఉన్న మూడు సొసైటీలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో చైర్మన్లు, డైరెక్టర్ నియామకాల్లో పెద్దపేట వేశారని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం రాత్రి నక్కపల్లి, వేంపాడు, గొడిచర్ల సొసైటీలకు సంబంధించిన చైర్మన్ లుగా ఎన్నికైన కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, వార్ల కృష్ణ నాతోపాటు డైరెక్టర్లను కోసూరి శ్రీనివాసరావు లను పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేసేదని ,ఆ విధంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు ,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ,నాజేవల్లి రాఘవులు, రెడ్డి వరహాలు, మండల మహిళా అధ్యక్షురాలు గింజల శ్రీనివాసరావు ,మెరుగు నాగేశ్వరరావు ,ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి జగదీష్ ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులను సత్కరించిన "కోసూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ని నక్కపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ,నక్కపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కోసూరి శ్రీనివాసరావు విశాఖపట్నంలో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలసి ఆయన సత్కరించారు. సందర్భంగా మాధవ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు.కూటమి ప్రభుత్వం లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఇచ్చినటువంటి పదవులు,నియోజకవర్గం పార్టీ స్థితి గతులు పై ఆయనకు తెలియజేశారు.వారితో పాటుగా పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు మంచాల గాంధీ ఉన్నారు.

## శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపల్ అధికారులు

**ఎలమంచిలి, జూలై 18 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని శానిటేషన్ విభాగం అధికారి పల్లా శ్రీనివాసరావు తక్షణమే సానిటేషన్ పై స్పందించే తీరు పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో వాట్సాప్ మాధ్యమాల్లో శానిటేషన్ పై ఎవరైనా పోస్ట్ పెడితే వెంటనే స్పందించి అక్కడ తన సిబ్బందితో శుభ్రం చేయించి పనిలో నిమగ్నమైనారు. ఇదివిధంగా ఈ మధ్యకాలంలో పెంజేరువు వద్ద కూర్చునే దగ్గర వ్యర్థాలు ఎక్కువగా ఉన్నాయి అంటూ పోస్ట్ పెట్టడంతో వెంటనే స్పందించిన శానిటేషన్ విభాగం పెంజేరువు వద్ద కొద్ది సమయంలోనే శుభ్రం చేయించారు. కోర్టు పేట సమీపంలో కాలములోని మట్టి చేరడంతో కాలవలో నీరు రోడ్డుపై కి రావడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు వెంటనే ఆ కాలవను శుభ్రం చేసి ఆ ప్రాంత వాసులకు ఇబ్బంది లేకుండా కాలంలోని మట్టినంతటిని తీసివేశారు. దీంతో పట్టణంలోని శానిటేషన్ విభాగం త్వరగా స్పందించడం వెంట వెంటనే చర్యలు చేపట్టడంతో పలువురు శానిటేషన్ అధికారి పల్లా శ్రీనివాసరావుకు సిబ్బందికి ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కసింకోట తహసీల్దారుగా తిరుమలరావు బాధ్యతలు స్వీకరణ

**కసింకోట, జూలై 18, ప్రభాతవార్త**



కసింకోట మండల తహసీల్దార్ గా చింతా తిరుమలరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంలో డిటి రామక్రిష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ , విఆర్వోలు నారాయణరావు, ప్రసాద్ , పృద్వి, ఉదయ్, శివాజీ, శ్రీను తదితరులు, రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తిరుమల రావు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూపరంగా సేవలందిఇస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో మాట్లాడుతూ కసింకోట మండల రెవెన్యూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విఆర్వో మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు పరిష్కారించాలని వీఆర్వోలకు సూచించారు. తిరుమల రావు అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం పనిచేసి బదిలీల ప్రక్రియలో భాగంగా కసింకోట తహసీల్దారిగా బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన జి. సత్యనారాయణ అచ్చుతాపురం మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న దంట్ల వెంకటస్వామి

**ఎలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని 14 వ వార్డు లోని సుపరిపాలన లో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుర్రాల రాము, తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ 14వ వార్డ్ ఇంచార్జ్ దంట్ల వెంకటస్వామి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడారి రమణబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటోస్టాండ్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శుక్రవారం ఆటో స్టాండ్ కు ఆయన శంకుస్థాపన చేశారు. సందర్భంగా మాట్లాడారు. ప్రస్తుతం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ ను అంకుపాలెం వెళ్లే మార్గంలో ఫైర్ స్టేషన్ పక్కన పంచాయతీ స్థలంలో ఏర్పాటు చేయనున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్థలంలో అన్న క్యాంటీన్ మంజూరు కావడంతో, ఆటో కార్మికులకు ఇబ్బంది లేకుండా వారి జీవనోపాధి దెబ్బతినకుండా వారి సౌకర్యార్థం ఆటో స్టాండ్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. ఇందువల్ల ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా ఉంటాదన్నారు.ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా అన్న క్యాంటీన్ మంజూరు కావడంతో ప్రజల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆటో కార్మికులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ ఆటో కార్మికులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాక రోడ్డు ఫారెస్ట్ పరిధిలో లేదు.. అధికారిక సర్వేలో వెల్లడి

**మాకవరపాలెం జూలై 18 ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం ఎలమంచిలి మండలాన్ని కలుపుతూ నిర్మించిన వాక రోడ్డు వివాదం నిదిగ్గ తేలింది. మండలంలోని ఎరకన్నపాలెం యలమంచిలి మండలం పెద్దపల్లికి నూతనంగా నిర్మించిన వాకరోడ్డు ఫారెస్ట్ శాఖ ఆధీనంలో లేదని తేలింది. ఈ మేరకు శనివారం ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాకరోడ్డును సందర్శించిన అధికారులు సర్వేనెంబర్ 737 లో రెవిన్యూ భూములకు సరిహద్దులు గుర్తించారు. నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ, ఫారెస్ట్ రేంజర్ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వేర్)గోపాలరాజు ఆధ్వర్యంలో ఫారెస్ట్ రెవెన్యూ సరిహద్దుల గుర్తించారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో 737 సర్వేనెంబర్‌లో ఉన్న సాగు రైతులు స్థానిక ప్రజలు సమక్షంలో రెవెన్యూ, ఫారెస్ట్ భూముల సరిహద్దులు గుర్తించారు .నర్సీపట్నం ఎలమంచిలి రెండు నియోజకవర్గాలకు కలుపుతూ సుమారు 15కిలోమీటర్ల దూరం తగ్గించే ఎరకన్నపాలెం వాక రోడ్డు రైతులు సహకారంతో పట్టారు. దీనిపై ఫారెస్ట్ భూముల్లో రోడ్డు నిర్మించారని ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనికి మద్దతుగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మండల నాయకులు వాక రోడ్డును పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా వాకరోడ్డు నిర్మాణం ఫారెస్ట్ భూముల్లో ఎలా చేశారంటూ మాజీ ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలని లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రహించనున్నట్లు ప్రకటించారు. ఇదే క్రమంలో స్థానిక టిడిపి నాయకులు సంఘటనా స్థలంలోనే సమాధానం చెప్పుతూ రెవిన్యూ రికార్డులు ప్రకారం వాక రోడ్డు నిర్మించామని ఫారెస్ట్ భూముల్లో వేయలేదంటూ ప్రకటించారు.





మాజీ ఎమ్మెల్యే కావాలనే ప్రజలకు అవసరమైన రోడ్డు నిలిపివేయాలని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎట్టకేలకు శనివారం ఫారెస్ట్,రెవెన్యూ అధికారుల సమక్షంలో జిల్లా సర్వే అధికారి రెవెన్యూ మ్యాప్ ఆధారంగా సరిహద్దును గుర్తించారు. దీంతో వాక రోడ్డు నిర్మాణం ఫారెస్ట్ భూములకు సంబంధం లేదని తేలింది. సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్ గోపాల్ రాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఫారెస్టు రెవెన్యూ సరిహద్దులను పూర్తిస్థాయిలో గుర్తించాల్సి ఉందని, వాతావరణం సహకరించకపోవడంతో మరో రెండు మూడు రోజుల్లో సరిహద్దులు నిర్ణయిస్తామన్నారు. 737 సర్వే నంబర్ లోని మొత్తం భూమికి సరిహద్దులు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ మాకవరపాలెం, రావికమతం, రోలుగుంట నర్సీపట్నం, కోటవురట్ల మండలాలలోని చాలా గ్రామాల ప్రజలకు ఎలమంచిలి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. రైల్వే స్టేషన్ చేరుకునేందుకు దూరాన్ని తగ్గించే ఈ వాక రోడ్డు నిర్మాణాన్ని ప్రజలందరూ స్వాగతిస్తుంటే మాజీ ఎమ్మెల్యేకు మాత్రం ఎందుకు అభ్యంతరమో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రెవిన్యూ భూములను తన భూములుగా భావించి ఫారెస్ట్ అధికారులు రైతులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎట్టకేలకు ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు స్పందించి 737 సర్వే నెంబరు పూర్తిస్థాయిలో సరిహద్దులు నిర్వహించాలని అధికా రులను రాము నాయుడు కోరారు. కార్యక్రమంలో భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిశోర్, టీడీపీ నాయకులు ఆర్. వై. పాత్రుడు, రుత్తల జమిందార్ (వెంకటేశ్వరరావు)రుత్తల జోగిపాత్రుడు అడిగర్ల శ్రీనివాసరావు తాతబాబు,హరిచంద్ర అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఆర్ఎస్‌కే ఇన్చార్జిలకు శిక్షణ

**ఎలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయంపై ఆర్ఎస్కే ఇన్చార్జిలకు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని ఎలమంచిలి సబ్ డివిజన్ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంలో సాగు చేయుచున్న నవధాన్యాలు సాగు పంటలను ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ సిబ్బందికి క్షేత్రస్థాయిలో చూపించారు. ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయ వనరులు అయిన ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, దశ పత్రి కషాయం, వంటివి క్షేత్రస్థాయిలో తయారుచేసి వాటి ఉపయోగాలు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు, సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి ఆర్ ఎస్ కే పరిధిలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతుల చేత పకృతి వ్యవసాయం చేయించాలని కోరారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి లచ్చన్న పాల్గొని ద్రవ జీవ అమృతం తయారు చేయు విధానం వివరించారు. ఎలమంచిలి వ్యవసాయ శాఖ ఏడిఏ జాహ్నవి మాట్లాడుతూ ఘనజీవామృతం తయారుచే వాటి ఉపయోగాలు గురించి వివరించారు. డిఆర్సి ఏవో విజేత మాట్లాడుతూ నీమాస్త్రం తయారు ఉపయోగాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సౌజన్య, సమంత, మోహన్ రావు, శంకర్, గోవింద్, విఏలు పాల్గొన్నారు

## చీడిక రిజర్వాయర్ గేటు మరమ్మతులకు నిధులు మంజూరు

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలోని చీడిక రిజర్వాయర్ గేటు మరమ్మతులు అయిందని దానివల్ల రైతు ఇబ్బందులు పడుతున్నారని ఆయకట్టు రైతులైన కరణం ఈశ్వర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండలంలోని డొంకాడ ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పట్ల స్పందించిన నానాజీ మరమ్మతులు మండల పరిషత్ నిధుల నుంచి చేపట్టేందుకు ముందుకు వచ్చారు. చీడిక రిజర్వాయర్ ఆయకట్టు రైతులు పరిస్థితులను తెలుసుకున్న రామకృష్ణ వేగవంతంగా పనులు చేసేందుకు నిధులు మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు లక్ష 35000 తో చేపట్టేందుకు సంబంధించిన వివరాలను రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. రైతులు పక్షాన పని చేయడమే మా లక్ష్యం అంటూ రామకృష్ణ రైతులకు చెప్పారు. ఆయనతోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర నేత మాధవ్‌ను సత్కరించిన తోట నగేష్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర బిజెపి రథసారధిగా నియమితులై బాధ్యతలు చేపట్టి విశాఖ నగరానికి వచ్చిన సందర్భంగా పీవీ మాధవ్ ను ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నగేష్ గుర్తు చేసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకే గర్వకారణమని, రెండు జాతీయ పార్టీలకు రాష్ట్ర అధ్యక్ష పదవులు, ఇద్దరు గవర్నర్లు ఈ విధంగా చరిత్రని తిరగరాసారని నగేష్ అన్నారు. ఆయనతోపాటు మాజీ రాష్ట్ర టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి ,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరి సుధారాజు ,నక్కపల్లి మండల మాజీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాస్ రావు ఉన్నారు.

## నక్కపల్లి ఈవోపీఆర్డిగా బాధ్యతలు చేపట్టిన "చలపతిరావు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల పంచాయతీ లపరిపాలన అధికారిగా ఇటీవల పదోన్నతి పొందిన కె .చలపతి రావు బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించిన మజ్జి శ్రీనివాసరావు నుంచి బాధ్యతలు తీసుకున్నారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం లోని పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ పదోన్నతి బదిలీల్లో భాగంగా మండలంనకు కేటాయించారు. బాధ్యతలు చేపట్టిన చలపతిరావు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆధ్వర్యంలో కార్యదర్శిలు మజ్జి శ్రీనివాసరావు, పీవీపీ రాజశేఖర్, సత్యం నర్సింగరావు ,సత్యనారాయణ తదితరులు ఆధ్వర్యంలో మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆయనను సత్కరించారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు "బుజ్జి "

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కాలుష్యం నివారణ, పర్యావరణ పరిరక్షణతో పాటు, మానవాళికి కావలసిన ప్రాణవాయువును అందించే శక్తి వృక్షాలకే ఉంది కనుక సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని నక్కపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జ్ కొప్పిశెట్టి బుజ్జి చెప్పారు. ఉపమాక, నక్కపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వాతావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో పిల్లలు, పెద్దలు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పాఠశాలలు ,ఆలయాలు గ్రామ రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. త్వరలో ఉపమాక పుష్కరిణి చుట్టూ ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, జనసేన నేత తోట అప్పారావు, టిడిపి నాయకులు జగదీశ్వరరావు,కొప్పిశెట్టి వాసు, వరహాల రావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

---



గుంటూరు జిల్లా బాపట్లకు సమీపంలో ఉన్న పెదకూరపాడు ప్రాంతంలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను సత్కరించిన టిడిపి శ్రేణులు, మరో పక్క పొలాల్లో పనిచేస్తున్న కూలీలు పలకరింపులు.. విద్యార్థులతో సందడి ఉన్న దృశ్యాలు.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## బడి ఎదుట స్మశాన నిర్మాణంపై ప్రజా అభిప్రాయాన్ని గౌరవించాలి - సర్పంచ్ రఘురాం

**గొలుగొండ జూలై 18, ప్రభాతవార్త**



మండలంలో సిహెచ్ నాగాపురం ప్రాథమిక పాఠశాల ఎదురుగా స్మశాన వాటిక నిర్మాణం పై ప్రజలు వ్యతిరేకిస్తున్న అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల ఎదురుగానే స్మశాన వాటిక నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఈ నిర్మాణంపై ప్రజల నుంచి అభ్యంతరాలు వస్తున్నా తు అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి స్మశాన వాటిక 2014లోనే స్థలం కేటాయించారని అక్కడ మాని పాఠశాల ఎదుట నిర్మించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పాఠశాలకు వచ్చే పిల్లలు ఆందోళన చెందుతారని ఈ నిర్మాణం పై పరిశీలించాలని ఇప్పటికే పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు కూడా చేశామన్నారు. అయినా నిర్మాణాలు ఆగలేదని ఇప్పటికీ స్పందించకపోతే నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం మీద ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రజా వ్యతిరేకంగా ఉందని బడి ఎదుట స్మశానం నిర్మాణం చేస్తే బడి పూర్తిగా మూతపడుతుందని దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరహార దీక్షకు గ్రామం తరపున సర్పంచ్ గా తాను సిద్ధమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ బుల్లి ప్రసాద్, నాని, కపిలేశ్వర రావు పాల్గొన్నారు.

## మండలంలో వైద్య శిబిరాలు..

**గొలుగొండ జూలై 18 ప్రభాతవార్త**



ప్రజలు ఆరోగ్యం పెట్ల శ్రద్ధచూపి ప్రస్తుత కాలంలో ఆరోగ్యశాఖ సూచనలను పాటించాలని వైద్యాధికారులు శ్యాం కుమార్,గాయత్రి అన్నారు. గొలుగొండ, కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేశారు. అడ్డలోవ, శుద్దలపాలెం, ఏ ఎల్ పురం గొల్ల వీధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి తగిన మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సలహాలు,సూచనలు పాటించి ప్రస్తుత కాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సందర్భంగా తెలియజేశారు. శిబిరాలుకు హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ వి ఎస్ ప్రసాద్ ఎ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నిమ్మల చోడవరంలో పర్యటన

**రాజుచోడవరం, జూలై 18, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న రాష్ట్ర నీటి పరుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చోడవరం వస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారని తదుపరి శివాలయం వీధిలో జరిగే కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ వారు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పరిశీలిస్తారన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు విజయేంద్ర ప్రసాద్ నిధులతో నిర్మించిన ప్రభుత్వ కళాశాల భవనాలను మంత్రి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కాబట్టి కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

## గాయపడినవ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



చోడవరం గ్రామపంచాయతీ చందక వీధి రోడ్డు ప్రమాదంలో గాయపడిన చొప్ప శివ కుమారుడని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పరామర్శించారు వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం కోసం మంచి డాక్టర్కు చూపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు సిరిపురపు రమేష్, దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు, బొబ్బిలి ప్రసాద్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## పెదకూరపాడులో హోం మంత్రి "అనిత"కు బ్రహ్మరథం పట్టిన టిడిపి శ్రేణులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా బాపట్ల సమీపంలో ఉన్న పెద్దకూరపాడు లో పర్యటించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అక్కడ పార్టీ శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున పోలవరం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ సందర్భంగా ఆ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ సంతృప్తి.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలోని చందనాడ అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు హాజరు పట్టి వారికి అందిస్తున్న భోజనం వారికి సంబంధించిన పూర్తి స్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నాయన అంగన్వాడి నిర్వాహకరాలు వరలక్ష్మి పనితీరును అభినందించారు. అనంతరం బాలింతలకు గర్భిణీ స్త్రీలకు నెలకు అందించిన సరుకులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి ఒక్క బాలింత గర్భిణీ స్త్రీ ఈ పోషకాహారంతో కూడుకున్న ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/19/2025 12:11 AM Page 1






# పిజిఆర్ఎస్‌కు 141 ఫిర్యాదులు



పాడేరు,జూలై18, ప్రభాతవార్త

పాడేరుసమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 141 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ విశాఖపట్నంలో కేంద్ర మంత్రి సమావేశానికి హాజరవ్వడంతో డి ఆర్ ఒ కె. పద్మలత, ఎస్డీసి ఎం వి ఎస్ లోకేశ్వరరావు వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తరణలో దుకాణాలు నష్టపోయిన దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు స్వీకరించారు. డుంబ్రిగుడ మండలం గుంటసీమ గ్రామానికి చెందిన గుమ్మ దన్నమ్మ అటవీ హక్కు పత్రాలు కోసం వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ కన్నెల కట్టు గ్రామానికి చెందిన కె. మాధవరావు, కె. బాబూరావు తదితరులు తాగునీటి లేక ఇబ్బందులు పడుతున్నామని మంచినీటి సదుపాయాలు కల్పించాలని దరఖాస్తును అందజేసారు. రంపచోడవరం మండల కేంద్రానికి చెందిన వీళ్ళ గౌరమ్మ రోడ్డు విస్తరణలో తన షాపును కోల్పోయానని దుకాణం పెట్టి కొనుకుట ప్రత్యామ్నాయ స్థలం మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం బడిమెల కాలనీకి మీదగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పక్కన డ్రైనేజీలు నిర్మించాలని డి.రాజు, టి వెంకటరావు తదితరులు వినతి పత్రం అందజేసారు. సదుపాయాలు ముంచంగిపుట్టు మండలం కుమడ గ్రామానికి సిసి రోడ్డు, డ్రైనేజీ మంజూరు చేయాలని మఠం సింహాద్రి కోరారు. 1100 మీకోసం కాల్ సెంటర్ సేవలను వినియోగం చుకోండి అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికి పరిష్కారం కాకపోయినా సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబరు ఫోన్ చేసి సమాచార తెలుసుకోవచ్చని పిజి ఆర్ ఎస్ నోడల్ అధికారి ఎం. వి. ఎస్. లోకేశ్వరరావు అర్జీదారులకు సూచించారు. అర్జీదారులు కాల్సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. అర్జీల ఎండార్సుమెంటును అర్జీదారులకు రిజిష్టరు పోస్టులో పంపిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్ ఇ జి. వి. ప్రసాద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, పరిశ్రమల శాఖ ఎడి రమణా రావు, సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డా. డి. ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయికి బానిస కావద్దు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - పాలిటెక్నిక్ విద్యార్థులతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

పాడేరు,జూలై18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, అడిషనల్ ఎస్పీ ధీరజ్, పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయికి బానిస కావద్దని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్పీ పిలుపు నిచ్చారు. విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వగ్రామాల్లో...ఆయా ప్రాంతాల్లో ఎవరు అయినా గంజాయి పంట వేసిన, రవాణా చేస్తున్న పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి ని అరికట్టడం లో అందరం భాగస్వాములం కావాలని... గంజాయి అరికట్టడం అని ఎస్పీ పిలుపు ఇచ్చారు. విద్యార్థులు అందరు కష్టపడి చదువు కొని మంచి ఉన్నత స్థానాలకి చేరుకొని వారి తల్లిదండ్రులు కు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.దీనబంధ్, ఎస్ఐ ఎల్.సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కరించాలి

పాడేరు,జూలై18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ మారేడుమిల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను జిల్లా నాయకులను శుక్రవారం కలిసి వివరించారు. ముఖ్యంగా మారేడుమిల్లి ప్రాంతం సభ్యులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కార దిశగా ఆ ప్రాంతంలో సభ్యులకు అసోసియేషన్ రిజిస్ట్రేషన్ మరియు లేబర్ ఇన్సూరెన్స్ వంటి పలు సూచనలను వివరించి ఆ ప్రాంత ఎలక్ట్రిషన్లకు భద్రత ఏర్పాటు కోసం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ ప్రాంతంలో ఎలక్ట్రిషన్లకు రిజిస్ట్రేషన్ లేని కారణంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వారి పనులను చేసుకొని పోవడం వలన లోకల్ గా ఉండేటువంటి ఎలక్ట్రిషన్లకు పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని వాపోయారు.దీనికి పరిష్కార దిశగా అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేయించుటకు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు వంతల గోవిందరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, పాడేరు అధ్యక్షులు పొట్లూరు బబ్లు, హుకుంపేట అధ్యక్షులు పాంగి వెంకటరమణమూర్తి, ఉపాధ్యక్షులు జి. చిట్టిబాబు, మరియు మారేడుమిల్లి నూతన అధ్యక్షులు వి.బాల్రెడ్డి, జగన్, దేవానంద్, సత్తిబాబు, నవీన్ బాబు, ఆనంద్, కృష్ణ, డి బెంజిమెన్, బి బెంజిమెన్ ,వినయ్, కృష్ణంరాజు మరియు సభ్యులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

### - జిసిసి రాష్ట్ర చైర్మన్ శ్రవణ్ కుమార్

డుంబ్రిగుడరూరల్, జూలై 18ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ పనసపొట్టు మోడల్ కాలనీలో శుక్రవారం సుపరి పరిపాలనలో భాగంగా తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించేందుకు ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వ తొలి ఏడదలో అమలు చేసిన పథకాలను వివరిస్తూ రానున్న రోజుల్లో అమలుపరిచే పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తుందని చెప్పారు. ఎన్నికల ముందు ఏదైతే హామీ ఇచ్చారో హామీలన్నీ కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రతి నిరుద్యోగి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టి మోసం చేసిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ మరోపక్క అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భీమరాజు, పాండు, అరకు పార్లమెంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి స్వామి, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ దన్నే రావు, మండల నాయకులు ఆనంద్, గెన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు, అరకు నియోజకవర్గాల్లో 21లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు మరమ్మతులు

పాడేరు,జూలై18, ప్రభాతవార్త



గిరిజన రైతులకు సాగు నీరు అందించేందుకు గాను పాడేరు, అరకు నియోజకవర్గల్లో 21లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు మరమ్మత్తులు చేసి 10 సంవత్సరాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపదనలు పంపగా నిధులు మంజూరు దశ లో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇరిగేషన్ డవలాప్మెంట్ కార్పొరేషన్ విజయనగరం డివిజన్ ఇరిగేషన్ ఈఈ వి. త్రిమూర్తులు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ఆదేశాలు మేరకు అరకు పార్లమెంట్ ఇంచార్జి కిడారి శ్రవణ్ కుమార్ ని, స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిసి చేపట్టబోయే ప్రాజెక్ట్ ల గురించి ఈఈ త్రిమూర్తులు చర్చించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ జేఈ అనుదీప్, కిండంగి సర్పంచ్ శ్రీలక్ష్మి, దుంబేరి విశ్వనాధ్ పాల్గొన్నారు.

## పిఎఫ్‌ను జిసిసి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డ్రైవర్ల వినతి

అరకురూరల్ జూలై 18: ప్రభాతవార్త




గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్ల పిఎఫ్ ను జిసిసి ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆహార భద్రత కమిటీ. ని స్థానిక జిసిసి డ్రైవర్లు కోరారు. శుక్రవారం స్థానిక గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లు కొండబాబు, మొద్దు, నూకరాజు, రమేష్, లు విలేకరులతో మాట్లాడుతూ తాము తమ పిఎఫ్ ను మధ్యవర్తి ద్వారా కట్టడం వల్ల ఆర్థికంగా కొంత నష్టపోతున్నామన్నారు గతంలో తమ పిఎఫ్ ను జిసిసి సంస్థ ద్వారా కట్టేలా చర్యలు తీసుకుంటామని ఉన్నత అధికారులు మాట ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ అమలు కాలేదన్నారు . ఇప్పటికైనా ఆహార భద్రత కమిటీ అధికారులు స్పందించి తమ పిఎఫ్ ను తమ జీతంలో నుంచి మినహాయించి గిరిజన సహకార సంస్థ ద్వారా కట్టేలా చర్యలు తీసుకోవాలని జిసిసి డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు

## జాతీయ రహదారిలో ఒక చోట వెలుగు... మరొకచోట చీకటి

రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త






రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కొన్ని గ్రామాల్లో వెలుగులుతో పండు వెన్నెలలా ఉండగా, మరొక చోట అమావాస్యను తలపిస్తోంది. మండలంలో జడ్డంగి, సింగంపల్లి, వట్టిగడ్డ, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో జాతీయ రహదారికి ఇరుప్రక్కల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినా వినియోగంలోకి రాలేదు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో పంచాయితీల విద్యుత్ స్తంబాలను తొలగించారు. కొండపల్లి, దాకరాయి గ్రామాల్లో దీపాలు వెలుగులు వల్ల ఆగ్రామాలను రాత్రి వేళల్లో గుర్తించే విధంగా ఉంది. ఇటీవల రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై పశువులు బస చేయడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో రాత్రి వేళల్లో వెలిగితే ప్రమాదాలు కొంతవరకూ నివారణ చేయవచ్చు. మండలంలో ఎక్కువగా దూసరపాము.. లబ్బర్తి జంక్షన్ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాద ప్రాంతాలకు చేరువలో హెచ్చరిక బోర్డులు, ఎరుపు చూపే దీపాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రయాణ దూరం చూపేందుకు ఏర్పాటు చేసిన బోర్డులులో తప్పులు తడకగా ఉంది. సింగంపల్లి గ్రామ ఆశ్రమోన్నత పాఠశాలకు సమీపంలో ఏర్పాటు చేసిన బోర్డు దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. చింతూరు 160 కి.మీ దూరం కాగా, 60 కి. మీ అని ఉంది. దీనివల్ల ప్రయాణికులు గమ్య స్థానం చేరేందుకు దోహదపడాల్సిన సమాచారం తెలిపే బోర్డులు ప్రయాణికులను అయోమయంలో పడేలా చేస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ దీపాలు వెలుగులు, బోర్డులల్లో అచ్చు తప్పులను సరిచేయాల్సి ఉంది.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

అరకులోయ, జూలై 18, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం మరియు కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యం లో ప్రతి నెల మూడవ శనివారం జరగ బోయే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ నెల థీమ్ "ప్లాస్టిక్ ఫ్రీ ఫ్యూచర్ అండ్ బీట్ ద పొల్యూషన్" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది కృత్రిమంగా తయారు చేయబడిన పదార్థం అని, ఇది వివిధ రూపాల్లో మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అయిందన్నారు. అలాగే ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ కే బాలరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన ఉపయోగాలను, నష్టాలను వివరించారు. అదేవిధంగా సాసా మెంబర్ జి సంధ్య వారి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోరీకి యత్నించిన యువకులు


హుకుంపేట, జూలై 18: ప్రభాతవార్త



హుకుంపేట మండలం తాడిపుట్టు గ్రామంలో ద్విచక్రవాహనం దొంగత నం చేసి పట్టుకొని పోతున్న వ్యక్తిని అగ్రామస్థులు వెంటాడి పట్టుకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి, తాడిపుట్టు పంచాయతీ కేంద్రం సమీపంలో జర్సి ంగి. సుబ్బారావు వరినాట్లు వేసేందుకు తన ద్విచక్రవాహనంపై వెళ్లి రహదారి పక్కన ద్విచక్ర వాహనం ఉంచి పనులు నిర్వహిస్తుండగా దానిని గమనించిన ఇద్దరు దొంగలు వాహనాన్ని దొంగిలించి తాడిపుట్టు గ్రామం మీదుగా తీసుకొని వెళ్తుండగా దీనిని గమనించి కొందరు గ్రామస్థులు ఈ ద్విచక్ర వాహనం మా గ్రామానికి చెందినవారిది మీరు ఎవరు ఈ వాహనం మీకు ఎలా వచ్చింది అని ప్రశ్నించటంతో దొంగలు భయపడి బండిని వదిలేసి పరుగులు తీసారు. వెంటనే గ్రామస్తులు వారి వెంట పడి ఒక దొంగను పట్టుకొని గ్రామం మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంబానికి కట్టి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చెరుకొని ఆ దొంగను, తను తీసుకొచ్చిన ద్విచక్రవాహనాన్ని ,పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంకో దొంగ ఇటు వైపు పరుగులు తిశారని పోలీసులకు చెప్పిన వారు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే గాలించి ఇంకొక దొంగను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లి అప్పగించారు. ఇదిఇలాఉండగా మండల కేంద్రంలోతరచు దొంగతనాలతొ రెచ్చిపోతున్నారు. చిల్లర దొంగలు మండల కేంద్రంలో బరోడా బ్యాంకు ముందు ఉన్న దుకాణం వద్ద వారం రోజుల్లో రెండు సార్లు దొంగతనం జరిగిందని ఆదుకాణ యాజమాని కొర్ర. లక్ష్మి తెలిపారు. సోమవారం రాత్రి ఆవారంలోనే శనివారం రాత్రి దొంగలు షాపుల్లో ఉన్న దాదాపుగా రూ. 20వేలు విలువైన సామాగ్రి తీసుకెళ్లారని మళ్లి గత రెండు రోజుల క్రిత్రం షాపు తాళాలు పగలకొట్టి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై రెండు సార్లు పోలీసులకు ఫిర్యాధు చేసిన ఫలితం లేదని వాపోయింది. అలాగే జీసీసీ డిపో ఎదురుగా ఉన్న ఇమంది అచ్చియమ్మకు చెందిన బట్టలబడ్డిలో విలువైన బట్టలు దొంగతనం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిల్లర దొంగలు విచ్చలవిడిగా జరగడానికి రాత్రిపూట పోలీసులు గస్తి లేకపోవడం వలన చిల్లర దొ ంగలు రెచ్చిపోతున్న, పోలీసుల ఏమి చెయ్యలేని స్థితిలోఉన్నారు. తరచూ దొంగతనాలు జరుగుతుండడంతొపలువురు తమ షాపుల్లో కాపలా కాచు కునే పరిస్థితి దాపరిచింది. తరచూ దొంగతనాలుతో భయాందోళనగా ఉందని కేంద్ర వాసులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు సరైన నిఘాను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## లెక్టరేట్లో ఉద్యోగులు గ్రీవెన్సుకు ఫిర్యాదులు

పాడేరు,జూలై18, ప్రభాతవార్త



డి ఆర్ఓ కె. పద్మలత, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి ఎం.వి. ఎస్ లోకేశ్వరరావు శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లో గ్రీవెన్సు నిర్వహించారు. ఉద్యోగుల గ్రీవెన్సుకు 6 ఫిర్యాదులు అందాయని డి. ఆర్ ఓ కె. పద్మలత తెలిపారు. చింతపల్లి తాహశీల్దారు కార్యాలయాలనికి చెందిన సీనియర్ సహాయకులు జి.హరికృష్ణ చింతపల్లి నుండి అరకువ్యాలీకి బదిలీ చేయాలని వినతిపత్రం అందజేసారు. పాడేరు మండలం గిరిజన సంక్షేమ శాఖ ఎన్డీసీ కార్యాలయం డిప్యూటీ తాహశీల్దారు కె. దొన్ను తనకు ముంచంగి పుట్టు తాహశీల్దారు కార్యాలయం డిప్యూటేషన్ వేసారని డిప్యూటేషన్ రద్దు చేసి ఎన్డీసీ కార్యాలయం లో నియమించాలని కోరారు. అనంతగిరి మండలం వి. విజయమణి తన భర్త అరకు వ్యాలీ మండలంలో ఉద్యోగం చేస్తున్నారని తనకు అరకువ్యాలీ మండలానికి బదిలీ చేయాలని కోరారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ పదోన్నతులు కల్పించాలని రెవెన్యూ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతుల్లో 9 నెలలుగా జాప్యం జరుగుతుందని ఉద్యోగులకు కల్పించాలని కోరారు. ప్రతీ మూడవ శుక్రవారం కలెక్టరేట్ లో ఉద్యోగుల గ్రీవెన్సు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలియ జేసారు. ఉద్యోగులు గ్రీవెన్సు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పోస్టల్ సేవలు అంతరాయం

పాడేరు,జూలై18, ప్రభాతవార్త

భారత తపాలా శాఖ సేవలు ఈనెల 19 నుంచి 22వ వరకు అంతరాయం కలుగుతుందని పాడేరు డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వై. దిలీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటి 2.0 రోల్ అవుట్ కారణంగా నేటి నుంచి ఐదు రోజుల పాటు పోస్ట్ ఆఫీస్ లో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు గానీ బుకింగ్ లావాదేవీలు జరగవని పేర్కొన్నారు. కావున పాడేరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న జి.మాడుగుల పాడేరు వి.మాడుగుల, హుకుంపేట మండలాల ప్రజలు, పోస్టల్ ఖాతాదారులు గమనించాలని కోరారు. ఈనెల 23వ తేదీ నుంచి యధావిధిగా పోస్టల్ సేవలు అందుబాటులోకి రానుందని తెలిపారు.

## జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరణ

### - ఐటిడి ఏ ఇంచార్జి పిఓజెసి డా.ఎం.జె. అభిషేక్ గౌడ

పాడేరు,జూలై18, ప్రభాతవార్త



జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐటిడిఏ ఇంచార్జి పి ఓ, జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. గిరిజన మహిళా అభ్యర్థులు 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. బి ఎస్సీ నర్సింగ్ విద్యార్హ తలు కలిగి రెండు సంవత్సరాల క్లినికల్ అనుభవం ఉండాలన్నారు. జి ఎన్ ఎం నర్సింగ్ కలిగిన అభ్యర్థులు మూడు సంత్సరాల అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు విశాఖ పట్నంలో 8 నుండి 10 నెలలు శిక్షణ అందించి జర్మన్ బాషను నేర్పిస్తారని చెప్పారు. అనంతరం ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించి జర్మనీ పంపించడం జరుగుతుందన్నారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులకు పంపించడం భారత కరెన్సీలో సుమారు రూ. 2 లక్షల వరకు జీతం పొందు తారని తెలియ జేసారు. అసక్తి కలిగిన గిరిజన మహిళా అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

## 29న పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి శాఖంబరి మహోత్సవాలు

పాడేరు,జూలై 18,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మంతప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి శాఖంబరి మహోత్సవాలు ఈ నెల 20 వ తేదీ(ఆదివారం) ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి శాఖంబరి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని అన్నిరకాల కూరగురలు,పండ్లతో ప్రత్యేకం గా అలంకరించనున్నారు.అంతేకాకుండా అమ్మవారి ఆలయంలో అలాగే ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల కాయగూరలు,ఉల్లి పాయలు,టమోటా తదితర పండ్లతో ప్రత్యేక ఆకర్షణీయంగా అమ్మవారి విగ్రహాన్ని,ఆలయాన్ని అలంకరించనున్నారుఅమావారిసాకాంభరీ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి పేరిట ప్రత్యేక అభిషేకాలు,ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ నిర్వహించనున్నారు. అమ్మవారి శాకాంబరీ మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో అమ్మవారి భక్తులు సహకారంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు.కావునా భక్తులు శాకాంబరీ ఉత్సవాల్లో భక్తులు అదక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు.

## ఉపాధిహామీ సొమ్ములు ఇప్పించాలంటూ నిరసనలు

రాజవొమ్మంగి, ప్రభాతవార్త



జడ్డంగి గ్రామ పంచాయతీ ఆదివాసీ నాయకులు తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు నిరసన కార్యక్రమాన్ని శనివారం జడ్డంగి సచివాలయం వద్ద నిర్వహించి పంచాయితీ కార్య దర్శి నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 8 వారాల నుండి ఉపాధి కూలీలకు వేతనాలు రాకపోవడం దారుణమని అన్నారు. ఉపాధి కూలీల గోడు ఎందుకు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలు చేస్తేనే ప్రభుత్వాలకు ఉపాధి కూలీలు గుర్తు ఉంటారా అంటూ ప్రశ్నించారు వెంటనే ఉపాధి కూలీల వేతనాలు చెల్లించకపోతే ఉద్యమం మండల స్థాయిలో కూడా చేసి ఉపాధి కూలీల సత్తా చాటుతామంటూ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తెడ్ల రాంబాబు, పులిమెట్ల రమణ, మోడిద వేంకటేశులు, మొల్ల లక్ష్మీ, పులిమెట్ల భారతి, తెడ్ల లక్ష్మయ్య, తాటికొండ బంగారం, కొమ్మోజు లక్ష్మీ, తాటికొండ సత్యనారాయణ, పులిమెట్ల అమృతమ్మ, కొండమ్మ, మద్దికొండ కృష్ణ, మఠం భానుమతి, రాటా సోమరాజు, ఉపాధిహామీ వేతనాదారులు పాల్గొన్నారు

## శరభవరంలో పి.4 గ్రామసభ

రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త



శరభవరం సచివాలయం వద్ద శుక్రవారంశరభవరం, కొండపల్లి పంచాయతీల సర్పంచులు లోతా రాజ్యలక్ష్మి, కుంజం జగన్నాధం అధ్యక్షతన పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పి.4 గ్రామసభను నిర్వహించారు. ఈ రెండు పంచాయితీల్లో నేటికీ కనీస సౌకర్యాలు లేని 92 కుటుంబాలను గత సర్వేలో గుర్తించారు. ఆకుటుంబాలు పేదరిక పరిస్థితిపై వివరాలను చదువగా గ్రామసభకు హాజరైనవారు అంగీకారం తెలిపారు ఇంకా ఈ స్థాయిలో ఉన్నవారు వివరాలు ఇస్తే నమోదు చేస్తామని పంచాయితీల కార్యదర్శులు శివ, హేమశ్రీ తెలిపారు. ఈ కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారు కావడానికి కూటమి ప్రభుత్వం నూతన పద్ధతులను శ్రీకారం చు డుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు లోతా రాజ్యలక్ష్మి, కుంజం జగన్నాధం, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, పీసా ప్రతినిధి వెంకటేష్, పంచాయితీ కార్యదర్శులు శివ, హేమశ్రీ, సచివాలయ ఉద్యోగులు, అంగన్ వాడీవర్కర్స్, ఆశవర్కర్స్, రెండు పంచాయితీల గ్రామస్తులు పాల్గొన్నారు.

### పి. 4 గ్రామసభలు వివరాలు ఇవే.. ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించడం జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. పి. 4 గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వెల్లడించారు. 15 తేదీ నుండి 24 తేదీ వరకూ గ్రామసభలు జరుగుతున్నట్లు వెల్లడించారు. 19 తేదీన జడ్డంగి, చెరుకుంపాలెం, 21 తెదీన అమి నాబాద్, చికిలింత, 22 న వాతంగి, లోదొడ్డి, 23 తేదీన తంటికొండ, రాజవొమ్మంగి.. 1, రాజవొమ్మంగి. 2, సచివాలయాలు, 24 తేదీ నవంచంగి, మారేడుబాక పంచాయితీలు కలిపి వంచంగి సచివాలయం వద్ద జరిగే గ్రామసభలతో పి. 4 గ్రామసభలు ముగుస్తాయని ఎంపిడిఓ వివరించారు.

## నేడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ర్యాలీలు.. అవగాహన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదించాలంటూ శనివారం మండలంలో గల అన్ని గ్రామాల్లో ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. వ్యాపారులతో కలిపి అవగాహన సదస్సులను నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శరభవరం, రాజవొమ్మంగి గ్రామాల్లో జరిగే ర్యాలీల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ పాల్గొంటారని ఎంపిడిఓ వెల్లడించారు.



శుక్రవారం ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో టిడిపి సమావేశానికి జోరున వర్షంలో గొడుగుపట్టుకుని వెళ్తున్న సిఎం చంద్రబాబు



టిడిపి పార్లమెంటరీ సభ్యులతో సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## కష్టపడిన వారికి 'కూటమి'లో సముచిత స్థానం: టిడిపి నేత మల్లిక్ నాయుడు



చీపురుపల్లి, జూలై 18, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లిలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా చీపురుపల్లిలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి గరివిడి మండలాలకు ఏఎంసి చైర్మన్ గా నియమితమైన రేగాన రామారావు రెండు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన రామారావును ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల 68వేల 550 రూపాయలను బాధితులైన బండపు రమణ మీసాల లక్ష్మినాయుడుకి మల్లిక్ నాయుడు చేతుల మీదుగా అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఆర్ ఈ సి ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, సారిపాక సురేష్, చీపురుపల్లి గరివిడి మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేలా 'కూటమి' పాలన: ప్రభుత్వ విప్ అశోక్‌బాబు



కంచిలి, జూలై 18, ప్రభాతవార్త: కంచిలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాల పుట్ట అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పి ఎ సి ఎస్ కార్యాలయం వద్ద కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదిన రామారావు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన పిఎసిఎస్ చైర్మన్ కార్యవర్గ సభ్యుల నియామక కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు దాసరి రాజుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చైర్మన్ పైల పురు షోత్తం రెడ్డి, సభ్యులు కిషోర్ పాడి, డాక్టర్ మహాలక్ష్మిలకు సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ కంచిలి పిఎసిఎస్ కార్యాలయంలో గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు అక్రమాలు జరిగాయని అన్నారు. రూ.20 కోట్లు విలువైన ఎరువులు పక్కదారి పట్టించారని చెప్పారు. ఇపుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిజాయితీగల నాయకులకు పదవులు అందించి రైతులకు న్యాయంగా అన్ని సేవలు అందిస్తారని చెప్పారు. తెలుగుదేశంహయాంలో ఎటువంటి అక్రమాలు జరగవని రైతులకు సకాలంలో రుణాలు, అందిస్తారని చెప్పారు. బంగారు కురయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా గౌరీ



పార్వతీపురం, జూలై 18, ప్రభాతవార్త: స్థానిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షురాలిగా నర్సిపురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకురాలు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గొట్టాపు గౌరీ నియమితులయ్యారు. ఏఎంసీ చైర్మన్‌గా నియమితురాలైన గొట్టపు గౌరీ ఎమ్మెల్యే విజయ్ చంద్రని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో కష్టపడిన వారికి మంచి పదవులు దక్కుతాయనేందుకు తానే నిదర్శనమని అన్నారు.తనకు నియోజకవర్గం స్థాయి పదవి ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే ఆశించిన స్థాయిలో కష్టపడి రైతులకు సేవలు చేస్తానని అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు గొట్టాపు వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ చంద్ర విప్లవాత్మక చర్యలతో పార్వతీపురం నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం



దత్తిరాజేరు, జూలై 18, ప్రభాతవార్త:స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిండు గర్భిణి మగ బిడ్డకు జన్మనిచ్చింది. దత్తిరాజేరు గ్రామానికి చెందిన కీర్తి అనే గర్భిణీ శుక్రవారం పురిటి నొప్పులతో ఆరోగ్య కేంద్రంలో జాయిన్ అవ్వగా వైద్యులు డాక్టర్ వెంకటరమణ మరియు సిబ్బంది కీర్తికి వైద్యం అందించి ఫ్రీ డెలివరీ చేయగా మూడు కేజీలు బరువు ఉన్న మగ బిడ్డ పుట్టాడని తెలిపారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## 'వరి విత్తన శుద్ధితోనే అధిక దిగుబడి'

మెరకముడిదాం,జూలై 18, ప్రభాతవార్త: మండలంలోని కొండలావేరు, ఊటపల్లి గ్రామాల్లో రైతులకు ఖరీఫ్ పంటల సాగు, ఇతర అంశాల పట్ల వ్యవసాయ అధికారులు శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ పూడినిర్మల, మండల వ్యవసాయ అధికారిని శ్రావణి తేజ వరి పంటల సమగ్ర సస్యరక్షణ గూర్చి రైతులకు వివరించారు.జిల్లా వనరల కేంద్రం ఏఓ గోవిందమ్మ, ఎం.వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పడకేసిన ఆర్వో ప్లాంట్!

మెరకముడిదాం,జూలై 18, ప్రభాతవార్త: 'నాడు-నేడు' కింద అప్పట్లో ఇచ్చిన ఆర్వో ప్లాంట్‌లు వాడకపోవడంతో తుప్పు పట్టిపోయి బురద మయంగా ఉన్న నీటినే తాగునీటిగా విద్యార్థులు వాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పలు పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్లను వినియోగంలోకి తేవలసిందిగా మండల ప్రజానీకం కోరుతోంది.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం: వైకాపా నేతల భరోసా




చీపురుపల్లి, జూలై 18, ప్రభాతవార్త: అనారోగ్యం కారణంగా అనుమతులు పొంది ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని తమ తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సీనియర్ కార్యకర్తకు శుక్రవారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్‌పి సీనియర్ కార్యకర్త, మాజీ ఏఎంసి డైరెక్టర్ చీపురుపల్లి మండలం గచ్చలవలస గ్రామానికి చెందిన సిమ్మల అప్పన్న ఆరోగ్యం తెలుసుకున్న వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.గవిడి సురేష్, కోరుకొండ దాలయ్య, ప్రభాస కుమార్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## 'మట్టివిగ్రహాలను వాడాలి'



చీపురుపల్లి, జూలై 18, ప్రభాతవార్త: రానున్న వినాయక చవితికి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వాడాలని చీపురుపల్లికి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు కోరారు. శుక్రవారం నాడు చీపురుపల్లి, గరివిడి మండల పరిధిలో విగ్రహాలు తయారు చేస్తున్న ప్రాంతంలో తయారీదారులను ఆయన కలిసి మట్టి విగ్రహాల తయారీ అవగాహన కల్పించారు. బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి : సీడీపీఓ



శృంగవరపుకోట,జూలై 18, ప్రభాతవార్త: బాల్య వివాహ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎస్.కోట అంగన్వాడీ ప్రాజెక్టు సీడీపీఓ అమ్మత తెలిపారు. శుక్రవారం కొత్తపల్లిలో బాల్య వివా హాలను నిర్మూలిద్దాం అంటూ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్లు సుశీల,నాగరత్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ సీహెచ్ లక్ష్మి,కార్యదర్శి ధనలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం స్వప్న కుమారి, సూరిదమ్మ పాల్గొన్నారు.

## 'సూపర్-6'..అంతా మోసం : మాజీ ఎమ్మెల్యే 'బొత్స'



శృంగవరపుకోట,జూలై 18, ప్రభాతవార్త: ఎన్నికల్లో చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అంతా మోసమని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. శుక్రవారం ఎస్.కోట నియోజక వర్గంలోని జామి కేంద్రంలో వైఎస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు కూడా ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. జామి మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్,జడ్పీటీసీ గొర్లె సరయు,ఎంపీపీ సబ్బవరపు అరుణ,వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు,సర్పంచ్,ఎంపీటీసీలు,వైఎస్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన పారిశుద్ధ కార్మికుల సమ్మె : అధికారులతో చర్చలు విఫలం

లక్కవరపుకోట,జూలై 18, ప్రభాతవార్త: మండలంలోని ఎల్ కోట ఎంపీడీవో కార్యాలయం ఎదుట పారిశుద్ధ కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు తమకు జీతాలు పెంచాలని బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తలపెట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది. డిప్యూటీ ఎంపీడీవో కుమార్ టెంట్ వద్దకు వచ్చి కార్మికులతో మాట్లాడినప్పటికీ సమస్య వెంటనే పరిష్కరించాలని పట్టుబడుతూ సమ్మెను కొనసాగిస్తున్నట్టు కార్మిక నాయకులు తెలిపారు.

## పేదల అభివృద్ధే 'కూటమి' ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ జగదీశ్వరి



కురుపాం, జూలై 18, ప్రభాతవార్త: పేదల సంక్షేమ అభివృద్ధి దిశగానే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరిలో పశుసంవర్ధక ఆసుపత్రి నూతన భవనాన్ని ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి ప్రారంభించారు. అనంతరం ఎల్విన్‌పేటలో మండల కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' లో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృధి పనులను వివరించారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలిఅడుగు': ఎమ్మెల్యే లలితకుమారికి ఘనస్వాగతం



లక్కవరపుకోట, జూలై 18, ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నెరవేంచిన టిడిపి పార్టీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. గంగుపూడి దాసులపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించగా అక్కడి ప్రజలు నాయకులు ఎమ్మెల్యే వాహనానికి ఎదురెళ్లి స్వాగతం పలికారు. గంగుబూడి గ్రామానికి తారు రోడ్డు వేస్తానని, ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, యూనిట్ ఇంఛార్జ్ గండి శ్రీరామూర్తి, మాజీ ఎంపిటిసి కర్రీ ఈశ్వరరావు,సర్పంచ్ భూపాల్ నాయుడు పాల్గొన్నారు.

## చీపురుపల్లి ఏఎంసి చైర్మన్‌గా రామారావు



చీపురుపల్లి, జూలై 18, ప్రభాతవార్త: చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రేగాన రామారావును నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేయడంతో రామారావు చైర్మన్‌గా నియమితులయ్యారు. గరివిడి మండలం అప్పన్నవలస గ్రామానికి చెందిన రేగాన రామారావు తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేయడం వలన పార్టీ అధిష్టానం తగిన గుర్తింపునిస్తూ ప్రాధాన్యత కల్పించిందని రామారావు వర్గీయులు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆశీస్సులతో, స్థానిక కూటమి నాయకుల అభిమానంతో రిజర్వేషన్ కేటగిరీలో చైర్మన్ పదవిని కేటాయించడం హర్షణీయమంటూ నియమితులైన రామారావు అన్నారు.

## టీడీపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరిద్దాం: పుష్పశ్రీవాణి



కురుపాం, జూలై 18, ప్రభాతవార్త: టీడీపీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ మోసపూరిత హామీలని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శుక్రవారం గుమ్మ లక్ష్మీపురం మండల కార్యకర్తల సమావేశం చిన్నమేరంగిలో నిర్వహించారు. ఎన్నికల ముందు ప్రజలకు మభ్యపెట్టి సూపర్ సిక్స్ అంటూ అనేక హామీలు ఇచ్చారని నేడు ఆ హామీలు అమలు చేయడం మరిచారని ఇవి ప్రజలకు మోసపూరిత హామీలు గానే మిగిలాయని ఆమె అన్నారు. వైసీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షత్ రాజు,మండల అధ్యక్షుడు డినమయ్యా,పాల్గొన్నారు.

## 'అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు'



గరివిడి, జూలై 18, ప్రభాతవార్త: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని గరివిడి మండల తహశీల్దార్ చింత బంగార్రాజు,మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు ఎరువుల డీలర్లకు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు శుక్రవారం సాయంత్రం గరివిడిలో గల పలు ఎరువుల దుకాణాలను తహసీల్దార్ చింత బంగార్రాజుతో కలసి ఏ ఓ పక్కి ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను, లైసెన్స్ తదితర రికార్డుల ను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు.

## వాడివేడిగా మండల సమావేశం



కురుపాం,జూలై 18, ప్రభాతవార్త: మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో సభ్యులు నిరాశ చెందారు. శుక్రవారం కురుపాం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన జరిగింది. మొదట వ్యవసాయశాఖపై చర్చ జరగాల్సి ఉండగా సంబంధిత అధికారి ఎవరు హాజరు కాకపోవడంతో, విద్యాశాఖపై చర్చ జరిగింది. విద్యాశాఖకు సంబంధించి మండలస్థాయి అధికారులు హాజరు కాకుండా దిగువ స్థాయి సిబ్బంది హాజరు కావడంతో సభ్యులు అడిగిన ప్రశ్నలకు వారి వద్ద సరైన సమాధానం లేకపోవడంతో ఎంపీపీ వెంటనే సమావేశానికి హాజరుకాని మండల అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోను సూచించారు. ఎంపీడీఓ ఉమమేహేశ్వరి మాట్లాడుతూ ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరైరని, మొండెంఖల్ ఎంపీటీసీ ఆరోగ్యం బాగోలేక సమావేశం మధ్యలో వెళ్లారని చెప్పారు. వెంటనే ఏ. ఒ నాని సభ్యుల హాజరు పట్టికను చూపించడంతో సమస్య సద్దుమణిగింది. జడ్పీటీసీ గొర్లి సుజాత, వైస్ ఎంపీపీ అన్నజీ, తహసీల్దార్ జయ ,హౌసింగ్, నీటి పారుదల, పంచా యతీ రాజ్‌శాఖ ఇంజినీర్లు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు పాల్గున్నారు.

## 'గ్రామాభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలి'

కొత్తవలస,జూలై 18, ప్రభాతవార్త: గ్రామ అభివృద్ధిలో మహిళలందరు భాగస్వామ్యం కావాలని ఏపిఎం వెంకట రమణ అన్నారు. శుక్రవారం కొత్తవలస మండల సమాఖ్యలో వీపీఆర్పి రెండవ రోజు శిక్షణలో గ్రామ సంఘాల అధ్యక్షులకు మరియు విఓఏలకు శిక్షణ జరిగింది. ఎపిఎం ఎ.వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, సిసిలు అప్పలనాయుడు, అప్పలస్వామి, భారతి, పద్మలు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'



గుర్ల, జూలై 18, ప్రభాతవార్త: బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామాల్లో తీసుకెళ్లి చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించాలని జిల్లా పరిషత్ ఛైర్మెన్ చిన్న శ్రీను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగింది.బొత్స సందీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి సూర్యనారా యణ రాజు, జెడ్పిటీసి సీర, అప్పలనాయుడు, జమ్ము స్వామినాయుడు, కెంగువ మధు, తోట తిరుపతిరావు, బి.బంగారు నాయుడు, బోల్ల మణి,అట్టాడ రామకృష్ణ పాల్గొన్నారు.

## 'ఫ్రైడే డ్రైడే'.. తీరు పరిశీలన

కొమరాడ,జూలై 18, ప్రభాతవార్త: జ్వరాలకు ప్రధాన కారణమైన దోమలు వ్యాప్తిని నియంత్రించడంలో డ్రైడే కీలమైనదని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు పేర్కొన్నారు. విక్రంపురంలో ఫ్రైడే డ్రైడే జరుగుచున్న తీరును పరిశీలించారు. ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ కౌశిక్, వైద్య సిబ్బంది అనూష, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సేవాభావంతో పనిచేయాలి: పీడీ కనకదుర్గ

బలిజిపేట, జూలై 18, ప్రభాతవార్త: బలిజిపేట మండలం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ కె.కనకదుర్గ ఆధ్వర్యంలో ప్రాజెక్ట పరిధిలో పని చేస్తున్న అంగన్వాడి వర్కర్లతో శుక్రవారం సమాఖ్య కేంద్రం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. టాటా ట్రస్ట్ చారిటబుల్ కోఆర్డినేటర్ కే , ఐసిడిఎస్ ఎఫ్ఏసి సులేఖ, అధికారులు, వర్కర్లు పాల్గొన్నారు.

## చిరుఉద్యోగులపై మంత్రి సంధ్యారాణి కక్షసాధింపు ధోరణి: రాజన్నదొర విమర్శ



సాలూరు, జూలై 18, ప్రభాతవార్త: నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసిన తాను ఏ ఉద్యోగికి కూడా అన్యాయం చేయలేదని అలాగే ఇబ్బంది పెట్టలేదని మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం ఆయన నివాసం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి సంధ్యారాణి నడిమంత్రపు పదవితో కిందస్థాయి ఉద్యోగులను కక్షసాధింపు చర్యలతో ఉద్యోగం తొలగించడం ఇంకా సస్పెండ్ చేయించడం దారుణమని ఫైరయ్యారు. వైస్ చైర్మన్ అప్పలనాయుడు,గిరిరఘు,గొర్లె జగన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 15 కుటుంబాలు వైకాపా నుంచి తెదేపాలో చేరిక



రామభద్రపురం,జూలై 18, ప్రభాతవార్త: బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామానికి చెందిన 15 కుటుంబాలు మీసాల గౌరీశంకర్ మరియు నల్ల కూర్మారావు, పల్లా చంద్రరావు, బేత సోమినాయుడు, సంగిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యేఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మీసాల గౌరీశంకర్, పోతురాజు అప్పలరాజు, గుదే శ్రీను, గుదే లక్ష్మి, మీసాల అప్పలరాజు, మీసాల ఉమ, కిర్ల నాగ మాస్టారు, బొంతలకోటి శంకర్రావు, రీసు నగేష్, కొల్లు భాషా, సమ్మెట్ల సతీష్, వై.నారాయణరావు, వై.శృతి, మస్తాన్, వర్రి వెంకటరావు, పొందూరు సత్యారావు (వార్డు మెంబర్) ఎమ్మెల్యే బేబీనాయన బొబ్బిలి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి తమను టీడీపీ వైపు ఆకర్షితులను చేసిందని, బొబ్బిలి రాజుల వెంట తమ ప్రయాణం ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## వైకాపా ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీరాములు



నెల్లిమర్ల, జూలై 18, ప్రభాతవార్త: నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన కార్మిక రంగ సీనియర్ నాయకుడు కంది శ్రీరాములు వైసీపీ ట్రేడ్ యూనియన్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ రెడ్డి శ్రీరాములకు నియామక ఉత్తర్వులు పంపించారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు గౌతంరెడ్డి ఆ ఉత్తర్వుల్లో తెలిపారు.

## గవర్నర్‌కు వార్షిక ప్రగతి నివేదిక సమర్పించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

మక్కువ,జూలై 18, ప్రభాతవార్త: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కమిషన్ వార్షిక ప్రగతి నివేదికను శుక్రవారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు. గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం, జీవన స్థితి గతులు కల్పించేందుకు కమిషన్ చిత్తశుద్ధితో కృషి చేసిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు గవర్నర్‌కు తెలిపారు. కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి చేసిన సూచనలతో పాటు గిరిజనుల స్థితిగతులు ,చేపట్టాల్సిన చర్యలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు.కమిషన్ చైర్మన్‌గా రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందని, ఆయా సందర్భాలలో కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలు వినతి పత్రాల రూపంలో గిరిజనులు పేర్కొన్న అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు.కమిషన్ చైర్మన్‌గా చైర్మన్ డాక్టర్ శంకరరావు తీసుకున్న చర్యలను గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సందర్భంగా అభినందించారు.

## ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి...



రామభద్రపురం, జూలై 18, ప్రభాతవార్త: మండలంలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ కోరారు. మండల పరిధిలోని బూసాయవలస, రామభద్రపురం జగనన్న కాలనీలను శుక్రవారం పరిశీలించారు. గతంలో మండలానికి 2045 ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 1514 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన 531 ఇళ్లు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని తెలిపారు.

## 'సంక్షేమ పథకాలు అందకపోతే లీగల్ సెల్‌ను ఆశ్రయించండి'



గజపతినగరం, జూలై 18, ప్రభాతవార్త: అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తమ పరిధిలో గల లీగల్ సెల్ అథారిటీను ఆశ్రయించాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిప్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయ ప్రాంగణంలో పేదరిక నిర్మూలన అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వృద్ధాప్య ,వితంతు పింఛన్లు ఎంపికలలో అర్హులైన వారికి అన్యాయం జరిగితే రాతపూర్వకంగా లీగల్ సెల్ అథారిటీకి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దీని ద్వారా అర్హులైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెలుగు ఏపీఎం నారాయణరావు, పానెల్ అడ్వకేట్ జి. సూర్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 79951 98451.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : (1) M/s శ్రీ సాయి సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ మంగదొడ్డి సురేంద్ర & శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, ప్లాట్ నెం. 60, ఇండస్ట్రియల్ ఎస్టేట్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534203 మరియు మరియొక చిరునామా: డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201 మరియు మరియొక చిరునామా: ప్లాట్ నెం.63, 64, 65, 66 & 67, ఐడిఏ నెల్లిమర్ల, విజయనగరం-535002. (2) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. (3) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, డి నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

డిమాండ్ నోటీసు తేది: 04.12.2021, ప్రస్తుత బకాయి మొత్తం: తేది 14.07.2025 నాటికి రూ. 6,64,71,632/- + తేది 15.07.2025 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి సబ్-డివిజన్, భీమవరం మున్సిపాలిటీలోని గునుపూడి గ్రామం వద్ద గల సర్వే నెం.151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157 (దగ్గరలో గల డి నెం.8-7-17), ప్లాట్ నెం.60 నందు విస్తీర్ణం 260.00 చ॥గ॥లులోని జి+3 రెసిడెన్షియల్ భవనం యావత్తు, గునుపూడి ఎస్ఆర్‌ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.150/2015, తేది.08.01.2015 ప్రకారం శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గలదు. హద్దులు : తూర్పు: గాడి సాయిబాబా, ప్లాట్ నెం.72, పడమర: 40' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గాడి అనంత లక్ష్మీ ప్లాట్ నెం.59, దక్షిణం: కామినేని శ్రీకృష్ణ, ప్లాట్ నెం.61.
రిజర్వు ధర : రూ.1,32,00,000/- ధరావత్తు : రూ.13,20,000/- బిడ్ పెంపుదల : రూ.30,000/-

ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం, సర్వే నెం.224 వద్ద విస్తీర్ణం (డాక్యుమెంట్ ప్రకారం ఎకరా 0.17 సెంట్లు (లేదా) 822.80 చ॥గ॥లు) (రోడ్డు కొరకు వదిలిన తరువాత నికర స్థలం ఏరియా 530.38 చ॥గ॥లు) లోని ఖాళీ భూమి శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గల రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.5062/2014 ఎస్ఆర్‌ఓ, భీమవరం ప్రకారం. హద్దులు: తూర్పు: 50 లింకుల రోడ్డు, పడమర: అమ్మకందారులు యొక్క ఆస్తి, ఉత్తరం: విజ్జురోతు భోగేశ్వర రావు మరియు ఇతరులుచే అమ్మిన భూమి, దక్షిణం: గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.
రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.3 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, 16వ మున్సిపల్ వార్డు వద్ద, డోర్ నెం.16/447 దగ్గర, ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 373 చ॥గ॥లు (లేదా) 311.828 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం యావత్తు, మచిలీపట్నం ఎస్ఆర్‌ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1768/2015, తేది. 03.03.2015 ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. హద్దులు: తూర్పు: పచల వెంకట రావు గారి స్థలం, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : రెబ్బ సత్తయ్య గారి స్థలం, దక్షిణం : 10 అ॥ల వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.47,00,000/- ధరావత్తు : రూ.4,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.4 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, డోర్ నెం.16/447 దగ్గర, 16వ మున్సిపల్ వార్డు వద్ద ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 436 చ॥గ॥లులోని స్థలం యావత్తు, మచిలీపట్నం ఎస్ఆర్‌ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1769/2015, తేది.03.03.2015 ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త : మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. హద్దులు : తూర్పు : పినిశెట్టి కామేశ్వర రావు గారి స్థలం, పడమర : కన్నా మురళీ గారి స్థలం, ఉత్తరం : 10 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : నలవతి లక్ష్మీపతి గారి స్థలం.
రిజర్వు ధర : రూ.29,00,000/- ధరావత్తు : రూ.2,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 21-08-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 19-07-2025 నుండి తేది 20-08-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :
(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి, వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్" లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 15.07.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

19-7P□g7exHMNWJQE.qxd:19-7P□g7exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1



# గురుకులాల్లో ఏ ఘటన జరిగినా అధికారులదే బాధ్యత



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### బిసి గురుకుల అధికారుల సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న బిసి గురుకులాల్లో ఏ సంఘటన జరిగినా అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాల్లో చదువుతున్న విద్యా ర్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బిసి గురుకుల సొసైటీ అధికారులతో మంత్రి పొన్నం శుక్రవారం జూమ్ మీటింగ్‌లో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులుతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 327 బిసి గురుకులాల ప్రిన్సిపాల్‌లు, ఆర్సీఓలతో పాటు ఇతర అధికారులు జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. అర్సిఓలు విధిగా గురుకులాలు తనిఖీలు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రిన్సిపాల్‌లు, టీచర్‌లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకు నాణ్య మైన ఆహారం అందించడంలో రాజీపడద్దన్నారు. ఎవరైనా నిరక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని గుర్తు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. అలాగే.పాఠశాలలో శుభ్రత పాటించాలని ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

# పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రణాళిక

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తెలంగాణ సర్కార్ కార్యాచరణను సిద్ధం చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్య కోసం వచ్చే పిల్లలందరికీ క్రమం తప్పకుండా పాలు అందించనున్నారు. అలాగే ఉదయం పూట అల్పాహారం కింద ఉప్మా ఇస్తారు. అంగన్‌వాడీల్లోని 3 నుంచి 6 ఏళ్ల వయసు పిల్లలకు ఇప్పటిదాకా ఒక పూట అన్నం అందిస్తూ రోజుకో గుడ్డు చొప్పున ఇస్తున్నారు. ఇప్పుడు వీరికి అదనంగా 100 మిల్లీ లీటర్ల పాలు, ఉదయం అల్పాహారం కూడా ఇవ్వాలని అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జాతీయ స్థాయిలో పోల్చితే రాష్ట్రంలోని చిన్నారులు వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు, బరువు సరిగా లేనట్లు సర్వేల్లో వెల్లడైంది. ఈ లోపాన్ని అధిగమించేందుకు పలు కార్యక్రమాలను, పోషకాహార ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. కౌమార బాలికలకు చిరుధాన్యాలతో పాటు, పల్లీ చిక్కీలు ఇస్తున్న ప్రభుత్వం కొత్తగా వారి ఇంకా అదనపు పోషకాహారం ఇవ్వాలని యోచిస్తోంది.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పథకాలు

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త:** నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణలక్ష్మి ్మ, షాదీముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు.

గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడొద్దని కోరారు.

నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి




### పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
### ఘనంగా ఇందిరా మహిళాశక్తి సంబురాలు
### మహిళా సంఘాలకు రెండు ఆర్టీసీ బస్సుల అప్పగింత

**చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పనిచేస్తుందని, వారి ఆర్థిక స్వాలంబన సాధిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామీణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సేర్ఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి, ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృత నిశ్చయంతో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు అనేక వ్యాపార, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని పేర్కొన్నారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభు త్వంతో పంచుకోవాలని, నూతన ఓ రవడులతో కొత్త వ్యాపారాలను ఎన్నుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నట్లు చెప్పారు. ప్రతి మహిళ సంఘాలలో చేరాలని సూచించారు. పదహారేళ్ల నుండి 60 ఏళ్ల వృద్ధురాలు వరకు సంఘంలో చేరే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పునరుద్ధరించారు. ఇందిరాగాంధీ మహిళా శక్తి చాటి పాకిస్తాన్ ను గడగడలాడించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు.

ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా గుర్తించబడిందని తెలిపారు. పేదరిక నిర్మూలన అంటే మహిళలు ఆర్థికంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధానిలో నీ శిల్పారామంలో 300 కోట్లతో నిర్మించిన స్టాల్లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాల కోసం ముందస్తుగా పెట్టుబడి సహాయం చేసి మహిళలను ఓనర్లుగా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. సంఘంలోని మహిళలు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు సాధారణ మరణానికి రూ 2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ, 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు మహిళా శక్తి క్యాంటీన్లు, గోడం, మిల్లులు, పెట్రోల్ బంకులు, పౌల్ట్రీ ఫార్మ్స్, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులను వ్యాపార సదుపాయాలుగా అందించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే సంఘాలకు 26 వేల కోట్ల రుణాలను ఇచ్చామని, రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. 18 నెలల కాలంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# ఉద్యాన శాఖలో 175 మంది విస్తరణాధికారుల నియామకం

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** ఉద్యానవన శాఖను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 175 మంది ఉద్యానవన విస్తరణాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా 2026 మార్చి 31 వరకు రాష్ట్ర హార్టి కల్చర్ శాఖ డైరెక్టర్ నియంత్రణలో పనిచేయడానికి ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన నియామకం చేపట్టారు. అత్యదికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 13 మంది, ఖమ్మంలో 12, నల్లగొండ జిల్లాలో 11 మంది, రంగారెడ్డి జిల్లాలో 10, వికా రాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలో 07 గురిని నియమిం చారు. వీరికి నెలకు రూ. 22,750 వేతన ఇవ్వనున్నట్లు ప్రభుత్వం సాధారణ పోస్టులు భర్తీ చేసేవరకు వారే విధుల్లో ఉంటారని వెల్లడించింది. కాగా ఉద్యాన శాఖలో, సాగులో శాస్త్ర సాంకేతిక మెలకువలు, సలహాలు సూచనలను ఇవ్వడానికి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో వ్యవసాయ విస్తరణ అధికారిలాగా ఉద్యాన విస్తరణ అధికారి లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 175 మంది ఉద్యాన విస్తరణ అధికారులల్లో చాలా తక్కువ మంది క్వాలిఫైడ్ వాళ్ళు ఉన్నారు. ఆ విధంగా కాకుండా ఉద్యాన విశ్వవిద్యాలయం డిప్లమా, ఉద్యాన డిగ్రీ చదివిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తే అటు ఉద్యాన రైతులకు, ఉద్యాన పట్టభద్రు లకు లాభం చేకూర్చి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అ శాఖ ఉద్యోగవర్గాలు సూచిస్తున్నాయి.



సర్పంచుల నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

# సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

### న్యాయపోరాటానికి అండగా ఉంటా: మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 18, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సర్పంచులకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌వద్ద రెండు సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకూడదని, వారు తమ స్వంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా సర్పంచులకు ఏ సమస్య వచ్చినా, వారికి అండగా నిలిచానని, ఇప్పుడు కూడా ప్రజా ప్రతినిధుల ఫోరం నాయకునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా, సర్పంచులు చేస్తున్న న్యాయపోరాటానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా స్పందించి, సర్పంచుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా, పెండింగ్ బిల్లులను చెల్లించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా సర్పంచులపై కక్షసాధించటం న్యాయం కాదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ నేతలు గుంటి మధుసూదన్‌రెడ్డి, మాట్ల మధు, రాంపాక నాగయ్య, పూదారి నవీన్‌గౌడ్, నెమలి సుభాష్‌గౌడ్, వెంకటాపూర్ రాజేందర్, కేశబోయిన మల్లేష్, సముద్రాల రమేష్, శారద, కల్పన, రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# భారీగా తగ్గిన పంట విస్తీర్ణం

### 61 లక్షల ఎకరాల్లోనే సాగు

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం పంటల సాగు విస్తీర్ణం భారీగా తగ్గుదల చోటు చేసుకుంది. ఈ సీజన్లో ఇప్పటివరకు కేవలం 46 శాతం భూముల్లోనే రైతులు వివిధ పంటలు సాగు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.32 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలను సాగు చేయాల్సి ఉండగా, కేవలం 61 లక్షల ఎకరాల్లోనే రైతులు పంట సాగు చేశారని వ్యవసాయ శాఖ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. ప్రధాన పంటైన వరి విస్తీర్ణం 62.78 లక్షల ఎకరాలు కాగా, కేవలం 7.78 లక్షల (12.46 శాతం ) ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. అలాగే 48.93 లక్షల ఎకరాలు ఉండే పత్తి 38.57 లక్షల ఎకరాల్లోను, 6.70 లక్షల ఎకరాలు ఉండే కంది 3.44 లక్షల ఎకరాల్లో, 5.21 లక్షల ఎకరాలు ఉండే మొక్కజొన్న 4.50 లక్షల ఎకరాల్లో, 4.20 లక్షల ఎకరాలు ఉండే సోయాబీన్ 3.31 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ తన నివేదికల్లో వెల్లడించింది. వీటితో పాటు పప్పు ధాన్యాలు, నూనె గింజల పంట సాగు కూడా తగ్గిపోయిందని తెలిపిన వ్యవసాయ శాఖ తెలిపింది. ఊహించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్లనే పంట సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# కెసిఆర్‌ది ఫామ్‌హౌజ్ పాలన.. రేవంత్‌ది ప్రజాపాలన

### బండి సంజయ్, కెటిఆర్, హరీశ్ అచానక్ లీడరు అయింద్రు
### బావ, బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు : మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరబాద్, జూలై 18, ప్రభాతవార్త:** పదేళ్ల రాజభోగాలు అనుభవించి పదవి పోయేసరికి షాక్‌లో ఉండి బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు ఏడుస్తున్నారని.. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు తెలంగాణ హక్కుల సాధనకోసమే సిఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు న్నారని వివరణ ఇచ్చారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. కెసిఆర్‌ది ఫాంహౌజ్ పరిపాలన, రేవంత్‌రెడ్డిది ప్రజాపరిపాలన అని అన్నారు. 'మీరు ఫాం హౌజ్ లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్ లోనే పడుకోమంటారా?' జగ్గారెడ్డి నిలదీశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్లారా అని ప్రశ్నించారు. బిఆర్ ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కెసిఆర్ పర్మనెంట్‌గా ఫాంహౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. 'హరీశ్‌రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు?' అని ఆయన అన్నారు. హరీశ్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు ఫైటర్ అని అన్నారు. హరీశ్, కేటీఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు అయింద్రు అని ఆయన వివరించారు. కేటీఆర్ లోకేష్ ను ఎందుకు కలిశావు సమాధానం చెప్పు అని నిలదీశారు.




# డ్రగ్స్‌తో దుబాయిలో చనిపోయిన కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు?

### సొంత చెల్లెలి ఫోన్ ట్యాప్ చేసిన ఘనత కెటిఆర్‌ది
### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** డ్రగ్స్ కారణంగా చనిపోయిన కేదార్ అనే వ్యక్తితో దుబాయ్‌లో పెట్టుబడులు పెట్టించిందెవరు? కెటిఆర్‌కు మృతుడికి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముంది? అని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిలదీశారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సొంత చెల్లెలి ఫోన్ ట్యాపింగ్ చేసిన కెటిఆర్ ఖమ్మం చౌరాస్తాలో కూర్చుని కమ్మని ముచ్చట్లు చెబుతున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం విచారణ జరుగుతోందని అలాంటిది కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మా మంత్రుల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని చెబుతున్న కేటీఆర్ రాత్రి కలగన్నారా అని ఎద్దేవా చేశారు. నీటి కేటాయింపుల్లో మన వాటా మనకు దక్కాల్సిందేనని చెప్పారు. కేటీఆర్ రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారని కానీ గత పదేళ్ల చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని మాట్లాడుతున్న కెటిఆర్‌కుకు కళ్లు కనపడటంలేదా అని నిలదీశారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల సీఎంలను ఢిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చిం చేందుకే వారిని రప్పించినట్లు పత్రికా ప్రకటన కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్‌ఎస్ నేతలు ప్రెస్‌మీట్లు పెట్టి ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 229

**హైదరాబాద్ (బేగంపేట) జూలై 18, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణిలో మొత్తం 229 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సం బంధించి 63 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 27 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 59 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్ చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

# ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు

### మాజీ సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** సర్పంచులు కూడా ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మీ పోరాటానికి మేము అండగా ఉంటామని ప్రభుత్వం బిల్లులు చెల్లించే వరకు పోరాటం చేసి సాధించుకోవాలి ఎవరు కూడా అధైర్య మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జోన్ ఇందిరాపార్క్ వద్ద పెండింగ్ లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సర్పంచ్‌ల మహాధర్నా జరిగింది. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకుపెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జేఏసీ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ పూదూరి నవీన్‌గౌడ్ రాజేందర్ అంజయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై మద్దతు తెలిపారు.

# గచ్చిబౌలి స్థలాలను భాగ్యనగర్ టిఎన్‌జిఒలకే కేటాయించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** గచ్చిబౌలి స్థలాలను భాగ్యనగర్ టిఎన్‌జి వోలకే కేటాయించాలని కోరుతూ టిఎన్‌జివో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకి విజ్ఞప్తి చేసింది. గచ్చిబౌలి భాగ్యనగర్ తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫిసర్ మ్యుచివల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి .. తమకు కేటాయించిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు తమది అంటు స్థలం కబ్జాకు యత్నిస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆ స్థలాలను గత ఉత్తర్వుల మేరకు బిటిఎన్‌జీవోస్ సొసైటీకి కేటాయించాలని టిఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఏం హుస్సేని ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు టిఎన్‌జివో కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కొండలు రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావుతోపాటు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రిని శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేసినట్టు టిఎన్‌జివో సంఘం నేతలు తెలిపారు. స్పందించిన సిఎస్.. తప్పకుండా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు టిఎన్‌జివో సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. దాదాపు 4 వేల మంది రిటైర్ ఉద్యోగులు, సర్వీసులో ఉన్న ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని.. ఆ స్థలాలను వారికి కేటాయించాలని సిఎస్‌ని, ముఖ్యమంత్రి కార్యదర్శిని కోరినట్టు వారు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# మల్కాజిగిరిలో గూండా పాలన

### పోలీసుల బానిసగిరి భరించలేం : కెటిఆర్

**హైదరాబాద్ (మల్కాజిగిరి), జూలై 18, ప్రభాతవార్త :** మల్కాజిగిరిలో కాంగ్రెస్ నేతలు గూండాగాళ్లలా ప్రవర్తిస్తుండగా, వారిని నియంత్రించాల్సిన పోలీస్ యంత్రాంగం వారికి ఆశ్రయం ఇచ్చే స్థాయికి దిగజారిందని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కార్యకర్తలపై దాడులు చేసిన కాంగ్రెస్ గూండాలను కాపాడేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 'అక్కడక్కడ పిచ్చికుక్కలు ఉంటాయని విన్నాం. కానీ మల్కాజిగిరిలో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారు. దాడిచేసి కూడా తిరిగి గూండాగాళ్లలా సవాలు విసురుతున్నారు. ఇంతకీ పోలీసులు ఎవరి పక్షంగా ఉన్నారు?' అని కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు.

**చిల్లర రాజకీయాలకు బానిసలైన పోలీసులు**

'గుళ్ల దగ్గర చెక్కుల పంపిణీకి వెళ్లిన మా నాయకులపై దాడిచేసిన వారిని వదిలేసి, రీట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నాయి. ఇలాంటి పోలీస్ వ్యవస్థ ఎలా న్యాయాన్ని పరిరక్షించగలదు? ప్రజల రక్షణ బాధ్యత వహించాల్సిన వారు - ఇప్పుడు దాడులు చేసే వారికే బాసటగా నిలుస్తున్నారు' అని విమర్శల వర్షం కురిపించారు.'ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి సిద్దిపేటలో హరీశ్‌రావు కార్యాలయం మీద దాడి చేసినప్పుడు పోలీసులు ఒక్క అడుగు ముందుకువేయలేదు. కానీ బీఆర్ఎస్ కార్యకర్తలు ట్వీట్ చేస్తే మాత్రం చట్టం మొహం చూపుతోంది. ఇదేం న్యాయం?' అని ప్రశ్నించారు.

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం కావాల్సిందే

### మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు

**హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త:** బీసీలు అందరితోపాటు సమాజంలో గౌరవంగా బతకా లంటే తప్పనిసరిగా బిసిలకు రక్షణ చట్టం కావాల్సిందేనని ఆల్ ఇండియా బిఎస్పీ పార్టీ జాతీయ కోఆర్డినేటర్, విశ్రాంత డిజిపి డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి మాజీ ఐఏఎస్ చిరంజవులు, విజెఆర్ నారగోని తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో బిసిలు అనచివేతకు గురవుతున్నా రన్నారు. గతంలో ఎస్సీలపై దాడులు జరగడంతో ఎస్సీ రక్షణ చట్టం వచ్చిందని ఇప్పుడు బీసీలు మాట్లాడ డానికే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల బీసీ రాజకీయ నాయకులు అనేక దాడులు చేస్తున్నారని అందులో భాగంగానే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపైనా దాడి జరిగిందన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమానత్వాన్ని హామీ ఇస్తున్నప్పటికీ, బిసిలు ఇంకా వివక్ష, దౌర్జన్యం, సామాజిక బహిష్కరణకు గురవు తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక చారి త్రకమైన రక్షణ చట్టాన్ని రూపొం దించాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన తరగతులపై 'వివక్ష, అణచివేత నిరోధక చట్టం, 2025' అనే ముసాయి దాను బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకులు విడుదల చేసారు. ఈ చట్టం ద్వారా బీసీలపై జరిగే సామాజిక, ఆర్థిక, శారీరక అణచివేతను నిరోధించడంతోపాటు, బాధితులకు న్యాయం, గౌరవం, పునరావాసం కల్పించేందుకు నూతన నిబంధనలు రూపొందించ బడ్డాయన్నారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే, రాష్ట్రంలోని బీసీ వర్గాలపై జరిగే వివక్షను సమూలంగా అరికట్టగలదని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేం దర్‌గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, వివిధ సంచార జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో అభివాదంచేస్తున్న పూర్ణచందర్‌రావు, చిరంజీవులు, సూర్యారావు, విజెఆర్ నారగోని తదితరులు

# పుట్టినప్పటి నుంచే ప్రణాళిక



బాధ్యతలు మీద పడేకొద్దీ ఆర్థిక ప్రణాళికల్లో జాగ్రత్తలూ ముఖ్యమే. ఆర్థికంగా దృఢంగా ఉన్నప్పుడే భవిష్యత్ బాగుంటుంది. అయితే కొత్తగా అమ్మానాన్నలు అయిన వారిలో ఈ జాగ్రత్తలు కొరవడు తున్నాయి. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముందుచూపు లేకపోవడం, భవిష్యత్ అవసరాలపై అలసత్వం తలకి మించిన భారం అవుతున్నాయి. అందుకే పిల్లలు పుట్టాక ఆర్థిక ఇబ్బందులు రావొద్దంటే ఆర్థిక ప్రణాళిక తప్పక వేసుకోవాలి అంటున్నారు. ఆర్థిక నిపుణులు

- పిల్లల భవిష్యత్ బాగుండాలని బోలెడు కలలు కంటాం. ఏవేవో ప్లాన్లు వేసుకుంటాం. తీరా ఆచరణలో పెట్టాలంటే వెనకాడతాం దానికి మనం చెప్పే కారణాలు.. సంపాదన సరిపోవడం లేదు, పిల్లలు కాస్త పెద్దయ్యాక మొదలు పెడతాను ఇలా చాలానే ఉంటాయి. కానీ, ఈ అలసత్వం చిన్నారుల భవిష్యత్ అవసరాలపై పడుతుందని తెలుసా! వాళ్లు పెద్దయ్యాక ఒకేసారి వారి ఆర్థిక అవసరాలు తీర్చడం కష్టం అందుకే చిన్నారి పుట్టినప్పటి నుంచి సేవింగ్స్ మొదలు పెట్టాలి. ..
- చిన్నపిల్లలంటే పుట్టినప్పటి నుంచీ బోలెడన్ని ఖర్చులు, మధ్య మధ్యలో అనారోగ్యాలు. ఇలాంటి ఖర్చుల కోసం పిల్లలు పుట్టిన వెంటనే బేబీ సేవింగ్స్ ఖాతాని తీసుకుంటే ఏది ప్రత్యుత్తరం మొత్తం అందులో దాచుకుంటే ఆపదలో ఆదుకుంటాయి.
- ఈ రోజుల్లో ఉన్నత చదువులంటే లక్షలతో కూడుకున్న పని. అమ్మాయి అయితే పెళ్లి అప్పుడు అదనం. అందుకే భవిష్యత్ అవసరాల కోసం వైల్డ్ ప్లాన్ ఒకటి తీసుకోవాలి. దేనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా పథకాలు అందుబాటులోకి తెచ్చాయి. వాటిలో చిన్నారి భవిష్యతు ఏది మంచిదో చూసి ఎంచుకుంటే సరి.
- కుటుంబం సురక్షితంగా ఉండేందుకు టర్మ్ పాలసీ తప్పక ఉండాలంటున్నారు. అంతేకాదు.. పిల్లలకి ఆర్థిక స్వాతంత్రం వచ్చేవరకు కొనసాగించాలని అంటున్నారు నిపుణులు.
- కొత్తగా తల్లిదండ్రులు అయినవారు కనీసం ఆరు నెలలకు సరిపడా ఖర్చులను పక్కన పెట్టుకోవాలి. అనుకోని ఇబ్బందుల నుంచి ఇవే కాపాడతాయి.
- వీటన్నింటిని చిన్నారి చిన్నవయసులో మొదలు పెడితే ఎక్కువ డబ్బు పొదుపు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే పిల్లల పొదుపు విషయంలో భార్యాభర్తలిద్దరూ కలిసే నిర్ణయం తీసుకోవాలంటున్నారు నిపుణులు. □

# అమ్మాయిలు .. అద్భుతాలు సృష్టించారు

**ఇద్దరూ పేదింటి అమ్మాయిలే. కానీ జీవితాల్ని చదివారు. నాన్నల నుంచి స్ఫూర్తిని పొందారు. వాళ్ల కష్టానికి తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అద్భుతాలు సృష్టించారు. అడపా స్ఫూర్తి, చిట్టోజు స్వర్ణ. ఈ భద్రాద్రి జిల్లా అమ్మాయిల సృజనాత్మక ప్రయాణం తెలుసుకుందాం..**

నాన్న ఇంజిన్లకు మరమ్మతులు చేస్తుంటే ఆసక్తిగా చూసేది **అడపా స్ఫూర్తి.** తోచిన సాయమూ చేసేది. దానికితోడు అన్నయ్య చదివేదీ ఎలక్ట్రికల్ విద్యే. వాళ్లిద్దరినీ చూసి, ఎలక్ట్రికల్ ఇంజినీర్ అవ్వాలనుకుంది స్ఫూర్తి. ఈమెది. మణుగూరు. నాన్న ప్రవీణ్ కుమార్, అమ్మ ప్రీతి. పదో తరగతి తన కల దిశగానే అడుగులేద్దామనుకుంది స్ఫూర్తి. కానీ ఇంటర్‌లో బైపిసిలో చేర్చారు. అది నచ్చక ఐటిఐ కళాశాలలోని అడ్వాన్సడ్ ట్రైనింగ్ సెంటర్‌లో మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ కోర్సులో చేరింది. యూట్యూబ్‌లో హోమ్‌మేడ్ వాహనాల తయారీ చూసి తనూ బ్యాటరీల సాయంతో నడిచే వాహనాన్ని తయారుచేయాలనుకుంది.కానీ దానికి తగ్గ ఆర్థిక స్థితి ఇంట్లో లేదు. దీంతో ఆ ఖర్చు భరించలేమన్నారట. నిరాశ పడలేదామె. కొత్తగా ఆలోచించింది. తండ్రి మెకానిక్ షెడ్‌లో నిరుపయోగంగా ఉన్న ఇనుప సామగ్రిని వాహనం తయారీకి ఉపయోగించాలనుకుంది. ముందు డిజైనింగ్ సిద్ధం చేసుకుని అందుకు అవసరమైన బ్యాటరీలు, ఐరన్ షీట్లు, టైర్లు, ఎలక్ట్రికల్ సామగ్రిని సమకూర్చుకుంది. కానీ తను అనుకున్నట్టుగా రాలేదు. దీంతో మరో డిజైన్ సిద్ధం చేసుకుని తిరిగి ప్రయత్నించింది. రెండు నెలల్లోనే ఇద్దరు ప్రయాణించేలా ఎలక్ట్రికల్ వాహనాన్ని తయారుచేసింది. దానికి 'ఎకో వారియర్' అని పేరు పెట్టింది. ఇది రెండున్నర గంటల ఛార్జింగ్‌తో 40 కి.మీ ప్రయాణిస్తుంది. దానిలో నాన్నతో కలిసి ప్రయాణించడమే కాదు, కళాశాలకీ తీసుకెళ్లింది. దాని చూసిన అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఆమె ప్రయత్నాన్ని అభినందించారు కూడా. 'నా ఈవి తయారీకి రూ.40 వేలు ఖర్చయ్యింది. కోరుకుంటే ఎవరికైనా రూ.80వేలతో రెండు నెలల్లో చేసివ్వగలను. ఈ ప్రయత్నం నా ఆత్మవిశ్వాసం పెంచింది. ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించిన సంస్థ ఏర్పాటుచేయడం, తక్కువ ధరకే ఈవిలను అందించడం నా లక్ష్యాలు అంటోంది స్ఫూర్తి.




స్ఫూర్తి



స్వర్ణ

**చిట్టోజు స్వర్ణ ....**
తరతరాలుగా కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న కుటుంబం. దానికి తను చదువుకున్న విద్యను జోడించాలనుకుంది చిట్టోజు స్వర్ణ. ఈమెది ఇల్లెందు మండలంలోని బొజ్జాయిగూడెం. నాన్న మోహనాచారి వడ్రంగి, అమ్మ నిర్మల. ముగ్గురు కూతుళ్లలో చిన్నది స్వర్ణ. అగ్రికల్చర్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. వడ్రంగి పనులతో కుటుంబాన్ని నడిపిస్తోన్న తండ్రికి సాయంగా నిలవాలనుకుంది. ప్రభుత్వ కొలువులకు ప్రయత్నిస్తే కొద్దిలో చేజారాయి. అప్పుడే సాంకేతికతను ఉపయోగించి రైతులకు ఉపయోగపడేలా కల్టివేటర్లను తయారు చేయాలనుకుంది. ఆలోచనను నాన్నతో పంచుకుంటే ఆయనా ప్రోత్సహించారు. దీంతో పరిశోధన చేసి, వ్యవసాయానికి పనికొచ్చే కల్టివేటర్లను తయారుచేసింది. ఎవరి సాయమూ లేకుండా ఒక్కరే వినియోగించేలా వీటిని తీర్చిదిద్దింది. కూలీల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో మొక్కజొన్న, మిరప, వేరుశనగ రైతులకు ఇవి ప్రయోజనకరంగా మారాయి. ఈ సంగతులన్నీ యూట్యూబ్‌లో పోస్ట్ చేసేది స్వర్ణ. దీంతో తెలుగు రాష్ట్రాలే కాదు, కర్ణాటక, మహారాష్ట్ర సహా ఇతర ప్రాంతాల నుంచీ అర్డర్లు మొదలయ్యాయి. మార్కెట్లో పేరొందిన 7 హెచ్‌పి మోటార్ల ధర రూ. 40 వేల వరకూ ఉంటుంది. నేను సింగిల్‌వీల్ కల్టివేటర్‌ని రూ.26 వేలు, డబుల్ వీల్ వాటిని రూ.28 వేలకే అందిస్తున్నా. అలాగని నాణ్యతలో రాజీపడలేదు. సొంత పెట్టుబడితో మొదలుపెట్టాం. ఇప్పుడు 60 కల్టివేటర్ల వరకూ తయారుచేస్తున్నా. కుటుంబ పరిస్థితుల రీత్యా తాజాగా రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణం కోసం దరఖాస్తు చేసుకున్నా. ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహిస్తే నేను రాణిస్తూనే మరికొందరికీ ఉపాధి కల్పిస్తానంటోంది స్వర్ణ. □

# రెయిన్ కోట్లలో తడిసొద్దామిలా!

ఫ్యాషన్ ఫ్యాషన్

అలా అలా నాలుగు చినుకులు ప్రారంభమయ్యాయంటే తడిసొచ్చేందుకు పిల్లలు ఎంతో సంబర పడుతుంటారు. సరదాగా తడవడాన్ని ఇష్టపడని అమ్మాయిలుండరు. మామూలుగా అయితే కాస్త తడి తగిలితే చిరాకుపడ్తుంటాం. అలాంటిది ఏకంగా తడవడమో? అమ్మ వద్దంటుంది. వాన రమ్మంటుంది. వానస్తోందని ఇల్లు కదలకుండా కూర్చుంటామా? సరదాకైనా తడవాలి. అలా కాలేజీ, ఆఫీసులకు వెళ్లడనికైనా ఎంతో కొంత తడవాలి. ఇప్పుడంటే రకరకాల రంగుల్లో, హంగుల్లో, డిజైన్ల గొడుగులొచ్చాయి. కానీ అంతకంటే రెయిన్‌కోట్లు ధరిస్తే వాననుండి రక్షణ వేషమూ బాగుంటుంది. గాలికి ఎగిరిపోతుందన్న బెంగ ఉండదు,జల్లులకు దుస్తులు తడిసే బాధ అంతకన్నా ఉండదు. పైగా హ్యాండ్ బ్యాగ్, ఏమైనా లగేజ్ ఉన్నా సురక్షితంగా తీసుకెళ్లొచ్చు. బైకు మీదా దూసుకెళ్లొచ్చు. మరీ చిన్న పిల్లలు స్కూలుకి వేసుకెళ్తున్నట్లు ఉంటుంది. ఇప్పుడేం వేసుకుంటాం... ఈ రెయిన్‌కోట్లు అంటారా? ఏ మాత్రం ఎబ్బెట్టుగా ఉన్నా అమ్మాయిలకిసూట్ కాదు. అమ్మాయిలకు ప్రత్యేకంగా, స్టైలిష్ రెయిన్ కోట్లను రూపకల్పన చేస్తున్నారు. అచ్చంగా స్టైలిష్ కుర్తీనే వేసుకున్నట్టు లేదూ? వాటర్ ప్రూఫ్ టెక్నాలజీతో కొత్తరకం వస్త్రాలను వీటికోసం వినియోగిస్తున్నారు. పైగా బరువూ తక్కువేనట. అంటే వీటిని వేసుకోవడమూ తేలిక. ఫ్యాషన్‌కి ఏ మాత్రం అంతరాయం కాదు. ఇంకా చినుకు మీద పడకుండా ఎక్కడికైనా వెళ్లిపోవచ్చు. ఇంతకన్నా మనికి మాత్రం చినుకుల్లో ఫ్యాషన్‌లో తడిసిపోవచ్చు. .











# మసాలా స్వీట్ కార్న్ వడ



కావలసినవి:
స్వీట్ కార్న్ : కప్పు
పెసర పిండి కప్పు,
బియ్యపిండి పావుకప్పు, ఉల్లి ముక్కలు పావు కప్పు, క్యాప్సికమ్ ముక్కలు పావు కప్పు, కొత్తిమీర తురుము 2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి ముద్ద పావుట ీస్పూను, కారం టీస్పూను, పసుపు పావుటీస్పూను, నిమ్మరసం టీస్పూను, ఉప్పు తగినంత, చాట్ మసాలా, టీస్పూను, నూనె వేయించడానికి సరిపడా.

**తయారుచేసూ విధానం :** స్వీట్‌కార్న్ కచ్చాపచ్చాగా రుబ్బాలి. అందులోనే మిగిలిన అన్ని దినుసులూ వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని కొంచెంకొంచెంగా తీసుకుని వడల్లా వత్తి కాగిన నూనెలో వేయించి ఆపై చాట్‌మసాలా చల్లి గ్రీన్ చట్నీతో అందిస్తే సరి. □

**చెలి చిట్కా**

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది. □

# గోంగూర ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఆకుకూరల్లో మిక్కిలి ప్రశస్తమైనది గోంగూర గోగు మరియు కూర అనే రెండు తెలుగు పదాల కలయికనే గోంగూర అని చెప్పువచ్చు. ఆకలిని కల్గించే గోగుని ఫ్లాక్స్ పంటగా ఇండియాలో ఎక్కువగా పండిస్తారు. గోంగూరని ప్రపంచ మాతటా అన్ని వంటకాల్లో వేసే ఆకుకూర. దీని శాస్త్రీయ నామం హైబిస్కస్ సబార్డిఫా. ఇది హైబిస్కస్ కుటుంబానికి చెందినది. గోంగూర ఆంధ్రుల ఇష్టమైన ఆహారం దీన్ని ఆంధ్రమాద, ఆంధ్రమతం, శాకంబరీ వరప్రసాధం, సచ్ఛఫల, ఉష్ప్రప్రియ, పుంటికూర, గోగాకు, పులిచకీరై పీలుపులి వెండలాల్ అంబాడీ, పట్వా, మెస్తా, గోర్క్యారా, గోగు, పుండిపల్లె, పుల్లని పాలకూర అని వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో దాదాపు 30 రకాల పేర్లతో పిలుస్తారు. గోంగూర అంటే జీవశాస్త్రంలో ఏదో ఒకటి అని అర్థం. గోంగూర కాడల్ని బట్టి గోంగూర రెండు రకాలు. తెల్ల గోంగూర లేదా ఆకుపచ్చ గోంగూరని కెనఫ్ లీవ్స్ అని, ఎర్ర గోంగూరని రోసెల్లా ఆకులు అని అంటారు. అంతేకాకుండా సంస్కృతంలో పీలు, ఆమ్లపీలు, కంటకపీలు అని,హిందీలో లాల్‌బారి అని అంటారు. గోంగూర జాతుల్లో దాదాపు 300 దాకా ప్రపంచమంతటా సంవత్సరం పొడవునా పండిస్తారు. దీన్ని ఎక్కువ వేసవిలో వర్షాకాలంలో ఎక్కువగా పండిస్తారు. దీనిలో దేశవాళీ గోంగూర, పుల్లగోంగూర,ధనానారి గోంగూర (ముళ్ళున్న గోంగూర) అని మూడు రకాలు. పొలాల్లో పెరటిలో, కాల్వగట్లలో, తోటల్లో పండించే గోంగూరని మంచి గోంగూరని, కొండ ఆటవీప్రాంతాల్లో, గిరిజన తెగల్లో పండించే గోంగూరని కొండ గోంగూరని అంటారు. గోంగూర ఆకులు చేదుగా, కొద్దిగా జిగురుగా ఉండి రుచికి ఆమ్లంగా, పుల్లగా ఉండడం వల్ల పులిచింతాకు అని అంటారు. ఎర్రగోంగూర ఆకులో ఎక్కువగా విటమిన్ సి, ఆక్సాలిక్ ఆసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల ఇది రుచికరమైన పోషక ఆహారం. గోంగూర ఆకులే కాకుండా పూలు, గింజలు, కాడలు వేర్లు కూడా ఉపయోగపడతాయి. దీనిలో ఉండే పోషకాలు, ఆంటి ఆక్సిడెట్ల వల్ల ఒక ప్రత్యేకమైన టార్ట్‌ఫ్లేవర్‌కి ప్రసిద్ధి చెందింది. ఔషధ గుణాల్లో, రుచిలో దీన్ని తలదన్నే ఆకుకూరే లేదు. ఇది ఒక బహుముఖ మూలిక అని చెప్పవచ్చు.

**పోషక విలువలు :** 10 గ్రా. గోంగూరలో ఉన్న పోషకాలు. తేమ: 86.2, కేలరీలు: 26, ప్రోటీన్స్ : 1.7 గ్రా. కార్బొహైడ్రేట్స్: 10 గ్రా. క్రొవ్వు : 1.1 గ్రా, ఫైబర్ : 3.1 గ్రా, కాల్షియం : 172 మి.గ్రా. పొటాషియం: 321 మి.గ్రా. సోడియం : 980 మి.గ్రా. ఫాస్పరస్ : 40 మాంగనీస్: 8%, మెగ్నీషియం : 10%, విటమిన్‌లు: 2,900 ఐయు. విటన్ సి : 20 మి.గ్రా. మాలిక్ ఆసిడ్ : 1.25%, పెక్టిన్ : 3.19%, మినరల్స్: 75 మి.గ్రా. ఐరన్ : 11 %

**ఆరోగ్య ప్రయోజనాలు :** వేడి, బలాన్ని కల్గించే గోంగూర రుచిలో ఆరోగ్యంలో శ్రేష్టమైనది. **కాలేయంకు రక్షణ :** లివర్‌లోని టాక్సిన్స్‌ని డీటాక్సిఫై చేసి లివర్ కణాల సంఖ్యను పెంచి లివర్‌కి బలాన్ని చేకూర్చుతుంది. ఇది శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరిచి లివర్‌పై ఒత్తిడిని తగ్గిస్తుంది. దీనివల్ల జాండీస్, ఫ్యాటీలివర్, గ్రోసిస్ వంటి వ్యాధులు రావు.

**జీర్ణక్రియ :** ఇది చెడు కేలరీల్ని బర్న్ చేయడం, స్టార్చ్‌ని విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియని మెరుగుపరు స్తుంది. ఇది జీర్ణక్రియకి ఎనర్జీ బూస్టర్‌గా పని చేస్తుంది. గోంగూరలోని ఐరన్ వల్ల అధిక ఆకలిని ఫిస్టులా, పొట్ట ఉబ్బరం, కడుపులో మంట తగ్గించి, ప్రేగు కదలికల్ని ప్రోత్సహించి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడు తుంది. ప్రేగు కండరాల్ని బలపరిచి గట్‌హెల్త్‌ని మెరుగుపరుస్తుంది.

**రక్తశుద్ధికి:** గోంగూరలోని ఐరన్, విటమిన్ సి రక్తంలో హీమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనతని, అధిక రక్త స్రావాల్ని తగ్గిస్తుంది. ఇది లింఫాటిక్ రక్తప్రసరణకి మంచిది. ఫోలేట్స్, విటమిన్ బి6 వల్ల హీమోస్టాసిస్ స్థాయిల్ని నిర్వహిస్తుంది. ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది. ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, కణాలకి ఆక్సిజన్ సరఫరా చేసి ఎనర్జీ లెవల్స్‌ని పెంచి రక్తాన్ని శుద్ధిచేస్తుంది. స్ప్లీన్ వ్యాధుల్ని నివారిస్తుంది. □

# బియ్యం పురుగు పట్టకుండా..



ఎక్కువ మొత్తంలో బియ్యం కొన్నప్పుడు పురుగు పట్టకుండా ముందుగానే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. మరీ దీనికోసం కొన్ని చిట్కాలు ప్రయత్నించవచ్చంటున్నారు నిపుణులు.

**కర్పూరం..** కర్పూరం వెదజల్లే ఘాటైన సువాసన పురుగులు పట్టచ్చు. అందుకే బియ్యంలో తడి చేర కుండా వల్ల బియ్యంలో పురుగులు చేరవు. కొన్ని కర్పూరం బిళ్లలను తీసుకొని మెత్తని పొడిగా చేసుకోవలి. దీన్ని కాస్త మందంగా ఉండే నూలు వస్త్రంలో చుట్టి బియ్యం పెడితే సరిపోతుంది.

**ఇంగువ..** వంటల్లో విరివిగా ఉపయోగించే ఇంగువ కూడా బియ్యంలో పురుగులు చేరకుండా కాపాడుతుంది. దీనికి కారణం ఇది వెదజల్లే ఘాటైన వాసనే. దీన్ని కొద్దిగా బియ్యంలో కలిపితే సరిపోతుంది. బిర్యానీ ఆకులను ఉపయోగించినా ఇదే ఫలితం కనిపిస్తుంది.



**బోరిక్ పౌడర్..** బియ్యంలో పురుగులు పెరగడానికి తేమ కూడా ఒక కారణమే. కొంతమంది బియ్యాన్ని ఒకేసారి తెచ్చి ఇంట్లో నిల్వ చేస్తారు. ఈ అయితే కొన్నిసార్లు బియ్యంలో తేమ చేరే అవకాశం ఉంటుంది. ఫలితంగా చూసుకోవాలి. దీని కోసం బియ్యంలో కొద్దిగా బోరిక్ పౌడర్ కలపాలి. ఇది బియ్యంలో చేరిన తేమను పీల్చేసుకుంటుంది. అందులో పురుగులు చేరకుండా ఉంటాయి అంటున్నారు. □

# శ్రీకృష్ణుడి విశ్వరూపం




కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు విశ్వరూపాన్ని దర్శింపచేశాడు. అంతేనా.. ఆ పరంధాముడు తన విశ్వరూపాన్ని బాల్యావస్థలోనే పెంపుడు తల్లి యశోదకు తొలుత చూపించాడు. మన్ను తిన్నావా? అని దండించ వోయినప్పుడు నోరు తెరిచి తన నిజస్వరూపాన్ని చూపాడు. ఉద్యోగపర్వంలో రాయబారం కోసం ధృతరాష్ట్రుని కొలువుకు వెళ్లినప్పుడు కౌరవులు శ్రీకృష్ణుణ్ణి బంధించాలని ప్రయత్నించారు. వారిని హెచ్చరించటానికి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. విజయుడికి నిజస్వరూపాన్ని ప్రదర్శించాడు. కురుక్షేత్ర యుద్ధసమయంలో భగవద్గీతను బోధిస్తూ విజయుడికి నిజస్వరూపాన్ని ప్రదర్శింపజేయడం జగద్విదితమే! ఇక చివరిసారి మహాభారత యుద్ధం తర్వాత శ్రీకృష్ణుడు సోదరి సుభద్రను తీసుకుని ద్వారకకు బయల్దేరాడు. మార్గమధ్యంలో ఉదంకుడు అనే రుషి అతిథ్యాన్ని స్వీకరించాడు. యుద్ధ విషయం తెలియని ఆ మహర్షి కౌరవుల క్షేమ సమాచారాలు అడిగాడు. వారు సమరంలో చనిపోయారని శ్రీకృష్ణుడు చెప్పాడు. అది విన్న ఉదంకుడు అతడిపై అగ్రహించాడు. నీకు యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్నా! ఆపలేదు అంటూ శపించబోయాడు. అప్పుడు శ్రీకృష్ణ పరమాత్మ 'ఓ మునీ! నీ తపోశక్తిని వృథా చేసుకోవద్దు. నేను సర్వాంతర్యామిని అంటూ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ఇలా భారత, భాగవతాల్లో నాలుగుసార్లు శ్రీకృష్ణుడు తన దివ్యమైన విశ్వరూపాన్ని చూపాడు. □

ఆధ్యాత్మికం

# ఒంటరితనాన్ని వదిలించుకుందాం

**జీవనశైలి, పని ఒత్తిడి కారణాలేవైనా చాలామంది మహిళలను డిప్రెషన్ వేధిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒంటరితనం బాధించకూడదంటే.. ఈ అలవాట్లు చేసుకోమంటున్నారు నిపుణులు.**

- జీవితం ఎవరికీ పూల పాన్పు కాదు.. ఎదురయ్యే సంఘటనల్ని డీల్ చేసుకునే విధానమే వారిని గట్టెక్కిస్తుంది. అలాకాకుండా అన్నింటికీ ఎవరో ఒకరు తోడు కావాలనుకుకోవడం, మనసుకి నచ్చిన వారు పక్కనుంటేనే అన్నీ చేయగలను అనుకోవడం వల్ల. మీ ఒంటరితనం పోగొట్టడానికి ఏవవైనా హాబీలను అలవాటు చేసుకోండి. ఉదాహరణకు మీకు మంచి ముగ్గులు పెట్టడమో, వంట చేయడమో వస్తే.. దానిలోనే ప్రత్యేకత సాధించడానికి ప్రయత్నించండి. సామాజిక మాధ్యమాల వేదికగా వాటిని ప్రదర్శించండి. ఇవన్నీ మీకో గుర్తింపు తేవడమే కాదు.. ఒంటరితనాన్నీ దూరం చేస్తాయి.
- నలుగురిలో కలవడానికి బోలెడు మార్గాలు.. వ్యాయామం చేయడానికి రోజూ దగ్గర్లోని యోగా సెంటర్‌కో, పార్కుకో వెళ్లండి. కసరత్తులు మీ ఒంటికి శ్రమనూ, మనసుకు సాంత్వననూ అందిస్తాయి. కొత్త స్నేహాలకూ, ఆలోచనలకూ ఇవి వేదిక అవుతాయి. లేదంటే ఉదయమో, సాయంత్రమో వెళ్లండి క్రమంగా మీలోని ఒత్తిడి దూరమవుతుంది.



- మీలో ఒంటరితనం అనే భావన రావడానికి మీ చుట్టూ ఉండే వ్యక్తులూ, సమాజం.. ఏదైనా కారణం కావొచ్చు. నిత్యం ఏదో ఒక ప్రతికూల పరిస్థితితో పోరాడాల్సి రావొచ్చు. అంతమాత్రాన మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవద్దు. ఏ రోజుకారోజు మీలోని ఓ నెగెటివ్ అంశాన్ని అధిగమించాలనే లక్ష్యం పెట్టుకోండి. ఏ విషయంలోనైనా వెనకబడి ఉంటే అందులో పట్టు తెచ్చుకోవడానికి ప్రయత్నిం చండి. ఇవన్నీ మీ ఒంటరితనాన్ని దూరంచేసేవే. □

19-7-25 Tera page-8.qxd:19-7-25 Tera page-8.qxd 1/1/02 6:46 AM Page 1



# తెర



# అది కష్టమైన దశ

హీరోయిన్ మాళవిక మోహనన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఇప్పుడు రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబోలో రాబోతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. అయితే ఓ సినిమా కోసం మాళవిక కేవలం రెండు వారాల్లోనే 8 కిలోల బరువు పెరిగిందట. అంతకు ముందు 14 రోజుల్లోనే బరువు తగ్గింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. తన ఫిట్నెస్ సిక్రెట్ రివీల్ చేసింది. ఒక సినిమాలో తన పాత్ర కోసం కేవలం 14 రోజుల్లోనే 8 కిలోల బరువు తగ్గిందట. అది తనకు చాలా కష్టమైన దశ అని చెప్పుకొచ్చింది. తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకున్నానని.. అదే సమయంలో శారీరకంగా చాలా కష్టపడి స్టంట్స్, యాక్షన్ సీన్ రిహార్సల్స్ చేయడం శరీరంపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి తెలిపింది. శరీరంలోని కొవ్వు శాతాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం, కాబట్టి కార్బోహైడ్రేట్లను పూర్తిగా మానేశానని అది చాలా ప్రమాదకరమైనది అని తెలిపింది. తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకున్నానని.. అదే సమయంలో శారీరకంగా చాలా కష్టపడి స్టంట్స్, యాక్షన్ సీన్ రిహార్సల్స్ చేయడం శరీరంపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి తెలిపింది. శరీరంలోని కొవ్వు శాతాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం, కాబట్టి కార్బోహైడ్రేట్లను పూర్తిగా మానేశానని అది చాలా ప్రమాదకరమైనది అని తెలిపింది. ఆ డైట్ ప్లాన్ శరీరంపై దుష్ప్రభావాలను కలిగిస్తుందని.. శక్తిలేకపోవడంతో చాలా సార్లు బలహీనంగా అనిపించిందని.. డాక్టర్ సైతం ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండాలని చెప్పారని.. తాను ఫాలో అయిన డైట్ మాత్రం అస్సలు పాటించవద్దని తెలిపింది. ప్రస్తుతం మాళవిక చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

ప్రస్తుతం మాళవిక ప్రభాస్ జోడిగా రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. హారర్ కామెడీ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ సైతం కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. అలాగే ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ మూవీతో మాళవిక తెలుగు తెరకు పరిచయం కాబోతుంది.

## 14 లోకాలు ఆమెను.. ఎలా దాటించాడు ?




చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ బడ్జెట్ చిత్రం విశ్వంభర. ఈ చిత్రం సోషియోఫాంటసీ జానర్‌లో తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా స్టోరీ గురించి దర్శకుడు వశిష్ఠ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ మేరకు ఈ మూవీ స్టోరీ ఎలా ఉంటుందో ఆయన తెలిపారు. వశిష్ఠ ఏం చెప్పారంటే.. మనకు తెలిసినవి 14 లోకాలు. అందులో కింద 7 లోకాలు, పైన 7 లోకాలు. అయితే విశ్వంభర అనేది ఈ 14 లోకాలకు పైన ఉన్న మరో లోకం. ఈ చిత్రంలో కథానాయిక (త్రిష) ఆ విశ్వంభర లోకానికి చెందినది. ఏదో ఒక కారణం చేత ఆమె భూమి మీదకు వస్తుంది. భూమి మీదకు వచ్చిన హీరోయిన్‌ను తిరిగి విశ్వంభర లోకానికి ఎలా తీసుకెళ్లారు. ఈ క్రమంలో హీరో (చిరంజీవి) ఎలా ప్రయాణించాడు. అక్కడ ఎదురైన సవాళ్లు ఏమిటి? అన్నది ఈ సినిమా ప్రధాన కథాంశం అని చెప్పుకొచ్చారు. దీంతో మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. దర్శకుడు వశిష్ఠ అప్డేట్‌తో సినిమా కోసం మరింత ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడింది. దానికి గల కారణాలను ఆయన వివరించారు. విశ్వంభర చిత్రం ఆలస్యం కావడానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్) పనులు అని దర్శకుడు వశిష్ఠ స్పష్టం చేశారు. ఈ చిత్రంలో దాదాపు 4,676 వీఎఫ్ఎక్స్ షాట్‌లు ఉన్నాయని, ఇండియన్ సినిమాలలో ఇంత భారీ స్థాయిలో జునీశ్రీ వర్క్ జరగడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ స్థాయిలోని అనేక వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన దృశ్య అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సినిమా కోసం భారీ స్థాయి లో.. విభిన్నమైన 13 సెట్‌లు నిర్మించారని, ఒక్కో సెట్ కూడా కథలో ఒక్కో పాత్ర పోషిస్తుందని వశిష్ఠ వివరించారు. ఈ చిత్రం అక్కినేని నాగేశ్వరరావు నటించిన కీలు గుర్రం, ఎన్టీఆర్ నటించిన పాతాళభైరవి వంటి పాత ఫాంటసీ సినిమాల నుండి తాను ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఒక పాట మినహా సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిందని వెల్లడించారు.

**రూ.200 కోట్ల బడ్జెట్**

విశ్వంభర చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను వింటేజ్ లుక్‌లో చూపించేందుకు మేకర్స్ చేస్తున్న ప్రయత్నం, భారీ విజువల్స్, స్టార్ కాస్ట్, టాప్ టెక్నీషియన్లు పనిచేస్తుండటం, టాప్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండటం, ప్రత్యేకమైన సెట్స్ ఏర్పాటు చేయడంతో ఇప్పటి వరకు ఈ చిత్రానికి రూ.200 కోట్ల వరకు బడ్జెట్ ఖర్చైందని ట్రేడ్ నిపుణులు తెలుపుతున్నారు. ముందు ముందు ఖర్చులతో సినిమా బడ్జెట్ పెరిగే అవకాశం ఉందా అనేది చూడాలి.



## సుమతీ శతకం ఫస్ట్ లుక్

బిగ్ బాస్ అమర్ దీప్ హీరోగా సుమతీ శతకం అనే చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ మేరకు సుమతీ శతకం ఫస్ట్ లుక్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. వింటేజ్ విలేజ్ డ్రామా, లవ్ స్టోరీలా ఈ చిత్రాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ సయాలీ పాత్రకు సంబంధించిన లుక్ రివీల్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ను చూస్తుంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇక త్వరలో టీజర్‌ను విడుదల చేసి సినిమాపై మరింత అంచనాల్ని పెంచాలని మేకర్లు భావిస్తున్నారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టే ఉంటాయని నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ తెలిపారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి హీరోగా నటిస్తుండగా, టేస్టీ తేజ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్, డైలాగ్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్, డీఓపీగా హాలేష్ పని చేస్తున్నారు.

## ప్రేమ నిజమైన నిర్వచనం కోసం..

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ సాంగ్‌గా నువ్వుంటే చాలే.. అనే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను మ్యూజిక్ ద్వయం వివేక్‌మెర్విన్ కంపోజ్ చేయగా సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ పాడారు. ఇక మరో విశేషమేమిటంటే.. ఈ పాటకు స్వయంగా హీరో రామ్ చక్కటి లిరిక్స్ ఇచ్చారు. నువ్వుంటే చాలే అంటూ రొమాంటిక్ మెలోడీగా సాగిన పాట వినసొంపుగా ఉంది.

రామ్ పోతినేని తొలిసారిగా లిరిక్ రైటర్‌గా మారారు. నువ్వుంటే చాలే పాటలోని సాహిత్యం పోయెటిక్‌గా వుంది. ప్రతి లైన్ మనసుని తాకుతుంది. ప్రేమ నిజమైన నిర్వచనాన్ని కనుగొనడానికి హీరో చేసే ప్రయాణంలా అనిపిస్తుంది. ప్రేమని నిర్వచించలేమని, కేవలం అనుభవించగలమని తెలియజేస్తోంది. ఈ పాట ఒక చిన్న కథలా అనిపిస్తుంది. ఇది భావోద్వేగాలతో ప్రయాణించే అనుభూతిని ఇస్తుంది. మరోవైపు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వోకల్స్ కట్టిపడేశాయి. కోరస్‌లోని వోకల్ లేయర్స్ అద్భుతంగా వున్నాయి. హుక్ ఫ్రేజ్ మెమరబుల్‌గా వుంది. అద్భుతమైన రియల్ లోకేషన్స్ షూట్ చేసిన ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా కనిపిస్తుంది. రామ్ చర్మిషా, భాగ్యశ్రీ ఎలిగెన్స్ కలిసి, వారి కెమిస్ట్రీ ప్రేమని అనుభూతి చెందేలా చేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ తోనే బ్లాక్ బస్టర్ కొట్టారు. రామ్ పోతినేని బ్యూటిఫుల్ లిరిక్స్, అనిరుధ్ రవిచందర్ మెస్మరైజింగ్ వాయిస్, వివేక్ మెర్విన్ సోల్ ఫుల్ కంపోజిషన్ తో సాంగ్ హ్యూజ్ బ్లాక్ బస్టర్ అయ్యింది.



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో రామ్ బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్ అందుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. ఇక ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## అందుకే సీతాదేవి పాత్ర ఇచ్చాం



బాలీవుడ్ నిర్మాత నమిత్ మల్హోత్రా రామాయణం చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రూ. 4000 కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తున్నారు. అంతేకాదు ఇందులోని ప్రతీ పాత్ర, ప్రతీ సన్నివేశంపై ఎంతో శ్రద్ధ వహిస్తున్నారు. ముఖ్యంగా సీతారాముల పాత్రల విషయంలో చాలా ఖచ్చితంగా ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చిత్రబృందం ఈ సినిమాలో ప్రత్యేకంగా సాయిపల్లవిని సీతగా ఎంపిక చేయడానికి గల కారణాన్ని వెల్లడించింది. సాయిపల్లవి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుందని, అందం కోసం సర్జరీలు చేయించుకోలేదని, కృత్రిమం కంటే సహజ అందమే బాగుంటుందనే సందేశం ఇచ్చినట్లుగా ఆమె ఉంటుందని రామాయణ చిత్రబృందం తెలిపింది. అందుకే సీతాదేవిగా సాయిపల్లవిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే రాముడిగా రన్బీర్ ఎంపిక చేయడానికి గల కారణాన్ని కూడా తెలిపారు. అయన ప్రశాంతమైన వ్యక్తిత్వం, గొప్పగా నటించే నైపుణ్యమే కారణమని చెప్పింది చిత్రబృందం.



ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునే ఆనంది తన అప్ కమింగ్ మూవీ గరివిడి లక్ష్మిలో అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై

## బుర్రకథ కళాకారిణి రిక్షా ప్రయాణం

టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఒక డీప్ కల్చర్‌ని ప్రజెంట్ చేయబోతోంది. అర్థవంతమైన సినిమాలని రూపొందించడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ ఇటీవలే ఉత్తరాంధ్ర సంప్రదాయాలను అందంగా చూపిస్తూ జానపదం నల జిలకర మొగ్గతో అందరి మనసులు గెలుచుకుంది.

ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆనందిని లెజెండరీ గరివిడి లక్ష్మి పాత్రలో పరిచయం చేశారు. హాఫ్ శారీ ధరించి, రిక్షాలో కూర్చున్న ఆనంది, ఒడిలో సంగీత వాయిద్యం హార్మోనియంతో చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది. గరివిడి లక్ష్మి ఒక గొప్ప బుర్రకథ కళాకారిణి. 1990లలో ఉత్తరాంధ్ర ఫోక్ సాంప్రదాయాల్ని బతికించి, ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. ఆమె పేరే ఇప్పుడు ఆ ప్రాంత చరిత్రలో నిలిచిపోయింది. గరివిడి లక్ష్మి గ్రామీణ జీవనానికి, సంగీత వారసత్వానికి అద్భుతమైన ట్రిబ్యూట్ లా ఉంటుంది. ఇది ఓ ఎమోషనల్ జర్నీ, మన సంస్కృతి మీద ప్రేమతో చేయబడ్డ ఎంటర్టైనర్.

చరణ్ అర్జున్ సంగీతం అందించిన ఈ సినిమా, ఉత్తరాంధ్రని ఆవిష్కరిస్తూ మనసుని తాకేలా ఉంటుంది. జె. ఆదిత్య ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్. తారాగణం: ప్రముఖ నటుడు నరేష్, రాసి, ఆనంది, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, శరణ్య ప్రదీప్, కుశాలిని



## ఈ కాలం ట్రెండ్‌కి తగ్గట్టుగా..

సాకే రామయ్య సమర్పణలో సిద్ధ క్రియేషన్ బ్యానర్‌లో సత్య మార్క దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ సాకే నీరజ లక్ష్మి నిర్మిస్తున్న చిత్రం ప్రేమలో రెండోసారి. ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ లుక్ అగ్ర నిర్మాత సి.కళ్యాణ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా సి. కళ్యాణ్ మాట్లాడుతూ ప్రేమలో రెండోసారి చిత్ర టైటిల్ చాలా బాగుంది. కొత్తగా అనిపించింది. తెలుగు ప్రేక్షకులకు అందరికి నచ్చుతుంది. టీం అందరికి అల్ ది బెస్ట్ ఈ సినిమాని డైరెక్టర్ బాగానే తీశారు అనిపిస్తుంది. టైటిల్‌లో డైరెక్టర్ ప్రతిభ స్పష్టంగా కనిపిస్తుంది, ఈ సినిమా చక్కటి ప్రేక్షకాదరణ పొందుతుందన్న నమ్మకం నాకుంది అన్నారు. ఈ టీం కి మరోసారి ఆల్ ది బెస్ట్ చెబుతున్నాన్నని అన్నారు. హీరో మరియు ప్రొడ్యూసర్ రమణ సాకే మాట్లాడుతూ.. సినిమా చాలా బాగా వచ్చింది మా డైరెక్టర్ సత్య మార్క ఈ ట్రెండ్‌కి తగట్టు చాలా అద్భుతంగా సినిమాను తీర్చిదిద్దారు. ఈ సినిమా టైటిల్ ఈ కాలం ట్రెండ్‌కి తగట్టుగానే ఉంది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. నేటి యువతీ యువ కులకు బాగా కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని అందుకుంటుందన్న నమ్మకం నాలో బలంగా అంది. మా హీరో కొత్త వారు అయినా చాలా బాగా నటించారు. ఇందులో నటీ నటులు హీరో రమణ సాకే, హీరోయిన్ వనిత గౌడ, మరియు జబర్దస్త్ శ్రీను, బాబీ తదితరులున్నారు.

## ఆయనంటే ఆ ఊరికి భయమెందుకు?



నూతన నటీనటులతో టాలీవుడ్ క్లాసిక్ కేరాఫ్ కంచరపాలెం నటి, నిర్మాత అయిన ప్రవీణ పరుచూరి తొలిసారి డైరెక్ట్ చేసిన చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు. రానా దగ్గుబాటి సమర్పణలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 1997 సమయం కొత్తపల్లి అనే ఒక మారుమూల కుగ్రామంలో అప్పన్న (రవీంద్ర విజయ్) ఆ ఊరి ప్రజలకి అప్పులిచ్చి వారిని వడ్డీలతో పీడిస్తూ ఉంటాడు. తన దగ్గరే పని చేసే కుర్రాడు రామకృష్ణ (మనోజ్ చంద్ర) ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మోనిక)ని చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే తన ప్రేమ ఆమెకి చెప్పే క్రమంలో మరో అమ్మాయితో పెళ్లి బలవంతంగా ఫిక్స్ అవుతుంది. ఇంకోపక్క అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో చోటు చేసుకున్న మార్పులు ఏంటి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? అప్పన్న అంటే ఆ ఊరి జనానికి భయం కాస్తా అపారమైన భక్తిగా ఎలా మారిపోయింది? అప్పన్నకి రెడ్డి ఉన్న వైరం ఏంటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

కేరాఫ్ కంచరపాలెం మేకర్స్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఆడియెన్స్ లో మినిమమ్ అంచనాలు అయినా ఉంటాయి. అయితే వాటిని కొంతమేర ఈ సినిమా అందుకుంది అని చెప్పవచ్చు. ముఖ్యంగా నాచురాలిటీతో కూడిన విజువల్స్ కానీ మాటలు గాని సినిమాలో ఆకట్టుకుంటాయి. ఫస్టాఫ్‌లో ఆరంభం కొంచెం సోసో గానే మొదలైనా తర్వాత మాత్రం సినిమా పికప్ అయ్యి డీసెంట్ గా మంచి కామెడీ సీన్స్‌తో వెళుతుంది. అక్కడక్కడా కొన్ని సీన్స్ అయితే మంచి హిలేరియస్‌గా కూడా వర్క్ అవుతాయి. అలాగే దర్శకురాలు ఎంచుకున్న పాయింట్ కూడా బాగుంది. దానికి అనుగుణంగా తెరకెక్కించిన కొన్ని సన్నివేశాలు ముఖ్యంగా సెకండాఫ్ లో ఎమోషనల్ సీన్స్ సహా మైంటైన్ చేసిన థ్రిల్ మూమెంట్స్ బాగున్నాయి. ఇక నటీనటుల్లో డెబ్యూ నటీనటులు బాగా చేశారు. హీరో మనోజ్ చంద్ర ఉత్తరాంధ్ర మాండలీకంలో మంచి బాడీ లాంగ్వేజ్, లుక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన కామెడీ టైమింగ్ కూడా సినిమాలో బాగుంది. అలాగే హీరోయిన్ మోనిక తన పాత్రకి సరిగ్గా ఫిట్ అయ్యింది. నాచురల్ లుక్స్‌తో మంచి నటన కనబరిచింది. ఇక వీరితో పాటుగా ఉషా బోనెలా ఎంటర్టైనర్ అని చెప్పవచ్చు. ఆమెపై కామెడీ సీన్స్, ముఖ్యంగా హీరోతో సీన్స్ ఫన్‌గా ఉన్నాయి. ఇక వీరితో పాటుగా మరో సాలిడ్ పెర్ఫార్మర్ రవీంద్ర విజయ్ తన మార్క్ సహజ నటన మాడ్యులేషన్స్ తో సాలిడ్ పెర్ఫామెన్స్ ని అప్పన్నగా చూపించారు. తనతో పాటుగా బెనర్జీ, బాబు మోహన్ లాంటి వారు తమ సీనియార్టీ చూపించారు. అలాగే నటుడు రవీంద్ర విజయ్ పాత్ర ఇంకొంచెం ఎక్కువ ఉంచితే బాగుండు అనిపిస్తుంది. అలాగే తన రోల్ ని అర్ధాంతరంగా ఆపేయడాన్ని ఇంకొంచెం ప్రభావవంతంగా ప్లాన్ చేసి ఉంటే బాగుండేది. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు ఒకే రేంజ్ లో ఉన్నాయి. కొన్ని సన్నివేశాల్లో విజువల్ ఎఫెక్ట్స్ బాగాలేవు. మణిశర్మ ఇచ్చిన పాటలు బాగున్నాయి. వరుణ్ ఉన్ని స్కోర్ కూడా బాగుంది. పెట్రోస్ అంటోనియాడిస్ ఇచ్చిన కెమెరా వర్క్ బాగుంది. మంచి సన్నివేశాలు చూపించారు. అలాగే ఎడిటింగ్ కూడా ఒకే కానీ కొన్ని సీన్స్ ని ట్రిమ్ చేయాల్సింది. డబ్బింగ్ అతెంటిక్‌గా ఉండి సినిమాకి మరింత సహజత్వాన్ని తీసుకొచ్చింది. ఇక సినిమాలో నటి గానే కాకుండా దర్శకత్వ భాధ్యతలు తీసుకున్న ప్రవీణ పరుచూరి విషయానికి వస్తే.. ఆమె ఒక బ్యూటిఫుల్ లైన్‌ని ఎంచుకున్నారు. తాను అనుకున్న పాయింట్ ని దాదాపు మంచి ఎమోషనల్ గా అలాగే ఫన్‌తో కూడా చెప్పే యత్నం చేశారు. అయితే ఇందులో కొన్ని చోట్ల మాత్రం ఆ సహజత్వం లోపించింది. అనుకున్న పాయింట్ ని చెప్పే ప్రయత్నంలో కథనాన్ని ఇంకొంచెం బెటర్ సీన్స్ తో డిజైన్ చేసుకొని ఉంటే కొత్తపల్లిలో ఒకప్పుడు మరికాస్త ఫీల్ గుడ్ గా అనిపించి ఉండేది. ఓవరాల్ గా తన వర్క్ ఒకే అని చెప్పొచ్చు. ఇక మొత్తంగా చూసుకున్నట్టయితే ఈ కొత్తపల్లిలో ఒకప్పుడు కొన్ని చోట్ల మెప్పించే విలేజ్ కామెడీ, థ్రిల్లర్ డ్రామా అని చెప్పొచ్చు. లీడ్ నటీనటులు బాగా చేసి మెప్పించారు. సినిమాలో లైన్ బాగానే ఉంది అందుకు అనుగుణంగా అల్లుకున్న కథనం, కొన్ని ఎమోషనల్ మూమెంట్స్ బాగున్నాయి.


## సెప్టెంబర్‌లో సైమా



సౌత్ సినీ లోకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న సైమా 2025 (సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) వేడుకకు రంగం సిద్ధమైంది. ఈ ఏడాది జరగనున్న 13వ ఎడిషన్ సైమా ఈవెంట్‌కి సంబంధించిన తేదీలను ప్రకటించారు. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో దుబాయి వేదికగా ఈ ఉత్సవం జరగనుంది. ఈ విషయాన్ని సైమా నిర్వహణ కమిటీ ఎక్స్‌లో అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్ర పరిశ్రమల నుంచి ఉత్తమ ప్రతిభను కనబరిచిన చిత్రాలను, నటీనటులను గుర్తించి సత్కరించే అంతర్జాతీయ వేదిక సైమా. గత రెండు సంవత్సరాలు కూడా సైమా వేడుకలు దుబాయి వేదికగానే జరిగాయి. 9వ ఎడిషన్ మాత్రం హైదరాబాద్ వేదికగా జరిగింది. 2012లో మొదలైన సైమా అవార్డుల ఉత్సవం ఇప్పటికీ.. 12 ఎడిషన్ లు పూర్తిచేసుకుంది.

## వరుస సినిమాల జోరు

బాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అందం, యాక్టింగ్ పరంగా సినీప్రియులను కట్టిపడేసింది. తక్కువ సమయంలోనే స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మాజీ హోంమంత్రి కూతురు.. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. కెరీర్ తొలినాళ్లల్లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆమె నటించిన ఫస్ట్ మూవీ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. కానీ ఇప్పుడు వరుస సినిమాలతో గ్లామర్ ప్రపంచాన్ని ఏలేస్తుంది. ఆమె పేరు భూమి పెడ్నేకర్.



19-7pg10exCK.qxd OK:19-7pg10exCK.qxd 1/1/02 6:56 AM Page 1



# టీమిండియాకు డు ఆర్ డై




**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠగా కొనసాగుతోంది. మూడు మ్యాచ్‌లు ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు నాల్గవ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్‌కానుంది. ఈ మ్యాచ్‌లో ఓడినా లేదా డ్రా చేసుకున్నా, సిరీస్‌ను గెలిచే అవకాశం భారత్‌కు ఉండదు. నాల్గవ టెస్ట్ ప్రారంభం కాకముందే, మాంచెస్టర్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్, ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయనేది ఆసక్తికరంగా మారింది. ముందుగా టెస్ట్ క్రికెట్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య హెడ్‌టు హెడ్ రికార్డు చూస్తే ఈ రెండు దేశాల మధ్య

## ఓల్డ్ ట్రాఫోర్ట్‌లో ప్రతికూల రికార్డు
## నాల్గో టెస్టులో హిస్టరీ క్రియేటయ్యేనా?

ఇప్పటివరకు మొత్తం 139 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో ఇంగ్లాండ్ 53 సార్లు విజయం సాధించగా, టీమిండియా 36 సార్లు గెలిచింది. మిగిలిన 50 టెస్ట్ మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇక మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య ఇప్పటివరకు 9 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో ఇంగ్లాండ్ 4 సార్లు విజయం సాధించగా, మిగిలిన 5 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. టీమిండియాకు ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ విజయం దక్కలేదు. ఇక్కడ 1974లో భారత్ గెలుపుకు అత్యంత దగ్గరగా వచ్చింది. అప్పుడు ఇంగ్లాండ్ చేతిలో 113 పరుగుల తేడాతోఓటమిపాలైంది. భారత్, ఇంగ్లాండ్ ఈ మైదానంలో చివరిసారిగా 2014లో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఒక ఇన్నింగ్స్‌లో 367 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా భారత జట్టు రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కూడా 367 పరుగులు చేయలేకపోయింది. చివరికి టీమిండియా ఆ మ్యాచ్‌ను ఇన్నింగ్స్ 54 పరుగుల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. ఇది భారత జట్టుకు ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ఉన్న ప్రతికూల రికార్డుకు ఒక ఉదాహరణ. ప్రస్తుత భారత జట్టులోనిచాలామంది క్రికెటర్లు ఓల్డ్‌ట్రాఫోర్డ్ మైదానంలో ఇప్పటివరకు టెస్ట్‌మ్యాచ్ ఆడలేదు. ఈ మైదానంలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్ సునీల్‌గావస్కర్. ఆయన ఇక్కడ ఐదు ఇన్నింగ్స్‌లలో 242 పరుగులు చేశారు. 21వ శతాబ్దంలో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఏ భారతీయ బ్యాట్స్‌మెన్ కూడా ఇక్కడ టెస్ట్ మ్యాచ్‌లలో 200 పరుగుల మార్కును చేరుకోలేకపోయారు.





### మహిళల ప్రపంచ కప్.. టైబ్రేకర్లకు చేరిన
## హంపి, హారిక, దివ్య, వైశాలి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల ప్రపంచ కప్-2025లో భారత మహిళా చెస్ క్రీడాకారిణులు కోనేరు హంపి, హారిక డి, దివ్య దేశ్‌ముఖ్ మరియు ఆర్ వైశాలి వారివారి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లలో టైబ్రేక్‌లకు చేరుకున్నారు. జార్జియాలో జరిగిన తొలి క్లాసికల్ మ్యాచ్‌లో చైనాకు చెందిన రెండో సీడ్ ఝు జినర్‌ను మట్టికరిపించిన దివ్య, రెండో మ్యాచ్‌లో బ్లాక్ పావులతో ఓటమిని ఎదుర్కొంది, మ్యాచ్‌ను వేగవంతమైన టైబ్రేక్ గేమ్‌లకు నెట్టింది. ఇంతలో, హంపి, హారిక మరియు వైశాలి వారి వారి క్లాసికల్ మ్యాచ్‌లలో వరుసగా రెండు డ్రాలు ఆడారు. క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం కోసం టైబ్రేక్ మ్యాచ్‌లపై ఆధారపడవలసి ఉంటుంది. ఇక హంపి మరియు దివ్యలకు ఈ టోర్నమెంట్‌లో ఇది తొలి టైబ్రేక్‌లు కాగా, వైశాలి మరియు హారిక వరుసగా రెండవ రౌండ్‌లో టైబ్రేక్ మ్యాచ్‌లు ఆడనున్నారు. యాదృచ్ఛికంగా, నాలుగు భారత మ్యాచ్‌లు టై బ్రేక్‌లోకి వెళ్ళాయి, అయితే మిగిలిన నాలుగు ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో రెండు క్లాసికల్ మ్యాచ్‌ల విజేతలు ఉన్నారు. లీ టింగ్జి, నానా జాగ్నిడ్జ్, సాంగ్ యుక్సిన్, టాన్ జోంగి టైబ్రేక్ మ్యాచ్‌లు ఆడనున్నారు.

### అంతర్జాతీయ రెజ్లింగ్ సర్క్యూట్‌లో..
## సుజీత్‌కు స్వర్ణ పతకం



**న్యూఢిల్లీ:** పోలియాక్ ఇమ్రే వర్గా జానోస్ మెమోరియల్ ర్యాంకింగ్ సిరీస్‌లో సంచలనాత్మక బంగారు పతక ప్రదర్శనతో భారత్‌కు చెందిన సుజీత్ కల్కల్ అంతర్జాతీయ రెజ్లింగ్ సర్క్యూట్‌లో తన వేగవంతమైన ఆరోహణను కొనసాగించాడు. ఎఫ్‌మెన్ 65 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో పోటీ పడుతున్న సుజీత్, అత్యున్నత గౌరవాలను గెలుచుకోవడమే కాకుండా, శుక్రవారం తెల్లవారుజామున ఒలింపిక్ పతక విజేత ఇస్లాం దుదేవ్‌పై అద్భుతమైన గెలుపుతో వార్తల్లో నిలిచాడు. ఫైనల్లో, సుజీత్ అజర్‌బైజాన్‌కు చెందిన, మూడుసార్లు యూరోపియన్ కాంస్య పతక విజేత అయిన అలీ రహీమ్‌జాదేను 5-1 స్కోరుతో ఓడించాడు. కానీ ఈరోజు ప్రీక్వార్టర్ ఫైనల్‌లో అల్బేనియాకు చెందిన ఇస్లాం దుదేవ్‌పై అతని ఆధిపత్య 11-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయం ప్రత్యేకంగా నిలిచింది. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత అయిన దుదేవ్ పూర్తిగా వెనుకబడ్డాడు. బుడాపెస్ట్‌లో ఈ విజయం సీనియర్ సర్క్యూట్‌లో సుజీత్ సాధించిన అతిపెద్ద విజయాలలో ఒకటిగా నిలుస్తుంది. ఇటీవల జూన్‌లో తనరెండవ అండర్ 23 ఆసియా ఛాంపియంషిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు, మరో సాంకేతిక సుపీరియారిటీ ప్రదర్శనతో ఫైనల్‌ను గెలుచుకున్నాడు. 2024లో,అతను టిరానాలో జరిగిన అండర్23 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 70కిలోల విభాగంలో పోటీపడి కాంస్యంసాధించాడు. అదే సంవత్సరం, అతను వరుసగా రెండవ సీనియర్ జాతీయ టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నాడు.



### ఫ్రీస్టైల్ గ్రాండ్ స్లామ్‌లో..
### తొలి భారతీయునిగా
## అర్జున్ రికార్డు

**న్యూఢిల్లీ:** అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరిగిన ఫ్రీస్టైల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయుడిగా గ్రాండ్‌మాస్టర్ అరిగైసి అర్జున్ నిలిచాడు. ఫ్రీస్టైల్ ఫార్మాట్ చెస్‌లో గ్రాండ్‌మాస్టర్ అర్జున్ తన ఘన ఫామ్‌ను కొనసాగించాడు. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లోని మొదటి రెండు ఆటలలో అతను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌ను ఓడించాడు, మొట్ట మొదటి ఫ్రీస్టైల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లోని ఈ నాల్గవ మరియు చివరి లెగ్‌లో టాప్‌నాలుగు స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. నోడిర్బెక్‌తో జరిగిన మ్యాచ్‌లో నల్ల పావులతో ఘనమైన డ్రాతో అర్జున్ రోజును ప్రారంభించాడు, ఆపై ఆటలో తన ఎక్స్ఛేంజ్ ప్రయోజనాన్ని మార్చుకున్న తర్వాత తెల్ల పావులతో బలంగా తిరిగి వచ్చి 1.5-0.5 విజయాన్ని నిర్ధారించాడు. సెమీఫైనల్లో అర్జున్ ఏకైక అమెరికన్యేతర ఆటగాడు అవుతాడు, తన మొట్టమొదటి ఫ్రీస్టైల్ గ్రాండ్ స్లామ్ ఫైనల్‌కు అర్హత సాధించాలని పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ ఆర్ పర్గనంద తన 7గేమ్‌లో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో అనుభవజ్ఞుడైన అమెరికన్ ఆటగాడు ఫాబియానో కరువానా చేతిలో టైబ్రేకర్లలో 3-4 తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నాడు. ఫ్రీస్టైల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో ప్రాగ్‌కు ఇది మొదటి క్వార్టర్ ఫైనల్, కానీ అతను దానిని విజయంగా మార్చలేకపోయాడు. అయినప్పటికీ, దిగువ బ్రాకెట్ ప్లేఆఫ్ మ్యాచ్‌ల ద్వారా అతను ఇప్పటికీ మూడవ స్థానాన్ని కొనసాగిస్తున్నాడు.

## ఉమెన్స్ గోల్ఫ్‌లో నేహా ఆధిక్యం
### 1 నుండి 9కి అమన్‌దీప్ పతనం



**న్యూఢిల్లీ:** భారత మహిళల సర్క్యూట్‌లో అత్యంత అనుభవజ్ఞులైన స్టార్లలో ఒకరైన నేహా త్రిపాఠి, క్లోవర్ గ్రీన్స్‌లో జరిగిన మహిళల ప్రో గోల్ఫ్ టూర్ తొమ్మిదవ లెగ్‌లో రెండవ రౌండ్ తర్వాత 7అండర్ 65తో అద్భుతమైన ప్రదర్శనను అందించింది, ఇది ఆమెను 3షాట్‌ల ఆధిక్యంలోకి నెట్టివేసింది. 33 ఏళ్ల నేహా అగ్రస్థానానికి చేరుకున్నప్పటికీ, ఓవర్‌నైట్ లీడర్ అమన్‌దీప్ డ్రాల్ 4 ఓవర్ల 76 రౌండ్‌తో పెద్ద పతనాన్ని చవిచూసింది, ఆమె మొదటి రౌండ్ కంటే ఏడు షాట్లు దారుణంగా ఉన్నాయి. దీంతో క్లోవర్ గ్రీన్స్ పార్ 72 లేఅవుట్‌లో అమన్‌దీప్ ఇప్పుడు మొదటి స్థానం నుండి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. 2023 నుండి గెలవని నేహా, ఆ సంవత్సరంలో ఆమె మూడుసార్లు ట్రోఫీని ఎత్తింది, ఆమె 1అండర్ 71 లో తన మొదటి రౌండ్‌ను 65తో పూర్తి చేసింది, ఇందులో ఆరు బర్డీలు మరియు ఒక బోగీకి వ్యతిరేకంగా ఒక ఈగిల్ ఉన్నాయి. గత సీజన్‌లో గాయాలతో పోరాడి, తన సరైన ఫామ్ మరియు లయను కనుగొనడానికి ప్రయత్నిస్తున్న నేహా, కోర్సులో ముందు తొమ్మిది స్థానాల్లో నాలుగు బర్డీలను కలిగి ఉంది, వెనుక తొమ్మిది స్థానాల్లో, ఆమె ఒక ఈగిల్‌ను ల్యాండ్ దాని తర్వాత బర్డీలతో 65 పరుగులు చేసింది. బోగీ లేకుండా రెండవ రౌండ్ సాధించిన జాస్మిన్ శేఖర్ (72-67) కంటే నేహా మూడు షాట్ల ఆధిక్యంలో ఉంది. జాస్మిన్ ముందు తొమ్మిది స్థానాల్లో మూడు బర్డీలు కొట్టగా, వెనుక తొమ్మిది స్థానాల్లో మరో రెండు షాట్లు కొట్టింది. మూడవ స్థానంలో ఉన్న కృతి చౌహాన్, ప్రోగా మొదటి రౌండ్ 73 తర్వాత 69 పాయింట్లతో మంచి పురోగతి సాధించింది. అమెచ్యూర్ సాన్వి సోము (73-70) ఏకైక నాల్గవ స్థానంలో నిలిచింది. రిధిమా దిలావారి (74-71), లావణ్య జాడన్ (73-72), అమన్‌దీప్ డ్రాల్ (69-76) 1ఓవర్ 145 వద్ద తొమ్మిదో స్థానంలో నిలిచారు.

# మరోసారి ఆర్‌బిఐ నుంచి గుడ్‌న్యూస్!

**న్యూఢిల్లీ, జూలై 18:** ఈ ఏడాది అంచనాలకు మించి ఆనందాన్ని ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆ సంతోషాన్ని మరికొంత కాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులోనూ వడ్డీ రేట్ల కోత ఉండొచ్చని సమాచారం. వచ్చే నెలలో జరగనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) తగ్గించే అవకాశం ఉన్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ అంచనా వేసింది. ప్రస్తుతం భారత్‌లో వృద్ధి అవుట్‌లుక్ మిశ్రమంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లో వినిమయ డిమాండ్ బలహీనంగా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పటిష్టంగా కొనసాగుతోంది. అమెరికాకు ఎగుమతులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కానీ, ఇతర ప్రాంతాలకు మాత్రం ఇంకా ఆశించిన స్థాయిలో ఎగుమతులు జరగట్లేదు. ఈ పరిణామాలతో పాటు ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. రేట్ల కోతకు ఆగస్టు సరైన సమయమని ఆర్‌బీఐ భావించే అవకాశం ఉంద్ది అని ఐసీఐసీఐ తమ నివేదికలో పేర్కొంది. వచ్చే నెలలో జరిగే ఎంపీసీ సమావేశంలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించి.. 5.25 శాతానికి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గత ద్రవ్య పరపతి విధాన సమీక్ష తర్వాత నుంచి ద్రవ్యోల్బణం అంచనాలను మించి తగ్గుముఖం పట్టిందని, 202526 ఆర్థిక సంవత్సరంలో ఇది 2.9 శాతం ఉండొచ్చని ఐసీఐసీఐ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 3.7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గతంలో అంచనా వేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీ క్షల్లో కలిపి రెపోరేటు తగ్గింది. ఈ రేటు ఆధారంగా బ్యాంకులు గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీరేట్ల సవరిస్తాయి. ఆర్‌బీఐ కల్పించిన ప్రయోజనాన్ని బ్యాంకులు పూర్తిగా తమ ఖాతాదార్లకు బదలాయిస్తే, సామాన్యులకు ఆయా రుణాలపై నెలవారీ కిస్తీల భారం తగ్గుతుంది. ఇప్పుడు వచ్చే నెలలోనూ రెపో రేటులో కోత ఉంటే.. ఈ రుణగ్రహీతలకు మరింత ఉపశమనం లభించనుంది.



## విఐపి ఇండస్ట్రీస్ అధిపతి సంచలన వ్యాఖ్యలు
### నా వ్యాపార సామ్రాజ్యంపై వారసులకు నిరాసక్తి..

**న్యూఢిల్లీ, జూలై 18:** ప్రముఖ లగేజీ కంపెనీ విఐపిఇండస్ట్రీస్ అధిపతి దిలీప్ పిరమల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. రూ.6,800 కోట్ల విలువైన కంపెనీలో ప్రమోటర్ల గ్రూప్ 32 శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సంస్థలో ఉన్న 51.73 శాతం వాటాలో 32 శాతం షేర్లను ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడిదారులు, ఇతరులకు విక్రయించేందుకు ప్రమోటర్ల గ్రూప్ సిద్ధమైందని స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వీఐపీ ఇండస్ట్రీస్ వెల్లడించింది. ఈ ఫైలింగ్ అనంతరం దిలీప్ పిరమల్ మాట్లాడుతూ, మాది కుటుంబ యాజమాన్యంలో ఉన్న వ్యాపారం. తర్వాతి తరం దీనిని నడిపించడంలో ఆసక్తి చూపడం లేదు. ఐదు దశాబ్దాలుగా నడుస్తోన్న వ్యాపారంలో వీఐపీ మార్కెట్ లీడర్‌గా ఉంది. కానీ గత ఐదు సంవత్సరాల కాలంలో మేం మార్కెట్ వాటాను కోల్పోతున్నాం. గతఏడాది మేం నాలుగు త్రైమాసికాల్లో నష్టాలు చవిచూశాం. నిర్వహణ పరమైన సమస్యల కారణంగా మొదటి సారి మేం ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో మేం బాగా పని చేయాల్సిన అవసరం ఉంది. నా వరకు షేర్ హోల్డర్ల ప్రయోజనాలు కాపాడటం ముఖ్యం. కొత్త యాజమాన్య బృందాన్ని తీసుకురావడమే ఈసంస్థ ముందుకు సాగడానికి ఉన్న ఏకైక మార్గం. ఈ సంస్థ బలమైన పునాదులతో నిర్మితమై ఉంది. తర్వలోనే వేగంగా పుంజుకుంటుంది. పెట్టుబడిదారులంతా సహనం వహించాలని కోరుతున్నాను. మేనేజ్‌మెంట్ మార్పు అంత సులభం కాదు అని అన్నారు. అలాగే తమ కుటుంబ సభ్యుల్లో ఒకరు బోర్డులో భాగంగాఉంటారని చెప్పారు.



ఆ గ్రూప్‌లో దిలీప్ పిరమల్, కెంప్ అండ్ కంపెనీ లిమిటెడ్, డీజీపీ సెక్యూరిటీస్ లిమిటెడ్, కిడ్డీ ప్లాస్ట్‌లిమిటెడ్, పిరమల్ వైభతి ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, ఆల్కన్‌ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లిమిటెడ్ భాగం. ఈ విక్రయం తర్వాత వాటా విలువ 19.73 శాతానికి పడిపోనుంది.

## రిలయన్స్ రిటైల్ చేతికి కెల్వినేటర్

**న్యూఢిల్లీ, జూలై 18:** దేశీయ కన్జ్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ కెల్వినేటర్‌ను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ శుక్రవారం ప్రకటించింది. ఎంత మొత్తానికి కొనుగోలు చేసింది మాత్రం వెల్లడించలేదు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం హోమ్ అప్లయన్సెస్ మార్కెట్‌లో తమ వృద్ధికి ఈ కొనుగోలు ఉపయోగపడుతుందని రిలయన్స్ రిటైల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇంట్లో వినియోగించే ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ విభాగంలో కెల్వినేటర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. దేశీయంగా అత్యాధునిక సాంకేతికత, మెరుగైన పనితీరు, నాణ్యత విషయంలో పేరెన్నికగన్న కెల్వినేటర్ 1970, 80ల్లో ది కూలెస్ట్ వన్ ట్యాగ్‌లైన్‌తో ఐకానిక్ బ్రాండ్ గుర్తింపు పొందింది. అలాంటి బ్రాండ్ దేశంలో విస్తృత రిటైల్ నెట్‌వర్క్ కలిగిన రిలయన్స్‌తో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని రిలయన్స్ వెంచర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ పేర్కొన్నారు. దీనివల్ల ప్రీమియం గృహోపకరణాల మార్కెట్‌లో కంపెనీ గణనీయమైన వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.




# వాణిజ్యం

## విద్యుత్ వాహనాల బ్యాటరీలపై చైనా ఆంక్షలు!

**చైనా, జూలై:** ప్రపంచ విద్యుత్తు వాహనాల మార్కెట్‌ను చైనా తన గుప్పిట బంధించే ప్రయత్నాన్ని వేగవంతం చేసింది. ఈక్రమంలో డ్రాగన్ ఈవీలకు గుండె వంటి బ్యాటరీ టెక్నాలజీలను బంధిస్తోంది. తాజాగా ఎనిమిది రకాల వాహన బ్యాటరీలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం చైనా సరిహద్దులు దాటకుండా ఆంక్షలు విధించింది. వాస్తవానికి ఆరు నెలల క్రితమే ఆ దేశం కొన్ని ఆంక్షలను అమల్లోకి తీసుకొచ్చింది. అయితే.. ఇప్పుడు ఆ టెక్నాలజీలను వాడి బ్యాటరీలను ఉత్పత్తి చేసేవారు వాటిని విదేశాలకు ఎగుమతి చేసే ముందు చైనా ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటన ప్రకారం, వాణిజ్యం, ఇన్వెస్ట్‌మెంట్, సాంకేతికత సహకారం రూపంలో ఇతర దేశాల్లోని సంస్థలకు టెక్నాలజీ బదిలీలకు కచ్చితంగా ప్రభుత్వం జారీ చేసే లైసెన్స్‌లు అవసరం అని వెల్లడించింది. చైనా ఆంక్షలు విధించిన టెక్నాలజీల్లో కొన్ని లిథియం అయాన్ బ్యాటరీలో కీలకమైన కాథోడ్స్ తయారీకి వినియోగిస్తారు. అదే శక్తి బ్యాటరీ పనితీరును నిర్ణయిస్తుంది. దీంతోపాటు కాథోడ్స్ తయారీ వినియోగించే కొన్ని పదార్థాలకు వాడే సాంకేతికతను కూడా చైనా అణిచిపెట్టింది. వీటిల్లో లిథియం అయాన్ పాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ), లిథియం మాగ్నెస్ ఐరన్ పాస్ఫేట్ (ఎల్ఎంఎఫ్‌పీ), ఇతర పాస్ఫేట్ ఆధారిత మెటీరియల్ తయారీకి వాడేవి, పనితీరు అంచనావేసే ప్రమాణాలు, ఇతర రసాయన సమ్మేళనాలపై ఆంక్షలు వర్తింపజేసింది. లిథియం ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ను బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకొంది. ఇక సెమీకండక్టర్ల తయారీ మెటీరియల్‌కు వినియోగించే గాలియం ఉత్పత్తి, ఐయాన్ ఎక్స్ఛేంజీ టెక్నాలజీని నియంత్రిస్తోంది. చైనాలోనే అత్యధిక విద్యుత్తు వాహనాల ఉత్పత్తి వాస్తవానికి ప్రపంచ విద్యుత్తు వాహనాల బ్యాటరీ పరిశ్రమలో చైనా ఆధిపత్యానికి ఈ ఆంక్షలే పునాదులుగా మారాయి. వీటిల్లో ముఖ్య పాత్రను కాథోడ్ టెక్నాలజీలే పోషిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎల్ఎఫ్‌పీ, ఎల్ఎంఎఫ్‌పీ 95 శాతం ఉత్పత్తి సామర్థ్యం చైనాలో ఉంది. ఇక ఎల్ఎఫ్‌పీ ఆధారిత 76.6శాతం విద్యుత్తు వాహనాలు ఇక్కడే ఉత్పత్తి అయ్యాయి.



## జియో ఫైనాన్స్ నికరలాభం రూ.325 కోట్లు

**ముంబై, జూలై 18:** డైవర్సిఫైడ్ దిగ్గజం ఆర్ఐఎల్ నుంచి విడివడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలను సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్ మొదటి త్రైమాసికంలో నికర లాభం 4శాతం పెరిగి రూ.325 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.313 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.418 కోట్ల నుంచి రూ.619 కోట్లకు చేరింది. అయితే మొత్తంవ్యయాలు సైతం రూ.79 కోట్ల నుంచి రూ.261 కోట్లకు భారీగా పెరిగాయి. వడ్డీ ఆదాయం రూ.162 కోట్ల నుంచి రెట్టింపై రూ.363 కోట్లకు చేరింది. ఈ కాలంలో జియో పేమెంట్స్‌లో 14.96 శాతం వాటాకు సమానమైన 7.9 కోట్ల ఈక్విటీ షేర్లను ఎస్‌బిఐ నుంచి సొంతం చేసుకుంది. ఇందుకు రూ.104.54 కోట్లు వెచ్చించింది. వెరసి 2025 జూన్ 18 నుంచి జెపిబిఎల్ పూర్తి అను బంధ సంస్థగా అవత రించినట్లు వెల్లడించింది.




### సౌత్ ఇండియన్ బ్యాంకు లాభం రూ.322 కోట్లు

ప్రైవేట్ రంగ సంస్థ సౌత్ ఇండియన్ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధిం చింది. ఏప్రిల్-జూన్ తొలి త్రైమాసికంలో నికర లాభం 10శాతం వృద్ధితో రూ.322 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.294 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ.2,736 కోట్ల నుంచి రూ.2,984 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం రూ.2,314 కోట్ల నుంచి రూ.2,362 కోట్లకు చేరింది. నిర్వహణ లాభం రూ.508 కోట్ల నుంచి రూ.672 కోట్లకు చేరింది.స్థూల మొండిబకాయిలు 4.5శాతం నుంచి 3.15శాతానికి, నికర ఎన్‌పిఎలు 1.44 శాతం నుంచి 0.68శాతానికి దిగివచ్చాయి. కనీస మూలధన నిష్పత్తి 18.11 శాతం నుంచి 19.48 శాతానికి మెరుగు పడింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ఈ వారాంతాన్ని ముగించాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 82,193.62 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 650 పాయింట్ల నష్టంతో ఓ దశలో 81,608.13 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 501.51 పాయింట్ల నష్టంతో 81,757.73 వద్ద ముగిసింది. నిఫ్టీ 143.05 పాయింట్ల నష్టంతో 24,968.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.16గా ఉంది. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.16 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద ట్రేడయింది. మే, జూన్ నెలల్లో మన మార్కెట్లకు దన్నుగా నిలిచిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు జులైలో సెల్లర్లుగా నిలవడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. మే నెలలో రూ.19,860 కోట్లు, జూన్‌లో రూ.14,590 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్ఐఐలు.. జులైలో మాత్రం ఇప్పటి వరకు నికరంగా రూ.2660 కోట్ల షేర్ల విక్రయాలు జరిపారు. యాక్సిస్ బ్యాంక్ నికర లాభంలో 3 శాతం క్షీణత నమోదు చేసింది.ఇంట్రాడేలో 6 శాతం మేర నష్టపోయిన యాక్సిస్ బ్యాంక్ షేరు చివరికి బీఎస్ఈలో 5.24 శాతం నష్టంతో 1099 వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లపైనా పడింది. అమెరికాతో ట్రేడ్‌డీల్‌పై రోజులు గడుస్తున్నా స్పష్టత రాకపోవడం, అంతర్జాతీయంగా చమురు ధరలు మళ్లీ 70 డాలర్లకి చేరడం కూడా సూచీల పతనానికి కారణం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.